

ఉపనిషత్తులు
తేజో బిందూపనిషత్
ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org


సదాశివ సమారంభాం
శంకరాచార్య మధ్యమాం
అస్మదాచార్య పర్యంతాం
వందే గురుపరంపరాం..

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీ గురుభ్యో నమః హరిః ఓమ్.

కృష్ణయజుర్వేదీయమగు

# తేజోబిందూపనిషత్తు

## ఆంధ్రతాత్పర్యసహితము.

చెన్నపురి:

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్

వారిచేఁ బ్రకటితము.

1935.

All Rights Reserved.

# తేజోబిందూపనిషత్తుయొక్క

# విషయసూచిక.


| విషయము. | | పుట. |
|---|---|---|
| పూర్వశాంతిపాఠము | ... | 1 |
| **ప్రథమాధ్యాయము.** | | |
| నిర్విశేష తేజోబిందుస్వరూపము | ... | ,, |
| దీక్షాత్రయవివరణము | ... | 4 |
| మందమధ్యమాధికారులకు నిర్విశేషబ్రహ్మము తెలియంగుటకు తగిన సాధనములు | ... | 5 |
| పరవస్తువునకే సవిశేషాదిభావము | ... | 9 |
| పరబ్రహ్మావగతికి సాధనభూతమగు పంచదశాంగయోగము | ... | 12 |
| పంచదశయోగాంగముల వివరణము | ... | 13 |
| యోగాభ్యాసముచేత బ్రహ్మస్వరూపుఁడగును | ... | 18 |
| సమాధివిఘ్నములు, వానిశాంతి | ... | ,, |
| సమాధిచేతనే శుద్ధబ్రహ్మపదము లభించును | ... | 20 |
| **ద్వితీయాధ్యాయము.** | | |
| సర్వము అఖండైకరసాత్మకమని తెలుపుట | ... | 24 |
| అంతయు చిన్మాత్రమేయని భావించుట | ... | 27 |
| విద్యాఫలము | ... | 31 |
| **తృతీయాధ్యాయము.** | | |
| ఆత్మయొక్క సచ్చిదానందత్వానుభవము | ... | ,, |

| విషయము. | | పుట. |
|---|---|---|
| ఆత్మయందు సర్వప్రవిభక్తరూపభావానుభవము | ... | 42 |
| తనకంటె వ్యతిరిక్తమయినది అంతయు అసత్తే | ... | 44 |
| 'అహం బ్రహ్మాస్మి' అను ఆత్మమంత్రాభ్యాసము | ... | 45 |
| **చతుర్థాధ్యాయము.** | | |
| జీవన్ముక్తి - ప్రత్యగభిన్నబ్రహ్మభావప్రాప్తి | ... | 49 |
| విదేహముక్తి - నిష్ప్రతియోగికబ్రహ్మమాత్రావస్థానము | ... | 56 |
| స్వాత్మనిష్ఠావిధి | ... | 67 |
| **పంచమాధ్యాయము.** | | |
| స్వాత్మయాథాత్మ్యము | ... | 68 |
| అనాత్మ అంతయు మిథ్యయే | ... | 72 |
| ప్రపంచమిథ్యాత్వనిర్ణయము | ... | 77 |
| అహంవస్తువే పరమాత్మ | ... | 82 |
| అవిద్యాతత్కార్యప్రపంచము అభావము | ... | 86 |
| సంకల్పాదిరూపమయిన మనస్సే సర్వానర్థములకు కారణము | | 89 |
| **షష్ఠాధ్యాయము.** | | |
| అంతయు సచ్చిదానందమే | ... | 93 |
| అంతయు బ్రహ్మము | ... | 94 |
| బ్రహ్మము నిష్ప్రతియోగిక స్వమాత్రము | ... | 101 |
| స్వాతిరిక్తముగ ప్రపంచము అసత్తు | ... | 107 |
| 'అహం బ్రహ్మ' అని భావనచేయుట | ... | 114 |
| శాస్త్రసంప్రదాయవిధి | ... | 119 |
| శుక్తరశాంతిపాఠము | ... | 120 |

శ్రీగురుభ్యో నమః హరిః ఓమ్.

కృష్ణయజుర్వేదీయమగు

# తేజోబిందూపనిషత్తు

(సాంధ్రతాత్పర్యము).

---

## పూర్వశాంతిపాఠము.

హరిః ఓమ్:—సహ నా వవతు । సహ నౌ భునక్తు । సహ వీర్యం కరవావహై । తేజస్వి నా వధీత మస్తు మావిద్విషావహై । ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః.

తా. శిష్యాచార్యులమగు మమ్ములనిద్దఱను బ్రహ్మము సంరక్షించుఁగాక. మమ్ముల నిద్దఱను బ్రహ్మము పరిపాలించుఁ గాక. మేమిద్దఱమును విద్యాసంబంధమయిన సామర్థ్యము కలిగియుందుముగాక. మాచేత చదువఁబడినవిద్య తేజోవంతమయి యుండుఁగాక. ప్రమాదకృతాపరాధమువలన మాయిద్దఱకు ద్వేషము కలుగకుండుఁగాక. మాకుఁగల ఆధ్యాత్మిక, ఆధిభౌతిక, ఆధిదైవిక తాపములు శాంతించుఁగాక.

---

## ఉపనిషత్ప్రారంభము.

# ప్రథమాధ్యాయము.

## నిర్విశేష తేజోబిందుస్వరూపము.

మూ. తేజోబిందు పరం ధ్యానం విశ్వాత్మహృది సంస్థితమ్,
అణువం శాంభవం శాంతం స్థూలసూక్ష్మపరం చ యత్. ౧

దుఃఖాఖ్యంచదురారాధ్యందుష్ప్రేక్ష్యంముక్తమవ్యయమ్,
దుర్లభం తత్స్వయం ధ్యానం మునీనాంచ మనీషిణామ్.

తా. ఈ తేజోబిందూపనిషత్తు కృష్ణయజుర్వేదీయములయిన ౮౬ శాఖలలో ఒకానొకశాఖకు సంబంధించిన ఉపనిషద్రాజము. ఇది స్వాతిరిక్తమయిన - అనఁగా తనకంటె భిన్నమయినట్టియు, ఖండమయినట్టియు, చిన్మాత్రస్వరూపము కానట్టి దానిని నిరసించుటచేత సిద్ధమయిన అఖండానంద చిన్మాత్రస్వరూపావస్థానలక్షణమయినట్టి విదేహకైవల్యసిద్ధిని బోధించుచున్నది. ఇట్టి బ్రహ్మమాత్రానుభవమును ప్రకాశింపఁజేయుచున్న తేజోబిందూపనిషత్తుయొక్క తాత్పర్యము సంగ్రహముగ తెలుపఁబడుచున్నది:—ఉపనిషత్తునందు కుమారస్వామి పరమశివుని యోగరహస్యముల నుపదేశింపుమని ప్రార్థించుటయు, పరమశివుఁడు బోధించుటయు, నిదాఘుఁడు ఋభువును ప్రార్థింపఁగా ఋభువు చెప్పుటయు అని ఆఖ్యాయిక ఒకటి చెప్పఁబడియున్నది. నిత్యములగు వేదములందు ఇట్టి ఇతిహాసములను చెప్పుట విద్యాస్తుతినిమిత్తమని సంప్రదాయజ్ఞులగు శ్రీమచ్ఛంకరభగవత్పాదాచార్యులవారు ఉపనిషద్భాష్యమునందు పలుతావుల చెప్పియున్నారు. ప్రథమాధ్యాయమునందు ప్రశ్న ప్రతివచనాదికములతో విషయమును ప్రతిపాదింపక శ్రుతి స్వయముగ అర్హులగు అధికారులచేత పొందఁదగినట్టియు, పంచదశాంగయోగసాధనములచేత పొందఁదగినట్టియు, నిర్విశేషబ్రహ్మతత్త్వమును ఆదియందు ఉపదేశించుచున్నది:—మునులనఁగా ఆత్మమాత్రమే యథార్థమయినది, తద్భిన్నమయినది అంతయు మిథ్యయని సర్వదా మననముచేయువారలు. మనీష యనఁగా నిర్విశేషబ్రహ్మధ్యానమునందుఁగల బుద్ధి. అట్టి మనీష గలవారలు మనీషులు—అనఁగా ఇట్టి మునీశ్వరులకున్నూ, మనీషులకున్నూ అర్హమయిన తేజోబిందుపరమయిన ధ్యానమును చెప్పుచున్నాఁడను. తేజోబిందుపరమనఁగా—స్వభిన్నమయిన అవిద్యాపదమును తత్కార్యమయిన

అజ్ఞానధ్వాంతమును నిరసించుటచేత సిద్ధమయినదియు, నిష్ప్రతియోగిక స్వమాత్ర తేజోబిందుస్వరూపవిషయకమయినధ్యానమని గ్రహించవలయును. ఇఁక ధ్యేయమెట్టిదో వివరింపఁబడుచున్నది:—విశ్వమనఁగా స్వాజ్ఞులయిన వారిచేత - తన్ను తెలియనివారిచేత స్వభిన్నముగా కలదని విశ్వసించదగినది విశ్వము. 'స్వాజ్ఞైః స్వాతిరేకేణ అస్తీతి విశ్వసనీయం విశ్వం' అని శబ్దవ్యుత్పత్తి. స్వావిద్యాపదతత్కార్యసమూహము. ఇట్టి విశ్వము ఎవ్వనికి ఆత్మయో—అనఁగా శరీరమో అట్టివాఁడు విశ్వాత్ముఁడు=విరాట్టు, అట్టి విరాట్టుయొక్క హృదయకమలమునందు తద్వృత్తిప్రకాశకుఁడుగా ఉండువాఁడగుటచేత "విశ్వాత్మహృదిసంస్థితుఁడ"నంబడును. నిరాధారమగు అవిద్యాపదము ఎటుల ఉండఁగలదనుటకు సమాధానము చెప్పఁబడుచున్నది:—ఆణవమనఁగా 'అణుం వహతీతి ఆణవం' అని శబ్దవ్యుత్పత్తి. అవిద్యాపద సర్వస్వమును ఆదిభూతాదిరూపముచేతఁగాని, అంతర్యామిరూపముచేతఁగాని, సర్వాధిష్ఠానరూపముచేతఁగాని వహించునది. ఆణవమనఁగా అవిద్యా శబ్ద వాచ్యమయినది స్వాపేక్షచేత పరిచ్ఛిన్నమయినది అగుటచేత అణుత్వము యుక్తమే యగుచున్నది. 'శం అస్మాత్ భవతీతి శంభుః' అను వ్యుత్పత్తిచేత శంభువనఁగా ప్రత్యగాత్మ యగుచున్నాఁడు. తద్విషయకమయిన సుఖము తదధీనమయినది అగుటచేత . తత్సుఖస్వరూపుఁడయిన నిర్విశేషమయిన బ్రహ్మము శాంభవ మనంబడును. మఱియు శాంతస్వరూపమయినది, అజ్ఞదృష్టిచేతఁ గనంబడుచున్న స్థూలసూక్ష్మాదిప్రపంచవిభాగనిరాసముచేత స్థూలసూక్ష్మాదిప్రపంచస్వరూపమునకు విలక్షణమయినదనియు, మూలమునందు 'చ' శబ్దము చెప్పఁబడియుండుటచేత తుర్యభాగముకంటె కూడ విలక్షణమయినదనియుభావము. ౧.అజ్ఞదృష్టిచేత గ్రహించుటకును ఆరాధించుటకును సమర్థమయినది కాదు కావున దుఃఖాధ్యమనియు, దురారాధ్యమనియు, దుష్ప్రేక్ష్యమనియు చెప్పఁబడుచున్నది. అజ్ఞదృష్టిచేతఁగల సర్వకలనావి

ముక్తమయి వ్యయహేతుకమయినది తనకంటె భిన్నమయినది మఱొకటి లేదు కావున అవ్యయమయినదియును, శ్రుత్యాచార్యానుగ్రహము లేనిది తత్స్వరూపముగాని తద్విషయకధ్యానముగాని స్వయముగా దుర్లభము కావున దుర్లభమయినదియును అని భావము. వేదశాస్త్రప్రతిపాదితమార్గము చేతను, ఆచార్యానుగ్రహముచేతను ఈ తేజోబిందుస్వరూపము సులభమని భావము. (ఇది ఉత్తమాధికారులగువారికి చెప్పఁబడినది.)

☞ ఇందు మొదటిమంత్రము ౩-వ పాదము నారాయణవిరచిత దీపికానుసారము "ఆణవం శాంభవం శాక్తం" అని పాఠాంతరముగలదు. ఆపాఠమునందు 'ఆణవ, శాంభవ, శాక్త'ములను దీక్షాత్రయముచేత పొందఁదగినది అని భావమును గ్రహించవలయును.

## దీక్షాత్రయవివరణము.

౧. ఆణవం = అణుః సూక్ష్మోపాయః, క్రియావతీ దీక్షా, తజ్జన్యం ఆణవమ్.

అర్థ. మంత్రార్చనాసనధ్యానాదిక్రియలుగల విధానముచేత నిర్వర్తించఁబడునట్టిదీక్ష ఆణవదీక్ష.

౨. శాంభవం = శం భవత్యస్మాదితి శంభుః = గురుః. గురుప్రసాదమాత్రేణ శంభుతాఽఽపాదకం, శాంభవమ్.

అర్థ. గుర్వనుగ్రహముచేతమాత్రమే సంసిద్ధిని కలుగఁజేయునట్టి దీక్ష శాంభవదీక్ష.

౩. శాక్తం = ఉపాయనిరపేక్షయా గురుశక్త్యైవ జాతం శాక్తమ్.

అర్థ. ఇతరోపాయములు లేక కేవలము గురుశక్తిచేతనే సంసిద్ధిని కలుగఁజేయునట్టిదీక్ష శాక్తదీక్ష.

ఈ దీక్షాత్రయవిషయము 'మహారత్న' మను గ్రంథమునం దిట్లు చెప్పఁబడియున్నది:—

శ్లో. త్రివిధా సా భవేద్దీక్షా ప్రథమా త్వాణవీ పరా,
శాక్తేయా శాంభవీ చాన్యా సద్యోముక్తివిధాయినీ,
మంత్రార్చనాసనస్థానధ్యానోపాయాదిభిః కృతా,
దీక్షా సా త్వాణవీ ప్రోక్తా యథాశాస్త్రోక్తరూపిణీ,
సిద్ధైః స్వశక్తి మాలోక్య తయా కేవలయా శిశోః,
నిరుపాయం కృతా దీక్షా శాక్తేయా పరికీర్తితా,
అభిసంధిం వినా చాయం శిష్యయోః పరయో రపి,
దేశికానుగ్రహేణైవ శివతావ్యక్తికారిణీ,
సేయం తు శాంభవీ దీక్షా శివాదేశనకారిణీ.

☞ రెండవమంత్రము ప్రథమపాదమునందు "దుఃఖాధ్యం" అనుటకు "దుస్సాధ్యం" అని నారాయణ సమ్మతమయినపాఠము. ఆపాఠమునందు "దుస్సాధ్యం" అనఁగా ధ్యానించుటకు మిక్కిలి కష్టమయినదని అర్థమును గ్రహించవలయును. ఇందులకు గీతోక్త మగు శ్లోకము ప్రమాణముగ నున్నది:—

శ్లో. చంచలం హి మనః కృష్ణ ప్రమాథి బలవద్దృఢమ్,
తస్యాహం నిగ్రహం మన్యే వాయో రివ సుదుష్కరమ్. ౨

## మందమధ్యమాధికారులకు నిర్విశేష బ్రహ్మము నెఱుంగుటకు తగినసాధనములు.

యతాహారో జితక్రోధో జితసంగో జితేంద్రియః,
నిర్ద్వంద్వో నిరహంకారో నిరాశీ రపరిగ్రహః. 3
అగమ్యాగమకర్తా చ గమ్యాగమనమానసః,
ముఖే త్రీణి చ విందంతి త్రిధామా హంస ఉచ్యతే. ౪
పరం గుహ్యతమం విద్ధి హ్యస్తతంద్రీ నిరాశ్రయః,
సోమరూపకలా సూక్ష్మా విష్ణో స్తత్పరమం పదమ్. ౫

తా. అజ్ఞులగు వారలు ఆచార్యోపదేశము ననుసరించి బ్రహ్మమును పొందుటకు ప్రయత్నించుసెడల వారు ప్రథమమునందు ఆహారనియమమును అనఁగా మితాహారమును భుజించవలయును. ఆహారస్వీకరణపద్ధతిశాస్త్రము నం దిట్లు చెప్పఁబడినది:—

శ్లో. ఆహారస్య చ భాగౌ ద్వౌ తృతీయ ముదకస్య చ,
వాయోః సంచరణార్థాయ చతుర్థ మవశేషయేత్.

అర్థ. అనఁగా ఉదరము అంతయు పూర్ణమగునటుల ఆహారమును స్వీకరింపక, రెండుభాగములు మాత్రము నిండునటుల భుజించవలయును. ఒకభాగమునందు జలము త్రాగవలయును. ఒకభాగమును వాయుసంచారార్థము ఖాళీగా ఉంచవలయును. ''ఆహారశుద్ధౌ సత్త్వశుద్ధిః'' అని శ్రుతియందు ప్రతిపాదింపఁబడి యుండుటచేత మితాహారము చిత్తస్వాస్థ్యమునకు హేతుభూతమని ఎఱుఁగవలయును. క్రోధమనఁగా తాను కోరినకోరిక లభింపనప్పుడు కలిగెడి చిత్తవృత్తివిశేషము. అట్టి క్రోధములేనివాఁడయి, సంగమనఁగా స్వవికల్పితములగు ఇంద్రియవిషయములందు ఆసక్తి, ఆదిలేనివాఁడు జితసంగుఁడగును. ఇతఁడే జితేంద్రియుఁ డనంబడును. శీతోష్ణములు, సుఖదుఃఖములు మున్నగువానిని ఎవ్వఁడు అతిక్రమించుచున్నాఁడో అట్టివాఁడు నిర్ద్వంద్వుఁ డనంబడును. స్థూలసూక్ష్మకారణశరీరములు నేను అనెడి భావము ఎవ్వనికి తొలఁగిపోవుచున్నదో వాఁడు నిరహంకారుఁ డనంబడును. స్వాతిరిక్తములగు విషయభోగములను అనుభవించవలయు నను తలంపు కలిగియుండుట 'ఆశీః' యని చెప్పఁబడును. అట్టి ఆశీస్సు నశించినవాఁడు 'నిరాశీః' యనంబడును. ప్రాణధారణమునకు మాత్రము ఉపయోగపడువస్తువును పరిగ్రహించి తద్విభిన్నమయినదానిని వదలునట్టివాఁడు అపరిగ్రహుఁ డనంబడును. 3. అగమ్యాగమ మొనర్చువారును, గమ్యాగమనము చేయని

మనస్సుగలవారును అగువారలు ముఖమునందు మూఁటిని పొందుచున్నారు. హంస యనఁగా పరమేశ్వరుఁడు త్రిధాముఁడని చెప్పఁబడుచున్నాఁడు.

అగమ్యాగమ కర్తృశబ్దార్థము = స్వరూపము తెలియని అజ్ఞులయిన వారిచేత మాత్రమే గమ్యమగునట్టి స్వావిద్యాపదారోపణమునకు అధికరణమయినట్టియు, విశ్వవిరాడోత్రులందు తద్భావముతో అగమనము చేయువారు—అనఁగా పొందనివారు, అగమ్యాగమకర్తలు.

గమ్యాగమనమానసశబ్దార్థము:—స్వాజ్ఞదృష్టిగమ్యమయిన స్వావిద్యాపదతత్కార్యములందు ఎవ్వరియొక్క మనస్సు గమనమును పొందదో వారు గమ్యాగమనమానసులు. శబలబ్రహ్మశరణులగు స్వజ్ఞైకదేశులు. వీరు "నేత్రస్థం జాగరితం విద్యాత్" "దక్షిణాక్షిముఖే విశ్వః" మున్నగు శ్రుతిప్రమాణసిద్ధమయిన ముఖమునందు జాగ్రజ్జాగ్రదాదికమునందు వ్యష్టిసమష్టితదుభయైక్యాధికరణముగ విశ్వవిశ్వాది విరాడ్విరాడాది, ఓతృఓత్రాది భేదముచేత మూఁడురూపములను, మఱియు తత్తత్స్వరూపములను తనకంటె అభిన్నముగ పొందుచున్నారు—అనఁగా తెలిసికొనుచున్నారు. ఇందువలన హంసయనఁగా పరమాత్మ, త్రిధాముఁడు=మూఁడురూపములు గలవాఁడని చెప్పఁబడుచున్నది. హంసశబ్దార్థము='హనహింసాగత్యోః' అను ధాతువువల్లనుండి హంసశబ్దము పుట్టినది. 'స్వజ్ఞానతః స్వభజత్సు ఆత్మానం హంతి=ప్రాప్నోతీతి హంసః పరమాత్మా' =స్వజ్ఞానము కలిగి తన్ను సేవించువారియందు ఆత్మభావమును కలుఁగఁజేయువాఁడు హంసుఁడు=పరమాత్మ. ౪. ఇట్టి హంసుని—పరమాత్మను 'సోఽహం' అని ఉపాసనముచేసి తదనుగ్రహమువలన అలసభావమును పోగొట్టుకొన్నవాఁడయి, ఆత్మకంటె ఇతరమయిన ఆశ్రయములేకపోవుటచేత నిరాశ్రయుఁడై నేను చెప్పఁబోవునట్టియు, సర్వాపవాదములకు అధికరణమయిన దగుటచేత జాగ్రజ్జాగ్రదాదికలనకంటె పరమయినదగుటచేత పరమమని చెప్పఁబడునట్టి తత్త్వము అనధికారులగు వారలకు చెప్పకూడనిది కావున

గుహ్యతమము అతిరహస్యము అనియు, ఈబ్రహ్మమే స్వమాత్రమనియు తెలిసికొనుము. ఇదియే సోమరూపకల; సోమరూపకల యనఁగా 'ఉమయా= స్వవిద్యయా సహితా,ముని సమ్యక్ జ్ఞానవిదితా కలా చిన్మాత్రరూపిణీ=సోమరూపకలా' ఆత్మజ్ఞానసహితమయినది మననశీలురచేత చక్కఁగా తెలిసికొనఁబడునది చిన్మాత్రస్వరూపమయినది 'సోమరూపకల'యని యర్థము. ఇదియే నిర్విశేషమయినది కావున 'సూక్ష్మమయినది' అని చెప్పఁబడుచున్నది. ఇదియే విష్ణువుయొక్క పరమమయిన పదము—అనఁగా స్థానము అని చెప్పఁబడుచున్నది. విష్ణువనఁగా వ్యాపించునది అని శబ్దార్థము. నిర్విశేషమయినది వ్యాపించుట ఎట్లు? అని శంకకలుగుచున్నది కావున అందులకు వ్యాఖ్యాత ఇట్లు విశేషించి వ్రాసియున్నాఁడు:—స్వాజ్ఞదృష్టివికల్పిత వ్యాప్యప్రసక్తౌ వ్యాపకభావమాపన్నస్య విష్ణోః సమ్యక్ జ్ఞదృష్ట్యావ్యాప్యవ్యాపకతాపహ్నవసిద్ధం యత్ తత్ పరమం నివృత్తియౌగికనిరతిశయం తన్మాత్రతయా పద్యత ఇతి పదం స్వమాత్రమవశిష్యత ఇత్యర్థః=అజ్ఞదృష్టిచేత వికల్పముగా గనంబడుచున్న వ్యాపించదగినదానియందు వ్యాపించువానివలె గనంబడు శ్రీమహావిష్ణువుయొక్క సమ్యక్ జ్ఞానదృష్టిచేత వ్యాప్యవ్యాపకతాభావమును నిరసించుటచేత సిద్ధమయినట్టియు, నివృత్తియౌగికమయినట్టియు, నిరతిశయమయినట్టియు, స్వరూపముగానే తాను మిగులుట యని భావము.

ఇందు నాల్గవమంత్రము నారాయణదీపికయందు విభిన్నముగ నిట్లు పఠింపఁబడినది:—

అగమ్యాగమకర్తాచ గురుమానార్థమానసః,
ముఖాని త్రీణి విందంతి త్రిధామా హంస ఉచ్యతే.

అర్థ. గమ్యమనఁగా పొందఁదగినది, సులభమయినదని భావము. ఎట్టి దుర్గమమయిన దానినికూడ ప్రయత్నవిశేషముచేత పొందువాఁడు అగమ్యాగమకర్తయని చెప్పఁబడుచున్నాఁడు. గురువుయొక్క మానము అనఁగా

పూజ గురుమానము. అట్టి గురుపూజయే ప్రయోజనముగాఁగల మనస్సుగల వాఁడు గురుమానార్థమానసుఁడు. పైనఁ జెప్పఁబడిన విశేషణములు గల వాఁడు వేదాంతశాస్త్రాభ్యాసమునకు అధికారి యగుచున్నాఁడు. ఇట్టి అధికారియగు పురుషుఁడు ఏతదుపనిషత్ప్రతిపాదితధ్యానాభ్యాసమువలన మూఁడు ముఖములను-అనఁగా ద్వారములను పొందుచున్నాఁడు. అనఁగా వైరాగ్యమును ఉత్సాహమును గురుభక్తిని పొందుచున్నాఁడు. పూర్వోక్తములగు వైరాగ్య, ఉత్సాహ, గురుభక్తి అను మూఁటిచేత ఆత్మ పొందఁబడుచున్నాఁడు కావున ఆత్మ 'త్రిధామ' యనంబడుచున్నాఁడు.

## పరవస్తువునకే సవిశేషాదిభావము.

అవ. అపరవస్తువే స్వాజ్ఞాదిదృష్టిచేత సవిశేషముగను, తత్ప్రతియోగికనిర్విశేషముగను, పరమార్థదృష్టిచేత నిష్ప్రతియోగికముగను, నిర్విశేషముగను భాసించుచున్నదని తెలుపఁబడుచున్నది:—

త్రివక్త్రం త్రిగుణం స్థానం త్రిధాతుం రూపవర్జితమ్,
నిశ్చలం నిర్వికల్పం చ నిరాకారం నిరాశ్రయమ్. ౬
ఉపాధిరహితం స్థానం వాఙ్మనోఽతీతగోచరమ్,
స్వభావం భావసంగ్రాహ్య మసంఘాతం తదచ్యుతమ్. ౭
అనానానన్దనాతీతం దుష్ప్రేక్ష్యం ముక్త మవ్యయమ్.
చింత్యమేవం వినిర్ముక్తం శాశ్వతం ధ్రువ మచ్యుతమ్. ౮
తద్బ్రహ్మాణ స్తదధ్యాత్మం తద్విష్ణో స్తత్పరాయణమ్,
అచింత్యం చిన్మయాత్మానం తద్వ్యోమ పరమం స్థితమ్. ౯
అశూన్యం శూన్యభావం తు శూన్యాతీతం హృది స్థితమ్,
న ధ్యానం చ న చ ధ్యాతా న ధ్యేయో ధ్యేయ ఏవచ.

సర్వం చ న పరం శూన్యం న పరం న పరాత్పరమ్,
అచింత్య మప్రబుద్ధం చ న సత్యం న పరం విదుః. ౧౧
మునీనాం సంప్రయుక్తం చ న దేవా న పరం విదుః,
లోభం మోహం భయం దర్పం కామం క్రోధం చ కిల్బిషమ్.
శీతోష్ణే క్షుత్పిపాసే చ సంకల్పకవికల్పకమ్,
న బ్రహ్మకులదర్పంచ న ముక్తిగ్రంథిసంచయమ్. ౧౩
న భయం న సుఖం దుఃఖం తథా మానావమానయోః,
ఏతద్భావవినిర్ముక్తం తద్గ్రాహ్యం బ్రహ్మ తత్పరమ్. ౧౪

తా. ఈపరవస్తువు విశ్వతైజసప్రాజ్ఞ భేదముచేత త్రివక్త్రమని చెప్పఁబడుచున్నది. విరాట్ సూత్రాది భేదముచేత త్రిగుణమని చెప్పఁబడుచున్నది. ముక్తులయినవారికి ప్రాప్యమగుటచేత స్థానమని చెప్పఁబడుచున్నది. ఓత్రృ, అనుజ్ఞాతృ, అనుజ్ఞా భేదములచేత, లేక బ్రహ్మ విష్ణు మహేశ్వర భేదములచేత 'త్రిధాతువు' అని చెప్పబడుచున్నది. పరమార్థముగ ఉత్పత్తిగాని, ముఖాద్య వయవములుగాని లేనిదగుటచేత 'రూపవర్జిత' మగుచున్నది. చలనవిరహిత మగుటచేత నిశ్చలమును, వికల్పవిరహితమగుటచేత నిర్వికల్పమును, ఆకృతి విరహిత మగుటచేత నిరాకారమును, ఆశ్రయరహితమగుటచేత నిరాశ్రయమును అగుచున్నది. ౬. నిరుపాధికమగుటచేత ఉపాధిరహితమును, ముక్తులచేత పొందఁదగినదగుటచేత స్థానమును, వాక్కునకు మనస్సునకు గోచరించునది కాకపోవుటచేత వాఙ్మనోఽతీతగోచరమును, స్వయముగ అయినది కావున స్వభావమును, సన్మాత్రమయినదగుటచేత, భావరూపముగ గ్రహింపఁదగినదగుటచేత భావసంగ్రాహ్యమును, ఇంద్రియసమూహమునకు బాహ్యమయినదగుటచేత అసంఘాతమును, స్వభావమునుండి తొలఁగనిది అగుటచేత అచ్యుతమును అగుచున్నది. ౭. నానానందనమనఁగా జీవసంఘాతము, తద్విభిన్నమయినది అనానానందనము—సాక్షిమాత్రభూతమయినది, అసాక్షిత్వమును

కూడ అతిక్రమించినది అవాఙ్మానసాతీతము—అయినదియును, అజ్ఞదృష్టి చేత చూచుటకు శక్యముకానిదగుటచేత దుష్ప్రేక్ష్యమును, ముక్తస్వరూప మయినదియును, నాశరహితమగుటచేత అవ్యయమును, ఎల్లప్పుడు నశించనిది అని చింతించఁదగినదియును, సవిశేషప్రసక్తియందు ఇట్టిదని నిర్ణయించుటకు శక్యముకానిదగుటచేత ఏవంవిధనిర్ముక్తమును, శాశ్వతముగాని ప్రపంచభావ ములేనిది కావున శాశ్వతమును, మాయావిరహితమయినదగుటచేత ధ్రువ మును, ఏవిధముగగాని చ్యుతి—అనఁగా నాశనము లేనిది కావున అచ్యుత మును అగుచున్నది. ౮. ఎయ్యది ఈవెనుక చెప్పఁబడిన విశేషణములు కలిగి యున్నదో అదియే బ్రహ్మముయొక్క స్వరూపము. అదియే ప్రత్యగ్రూప ముచేత సర్వాత్మకుఁడగు విరాట్పురుషుని అధికరించియుండునది కావున అధ్యాత్మమును అగుచున్నది. ఇదియే శ్రీమహావిష్ణువుయొక్క స్వరూపము, ఇదియే ముక్తప్రాప్యమగు నారాయణాత్మకమగుటచేత పరాయణ మనంబడు చున్నది. ఇదియే నిర్విశేషాత్మగా చింతించదగినది. అంతఃకరణము లేనిదగుట చేత చిన్మయాత్మకమయినది. చిదాకాశస్వరూపమగుటచేత వ్యోమమనియు, పరమనియు, సత్తామాత్రకమగుటచేత స్థిరమనియు గ్రహించవలయును. ౯. కావుననే— అనఁగా సత్తామాత్రకమయినది అగుటచేత అశూన్యమును, పూర్ణత్వమయినది అగుటచేత స్వాతిరిక్తశూన్యభావమును, నిష్ప్రతియోగికత్వ మగుటచేత శూన్యభావమును పొందిన స్వాతిరిక్తమును కూడ అతిక్రమించి నదియును, ప్రత్యగాదిరూపముచేత హృదయమునం దున్నదియును, తన కంటె భిన్నమయినది కాకపోవుటచేత ధ్యానముగాని ధ్యాతగాని ధ్యేయము గాని కానిదియు, స్వావశేషముగ ధ్యానించదగినదియు అని ఎఱుంగవల యును, ౧౦. తనకంటె భిన్నముగ నున్నదని తలంచినయెడల అట్టిది సర్వము కాజాలదు. ఉన్నదని తలంచునెడల మిక్కిలి శూన్యమే కావున పరమను నది లేనేలేదు. సాపేక్షమయిన పరముకంటె పరమయినదికూడ కాఁజాలదు. తనకంటె వేఱయినదని తలంచుటకు వీలుకానిదగుటచేత అచింత్యమనియు,

అప్రబుద్ధమనియు, సత్యముకానిదనియు, పరముకానిదనియు ఎఱింగిరి. ౧౧. ఈవిధముగ బ్రహ్మతత్త్వమిట్టిదని బ్రహ్మవేత్తలు నిర్ణయించిరి. మనుష్యాపేక్షచేత సూక్ష్మబుద్ధిగల దేవతలుకూడ ఈవిషయమును ఇందులకు భిన్నముగ నిర్ణయింపఁజాలరు. ఈబ్రహ్మమునందు లోభ, మోహ, భయ, దర్ప, కామ, క్రోధములను అంతఃకరణవృత్తులుగాని, శీతోష్ణాదిద్వంద్వములుగాని, క్షుత్పిపాసాది షడూర్ములుగాని, సంకల్పవికల్పాదిమానసవృత్తులుగాని, బ్రాహ్మణక్షత్రియాదికులములందు జన్మించితినను గర్వముగాని, బంధమోక్షములను భావములుగాని, భయముగాని, సుఖముగాని, దుఃఖముగాని, మానము, అవమానము అను వృత్తులుగాని లేనేలేవు. ఇట్టి భావములచేఁ వినిర్ముక్తమయినదియే బ్రహ్మము, ఆబ్రహ్మము స్వమాత్రావశేషము. ౧౧—౧౪.

## పరబ్రహ్మావగతికి సాధనభూతమగు పంచదశాంగయోగము.

అవ. బ్రహ్మము నిష్ప్రతియోగికమును నిర్విశేషమును అయినయెడల ఆబ్రహ్మము నెఱుంగుటకు ఉపాయమే ఉండఁజాలదని శంకించినవాఁడై బ్రహ్మమును తెలిసికొనవలయునని ఇచ్ఛయున్నయెడల అందులకు సాధనభూతముగ పంచదశాంగయోగము కలదని చెప్పఁబడుచున్నది:—

[1]యమో హి [2]నియమః [3]త్యాగో
[4]మౌనం [5]దేశశ్చ [6]కాలతః,
[7]ఆసనం [8]మూలబంధశ్చ
[9]దేహసామ్యం చ [10]దృక్స్థితిః. ౧౫
[11]ప్రాణసంయమనం చైవ
[12]ప్రత్యాహారశ్చ [13]ధారణా,

[14]ఆత్మధ్యానం [15]సమాధిశ్చ
ప్రోక్తాన్యంగాని వై క్రమాత్. ౧౮

తా. యమము, నియమము, త్యాగము, మౌనము, కాలము, ఆసనము, మూలబంధము, దేహసామ్యము, దృక్స్థితి, ప్రాణాయామము, ప్రత్యాహారము, ధారణ, ఆత్మధ్యానము, సమాధి అను ౧౫ బ్రహ్మోపగతికి సాధనభూతములయిన పదునైదు యోగాంగములు.

### పంచదశ యోగాంగముల వివరణము.

అవ. సూత్రప్రాయముగ తెలుపఁబడిన పంచదశ యోగాంగములను శ్రుతియే స్వయముగ సంగ్రహముగ వివరించుచున్నది:—

సర్వం బ్రహ్మేతి వై జ్ఞానా దింద్రియగ్రామ సంయమః,
యమోఽయమితి సంప్రోక్తోఽభ్యసనీయో ముహుర్ముహుః.
సజాతీయప్రవాహశ్చ విజాతీయతిరస్కృతిః,
నియమో హి పరానందో నియమాత్ క్రియతే బుధైః.
త్యాగః ప్రపంచరూపస్య సచ్చిదాత్మావలోకనాత్,
త్యాగో హి మహతాం పూజ్యః సద్యోమోక్షప్రదాయకః.
యస్మా ద్వాచో నివర్తంతే అప్రాప్య మనసా సహ,
యన్మౌనం యోగిభి ర్గమ్యం తద్భవేత్ సర్వదా బుధైః. ౨౦
వాచో యస్మా న్నివర్తంతే తద్వక్తుం కేన శక్యతే.
ప్రపంచో యది వక్తవ్యః సోఽపి శబ్దవివర్జితః. ౨౧
ఇతి వా తద్భవే న్మౌనం సర్వం సహజసంజ్ఞితమ్,
గిరా మౌనం తు బాలానా మయుక్తం బ్రహ్మవాదినామ్.

ఆదావంతేచ మధ్యే చ జనో యస్మి న్నవిద్యతే,
యేనేదం సతతం వ్యాప్తం స దేశో విజనః స్మృతః.
కల్పనా సర్వభూతానాం బ్రహ్మాదీనాం నిమేషతః,
కాలశబ్దేన నిర్దిష్టం హ్యఖండానంద మద్వయమ్. ౨౪
సుఖేనైవ భవే ద్యస్మిన్ అజస్రం బ్రహ్మచింతనమ్,
ఆసనం తద్విజానీయా దన్య త్సుఖవినాశనమ్. ౨౫
సిద్ధయే సర్వభూతాది విశ్వాధిష్ఠాన మద్వయమ్,
యస్మిన్ సిద్ధిం గతా స్సిద్ధా స్తత్సిద్ధాసన ముచ్యతే. ౨౬
యన్మూలం సర్వలోకానాం యన్మూలం చిత్తబంధనమ్,
మూలబంధ స్సదా సేవ్యో యోగోఽసౌ రాజయోగినామ్.
అంగానాం సమతాం విద్యా త్సమే బ్రహ్మణి లీయతే,
నో చేన్నైవ సమానత్వ మృజుత్వం శుష్కవృక్షవత్. ౨౮
దృష్టిం జ్ఞానమయీం కృత్వా పశ్యే ద్బ్రహ్మమయం జగత్,
సా దృష్టిః పరమోదారా న నాసాగ్రావలోకినీ. ౨౯
ద్రష్టృదర్శన దృశ్యానాం విరామో యత్ర వా భవేత్,
దృష్టి స్తత్రైవ కర్తవ్యా న నాసాగ్రావలోకినీ. ౩౦
చిత్తాదిసర్వభావేషు బ్రహ్మత్వేనైవ భావనాత్,
నిరోధ స్సర్వవృత్తీనాం ప్రాణాయామ స్స ఉచ్యతే. ౩౧
నిషేధనం ప్రపంచస్య రేచకాఖ్య స్సమీరితః,
బ్రహ్మైవాస్మీతి యా వృత్తిః పూరకో వాయు రుచ్యతే.
తత స్తద్వృత్తినైశ్చల్యం కుంభకం ప్రాణసంయమః,
అయంచాపి ప్రబుద్ధానా మజ్ఞానాం ఘ్రాణపీడనమ్. ౩౩
విషయేష్వాత్మతాం దృష్ట్వా మనస శ్చిత్తరంజకమ్,
ప్రత్యాహార స్స విజ్ఞేయో ఽభ్యసనీయో ముహుర్ముహుః.

యత్ర యత్ర మనో యాతి బ్రహ్మణ స్తత్ర దర్శనాత్,
మనసో ధారణం చైవ ధారణా సా పరా మతా. ౩౫

బ్రహ్మైవాస్మీతి సద్వృత్త్యా నిరాలంబతయా స్థితిః,
ధ్యానశబ్దేన విఖ్యాతః పరమానందదాయకః. ౩౬

నిర్వికారతయా వృత్త్యా బ్రహ్మాకారతయా పునః,
వృత్తివిస్మరణం సమ్యక్సమాధి రభిధీయతే. ౩౭

తా. ౧. యమమనఁగా 'సర్వము బ్రహ్మమే' అను దృఢజ్ఞానము వలన ఇంద్రియములను విషయాభిముఖములుగ చేయక నిగ్రహముకలిగి యుండుట. దీనిని సర్వదా అభ్యసించుచుండవలయును. ౧౭. ౨. నియమ మనఁగా—సజాతీయమయిన అఖండ చిన్మాత్రవృత్తిని విజాతీయమగు ఘట పటాదివృత్తితిరస్కారపూర్వకముగ నియమముగ నలుపుచు పరానంద స్వరూపుఁడయి యుండుట. దీనిని పెద్దలు నియమపూర్వకముగ నొనర్తురు. ౧౮. ౩. త్యాగమనఁగా గోచరమయిన సర్వప్రపంచమునందు సచ్చిదా నందాత్మవృత్తిని అనుసంధానము చేయుచు ప్రపంచదృష్టిని వదలుట. ఇట్టి త్యాగమునే పెద్దలు కొనియాడుదురు. ఇట్టిత్యాగము సద్యస్కాలము నందే మోక్షప్రదాయకము. ౧౯. ౪. మౌనము ద్వివిధముగ నిరూపింపఁ బడినది, అందు ప్రథమపక్షము—బ్రహ్మము మనోవాక్కులకు అగోచర మయినది కావున జడములయిన వాగాదికరణములచేత పొందుటకు అశక్య మయినదని ఆ యా యింద్రియములయొక్క వ్యాపారమును వదలుట. ఇఁక రెండవపక్షము బ్రహ్మము వాగాదికముచేత చెప్పుటకు శక్యమయినది కాదు, ప్రపంచముకూడ ఇట్టిదని నిరూపింప శక్యమయినది కాదు అని తద్విషయ మునుగూర్చి ఏమియు చెప్పక పోవుటయే మౌన మనంబడును. నోటితో పలుకకుండుట మాత్రమే మౌనమనుట బాలురవిషయముగాని బ్రహ్మవేత్తల విషయము కాదు. ౨౦——౨౧.

౫. దేశమనఁగా—ఆదియందు అంతమునందు మధ్యయందు దేని యందు జనసముదాయము గనంబడుట లేదో, ఏవస్తువుచేత ఆదిమధ్యాంతము లందంతయు వ్యాపింపఁబడియున్నదో అట్టి ప్రదేశము. అనఁగా బ్రహ్మమే యోగాభ్యాసార్హమయిన విజనప్రదేశమని భావము. ౬. కాలమనఁగా—అజ్ఞాననిమేష వికల్పితమయిన బ్రహ్మాది సర్వప్రాణిజాతమునకు అధికరణభూతమయిన అఖండానందాద్వితీయమయిన బ్రహ్మమే యగుచున్నది. ౨౬. ౭. ఆసనమనఁగా—దేనియందున్నయెడల సర్వకాల సర్వావస్థలయందు బ్రహ్మానుసంధానము సుఖముగా కలుగునో అదియే ఆసనము, ఇదియే సిద్ధాసనము. ఇందులకు భిన్నమయిన సిద్ధాసన పద్మాసనాద్యాసనములు ఆసనములుఁ కాఁజాలవు. మఱియు అవి సుఖవినాశకములు కూడ అగుచున్నవి. సర్వభూతములకు మూలకారణ భూతుఁడగుటచే సర్వభూతాదియు, ప్రపంచమునకు అధిష్ఠానభూతుఁడును, అద్వితీయుఁడును అగు బ్రహ్మమును ఎవ్వరు సిద్ధికొఱకు ఆశ్రయించు చున్నారో, ఎవ్వని యందు సిద్ధులందఱు సిద్ధిని పొందియున్నారో. అట్టి బ్రహ్మమే సిద్ధాసనమని చెప్పఁబడును. ౨౫-౨౬. ౮. మూలబంధమనఁగా—సర్వలోకములకు మూలభూతమయిన మనస్సుయొక్క బంధనము ఎయ్యది గలదో అదియే మూలబంధము—లేక సర్వలోకములకు మూలభూతమయిన బ్రహ్మమునందు మనస్సును కట్టివేయుట మూలబంధ మగును. ఈమూలబంధమే సర్వకాలములందును సేవింపదగినది. ఇదియే రాజయోగులకు అర్హమయినది. హఠయోగులకు అర్హము కాదనుట. ౨౭. ౯. దేహసామ్యత్వమనఁగా—‘‘నిర్దోషం హి సమంబ్రహ్మ’’ అను స్మృతిప్రమాణానుసారము సముఁడయిన బ్రహ్మమునందు స్థూలాదిశరీరములను విలయమును పొందించుటయే దేహసామ్యమగునుగాని ఎండిన చెట్టుమొద్దువలె వంకరలేక నిడుపుగా ఉండుట దేహసామ్యము కాఁజాలదు. ౨౮. ౧౦. దృక్‌స్థితి యనఁగా—స్వాజ్ఞదృష్టి

యగువాఁడు తనకంటె భిన్నముగ జగత్తును గాంచును. సర్వాధికరణదృష్టి గల పరమార్థవేత్త దృశ్యాది త్రిపుటులను తిరస్కరించి సర్వత్ర బ్రహ్మమునే గాంచును. ఇట్టి దృష్టియే మిక్కిలి శ్రేష్ఠమయినది కాని కేవలము నాసాగ్రము నందు చూపునిలుపుట సమ్యక్ దృష్టి కాఁజాలదు. లేక ఎచ్చట ద్రష్ట (చూచువాఁడు,) దర్శనము (చూచుట,) దృశ్యము (చూడఁదగినది,) అను త్రిపుటి నశించుచున్నదో, అదియే సర్వకాలములందు చూడఁదగినది కాని ముక్కుచివర చూచునది మాత్రము సమ్యక్ దృష్టి కాఁజాలదు. ౩౦. ౧౧. ప్రాణాయామమనఁగా— చిత్తము మున్నగు సర్వభావములందు బ్రహ్మమునే భావనము చేయుచు, ఆ బ్రహ్మముకంటె విభిన్నములగు సర్వవృత్తులను నిరోధించుటయే ప్రాణాయామమని చెప్పఁబడుచున్నది. ప్రాణాయామమునకు రేచక పూరకకుంభకము లని మూఁడువృత్తులు గలవు. ఈ విద్వత్ప్రాణాయామమునందు ఆరేచకాదుల యొక్క భావము నిరూపింపఁబడుచున్నది.

౧. రేచకమనఁగా—బ్రహ్మముకంటె భిన్నముగ ప్రపంచమనునది లేదని ప్రపంచమును నిషేధించుట.

౨. పూరకమనఁగా—ఆబ్రహ్మమే నేనను భావము.

౩. కుంభక మనఁగా—ఆబ్రహ్మమే నేనను భావము స్థిరముగా కలిగియుండుట. ఇటుల 'సర్వము బ్రహ్మమే' అను దృఢభావము కలిగియుండుటయే విద్వాంసులయొక్క ప్రాణాయామము.

ఇఁక అజ్ఞానులగు వార లాచరించు ప్రాణాయామమునకు నాసికారంధ్రపీడనమే ఫలము. ౩౧-౩౩. ౧౨-ప్రత్యాహారమనఁగా - ఇంద్రియగోచరములగు సకలవిషయములు బ్రహ్మస్వరూపమే యను దృష్టితో చూచుచుండుట యగును. ఇట్టి ప్రత్యాహారమును సర్వదా అభ్యసించుచుండవలయును. ౩౪. ౧౩. ధారణయనఁగా-మనస్సు ఎచ్చట ప్రసరించునో అచ్చటచ్చట బ్రహ్మమును గాంచుచుండుటయే యగుచున్నది. ఇదియే శ్రేష్ఠమయిన

ధారణ. ౩౫. ౧౪-ధ్యానమనఁగా 'బ్రహ్మమే నేను' అను సద్వృత్తితో నిరాలంబుఁడయి యుండుటయే ధ్యానము, ఇట్టి ధ్యానమే పరమానందమును కలుగఁజేయును. ౩౬. ౧౫. సమాధియనఁగా— అఖండాకారవృత్తి కలిగియుండుట సవికల్పకసమాధి. అట్టి అఖండాకారవృత్తి యను స్మరణము కూడ లేకయుండునట్టి బ్రహ్మాత్మత్వస్థితి నిర్వికల్పక సమాధియనఁబడును. ౩౭.

### యోగాభ్యాసముచేత బ్రహ్మస్వరూపుఁ డగును.

అవ. ముముక్షువగువాఁడు తనకు బ్రహ్మమాత్రావస్థితి యెంతకాలము దనుక కలుగునో అంతదనుక పంచదశాంగమగు నీ యోగమును అభ్యసించవలయును. ఇట్లభ్యసించినయెడల బ్రహ్మమే అగు నని చెప్పఁబడుచున్నది:—

ఇమంచాకృత్రిమానందం తావత్సాధు సమభ్యసేత్,
లక్ష్యోయావత్క్షణాత్పుంసః ప్రత్యక్త్వంసంభవేత్స్వయమ్.
తతస్సాధన నిర్ముక్తః సిద్ధో భవతి యోగిరాట్,
తత్స్వరూపం భవేత్తస్య విషయో మనసో గిరామ్. ౩౮

తా. సాధకుఁడగు వాఁడు ఎంతదనుక లక్ష్యమునందు స్వయముగ దృష్టిసంలగ్నమగునో అంతవఱకు అకృత్రిమమయిన ఈ ఆనందవృత్తిని అభ్యసించుచుండవలయును. ఇట్టి అభ్యాసమువలన ప్రత్యక్స్వరూపుఁడు అగుచున్నాఁడు. ప్రత్యక్స్వరూపుఁడయినవాఁడు అనఁగా—యోగసంసిద్ధిగలవాఁడని భావము. ఇదియే ఇతనియొక్క యథార్థస్వరూపము. ఇట్టి స్థితి మనోవాక్కులకు గోచరమగునది కాదు.

### సమాధివిఘ్నములు, వాని శాంతి.

అవ. అనుసంధానరాహిత్యాది సమాధివిఘ్నములు సంభవించినవగుచుండఁగా నిర్వికల్పక సమాధి యెట్లు కలుగును?

అని ఆశంకించుకొని ఆసమాధివిఘ్నములకు నివారణో పాయము నొనర్చినయెడల పూర్ణాఖండ సమాధి కలుగుచున్న దని చెప్పఁబడుచున్నది:—

సమాధౌ క్రియమాణేతు విఘ్నాన్యాయాని వై బలాత్,
అనుసంధానరాహిత్య మాలస్యం భోగలాలసా. ౪౦
లయస్తమశ్చ విక్షేప స్తేజః ఖేదశ్చ శూన్యతా,
ఏవం హి విఘ్నబాహుళ్యం త్యాజ్యం బ్రహ్మవిశారదైః.
భావవృత్త్యా హి భావత్వం శూన్యవృత్త్యాతు శూన్యతా,
బ్రహ్మవృత్త్యాతు పూర్ణత్వం తయా పూర్ణత్వ మభ్యసేత్.

తా. శాస్త్రగురూపదేశానుగ్రహానుసారము నలుపఁబడిన ప్రయత్న విశేషముచేత లభించిన సమాధి నభ్యసించు కాలమునందు సాధకునకు ఎన్నియో విఘ్నములు సహజముగ కలుగును. అవి అనుసంధానరాహిత్యము, ఆలస్యము, భోగలాలస, లయము, తమస్సు, విక్షేపము, తేజస్సు, ఖేదము, శూన్యవృత్తి మున్నగునవి. ఇట్టి విఘ్నపరంపర ఒక్కపర్యాయము గనో, క్రమక్రమముగనో కలుగును. ఈవిఘ్నపరంపరను పీనికి ప్రతికూలము లగు అనుసంధానము, జాగరూకత, భోగపరాఙ్ముఖత్వము మున్నగు సాధనములచేత జయించి సమాధియందే అప్రమత్తుఁడయి యుండవలయును. తాను ఎట్టిభావముతో నుండునో అట్టి భావముగలవాఁడగుట సహజము కావున "బ్రహ్మైవాహమస్మి=నేను బ్రహ్మమే అగుచున్నాను." అను అఖండాకార వృత్తితో స్వపూర్ణభావమును అభ్యసించవలయునని భావము.

ఇట్లే సమాధి విఘ్నకరములగు వానిని గూర్చి యోగశాస్త్రమునం దనేక విధములుగ నిట్లు చెప్పఁబడియున్నది:—

శ్లో. [1]ఆలస్యం ప్రథమో విఘ్నో ద్వితీయస్తు ప్రకథ్యతే,

పూర్వోక్త *ధూర్తగోష్ఠీచ తృతీయో *మంత్రసాధనమ్.
చతుర్థో *ధాతువాదస్స్యా దితియోగవిదోవిదుః.

దత్తాత్రేయులవారు.

ఉపసర్గాః ప్రవర్తంతే దృష్టే హ్యాత్మని యోగినః,
ఏతాంస్తే సంప్రవక్ష్యామి సమాసేన నిబోధ మే,
కామ్యాః క్రియా స్తథా కామాన్ మనుష్యో యోఽభివాంఛతి,
స్త్రియో దానఫలం విద్యాం మాయాం కుప్యం ధనం దినమ్.
దేవత్వ మమరేశత్వం రసాయనం పయఃక్రియామ్,
మరుత్ప్రపదనం యజ్ఞ జలాగ్న్యావేశనం తథా.
శ్రాద్ధానాం సర్వదానానాం ఫలానినియమాం స్తథా,
తథోపవాసాః పూర్తాశ్చ దేవతాభ్యర్చనాదపి.
అతిథ్యభ్యశ్చ కర్మభ్య ఉపసృష్టోఽభివాంఛతి,
విఘ్నమిత్థం ప్రవర్తేత యత్నాద్యోగీ నివర్తయేత్.
బ్రహ్మాసంగం మనః కుర్వన్ ఉపసర్గైః ప్రముచ్యతే.

మార్కండేయపురాణము.

ఇట్లే పద్మపురాణ యోగభాస్కరాది గ్రంథములందుకూడ సమాధి విఘ్నములు తన్నివారణోపాయములు ఉపదేశింపఁబడియున్నవి.

## సమాధిచేతనే శుద్ధబ్రహ్మపదము లభించును.

అవ. బ్రహ్మాకారవృత్తి విహీనులను దూషించుచున్నాఁడు:—

యోహివృత్తింవిహాయైనాం బ్రహ్మాఖ్యాంపావనీంపరామ్,
వృథైవ తే తు జీవంతి పశుభి శ్చ సమా నరాః. ౪౩

యేతు వృత్తిం విజానంతి జ్ఞాత్వా వై వర్ధయంతి యే,
తే వై సత్పురుషా ధన్యా వంద్యాస్తే భువనత్రయే. ౪౪
యేషాం వృత్తి స్సమావృద్ధా పరిపక్వాచ సా పునః,
తే వై సద్బ్రహ్మతాం ప్రాప్తా నేతరే శబ్దవాదినః. ౪౫
కుశలా బ్రహ్మవార్తాయాం వృత్తిహీనా స్సురాగిణః,
తేఽప్యజ్ఞానతయా నూనం పునరాయాంతి యాంతిచ. ౪౬
నిమిషార్థం న తిష్ఠంతి వృత్తిం జ్ఞానమయీం వినా,
యథా తిష్ఠంతి బ్రహ్మాద్యాః సనకాద్యా శ్శుకాదయః. ౪౭
కారణం యస్య వై కార్యం కారణం తస్య జాయతే,
కారణం తత్త్వతో నశ్యేత్ కార్యాభావే విచారతః. ౪౮
అథ శుద్ధం భవేద్వస్తు యద్వై వాచా మగోచరమ్,
ఉదేతి శుద్ధచిత్తానాం వృత్తిజ్ఞాన మతఃపరమ్. ౪౯
భావితం తీవ్రయోగేన యద్వస్తు నిశ్చయాత్మకమ్,
దృశ్యం హ్యదృశ్యతాం నీత్వా బ్రహ్మాకారేణ చింతయేత్.
విద్వాన్నిత్యం సుఖే తిష్ఠేత్ ధియా చిద్రసపూర్ణయా. ౫౦
ఇతి తేజోబిందూపనిషది ప్రథమోఽధ్యాయః.

---

తా. అఖండాకారవృత్తిగలవారలు మాత్రమే బ్రహ్మపదమును పొందుచున్నారు. ఇట్టి అఖండాకారవృత్తి లేనివారలు సంసారమును పొందుచున్నారు. కనుక అఖండాకారవృత్తి లేనివారలయొక్క జీవితము పశువులయొక్క బ్రతుకుతో సమానమయినది. కనుకనే శుకసనకాదులవలె బ్రహ్మపదము నభిలషించువారలు సమాధ్యవస్థ నెఱింగినవారలయి నిరంతరాభ్యాసముచేత అసమాధ్యవస్థనే వృద్ధిచేసికొనవలయును. నిరంతరాభ్యా

సముచేత అఖండాకారసమాధిని పొందినవారే సత్పురుషులు. వారే ధన్యులు. వారే మూడులోకములందును పూజింపఁదగినవారలు. ౪౩-౪౪. నిరంతరాభ్యాసముచేత ఎవరియొక్క బ్రహ్మాకారవృత్తి సమముగ ప్రవృద్ధమయి పరిపక్వదశను పొందుచున్నదో వారే బ్రహ్మత్వమును పొందినవారలు, కేవల శబ్దవాదులు—అనఁగా శాస్త్రమునందున్న సిద్ధాంతములను నోటితో చిలుకలవలె పలుకుచుండువారలు బ్రహ్మత్వమును పొందినవారు కాఁజాలరు. ౪౫. ఉపనిషత్తులందున్న "అహం బ్రహ్మాస్మి" మున్నగు సిద్ధాంతవాక్యములను గుఱించి ఉపన్యసించుటయందు మాత్రమే నేర్పరులయి బ్రహ్మాకారవృత్తి మాత్రము లేని విషయాభిముఖులు యథార్థముగ అజ్ఞానులే కావున వారు సంసారచక్రమునందుఁబడి క్రిందికి మీదికి తిరుగుచుందురు. ౪౬. యథార్థముగా బ్రహ్మవేత్తలగు బ్రహ్మాదులును సనకసనందనాదిమహర్షులును శుకాదులును జ్ఞానాకారమయిన వృత్తిలేక నిమిషముగాని, అరనిమిషముగాని ఎటుల నుండఁజాలరో అదేవిధముగ బ్రహ్మవేత్తలును బ్రహ్మాకారవృత్తిలేక ఉండఁజాలరు. ౪౭. అఖండాకారవృత్తి నిరంతరాభ్యాసముచేత పుట్టుచున్నది కాఁబట్టి నిరంతరాభ్యాసము కారణ మగుచున్నది. అఖండాకారవృత్తి కార్యమగుచున్నది. అప్పుడు కార్యమయిన అఖండాకారవృత్తి జన్యము—(అనఁగా పుట్టినది) అగుటచేత అట్టి జన్యమయిన అఖండాకారవృత్తిచేత నిత్యమయిన బ్రహ్మప్రాప్తి కలుగఁజాలదు కదా. ఇది ఎట్లు పొసఁగును? అని ఆశంకించి ఎంతవఱకు ఇట్టి విచారమే ఉదయించదో అంతవఱకు మాత్రమే నిరంతరాభ్యాసము నొనర్చి పిమ్మట "కార్యంచేత్కారణం కించిత్కార్యాభావే న కారణమ్" (కార్యమనునది వాస్తవముగనున్నయెడల కారణమనునది ఒక్కటి యుండును. కార్యమే లేనియెడల కారణమనునది కూడలేదు.) అను సాపేక్షశ్రుతి ప్రమాణానుసారము కార్యకారణ సంబంధమునే నిరసించి దానిని నిరసించుటచేత సిద్ధమయిన శుద్ధచైతన్యమే స్వావశేషముగ—అనఁగా తాను మాత్రమే ప్రకాశించుచున్నది. అను విషయమును 'కారణం యస్య

వైకార్యం' అను శ్రుతి ప్రతిపాదించుచున్నది—నిరంతరాభ్యాసముచేత బ్రహ్మాకారవృత్తి కలుగుచున్నదని చెప్పునట్టి వానికి అభ్యాసమనియెడి కారణమే కార్యమగుచున్నది. కావున కారణమే పుట్టుచున్నది. కార్యమెప్పుడున్నూ కృతకము—అనఁగా జన్యమగుటచేత నశించుచున్న దగును కావున కార్యమే లేదు కావున సాపేక్షశ్రుతి యుక్తివలన కారణమే నశించుచున్నది. అభ్యాసాఖండాకారవృత్త్యుపలక్షితమయిన స్వావిద్యాపద, తత్కార్య, తదారోపాధికరణములు నిరసింపఁబడిన వగుచుండఁగా కార్యకారణకలనావిరహితమయిన కేవల బ్రహ్మము స్వమాత్రముగ మిగులుచున్నది.

౪౭. ఇటుల స్వమాత్రముగ బ్రహ్మము శేషించినపిదప సిద్ధించు విషయము చెప్పఁబడుచున్నది—కార్యకారణములనుభ్రమ నశించిన పిదప వాక్కులకు గోచరింపనట్టి ప్రబోధముచేత సిద్ధమగునట్టియు వస్తువు ఎయ్యది గలదో అట్టి వృత్తిజ్ఞానరూపమగు వస్తువు శుద్ధచిత్తులయిన వారలకు ఉదయించుచున్నది. స్వాజ్ఞదశయందు:-(అనఁగా తన్ను తాను తెలిసికొనఁజాలని స్థితియందు) ఎయ్యది అశుద్ధమయినదిగను, నానారూపములు గలదిగను గనఁబడుచున్నదో అదియే స్వజ్ఞదశయందు (అనఁగా తన్ను తాను ఎఱింగిన స్థితియందు) స్వప్రకృతి ననుసరించి ఏకముగను శుద్ధముగను గనఁబడును. స్వమాత్రమయిన బ్రహ్మము నెఱుంగుట ఎట్లనఁగా—కామసంకల్పము లేక ఈశ్వరార్పణబుద్ధితో చేయఁబడిన సత్కర్మానుష్ఠానమువలన పరిశుద్ధమయిన చిత్తముగలవారలకు పిమ్మట వేదాంతశాస్త్రశ్రవణాదికముచేత అఖండాకారవృత్తిగల జ్ఞానము కలుగుచున్నది.

౪౮. అజ్ఞానము తీవ్రయోగముచేత-అనఁగా అఖండమయిన నిర్వికల్పమయిన సమాధిచేత భావింపఁబడినదై నిశ్చయాత్మకమయిన వస్తువు ఎయ్యది గలదో అదే అగుచున్నది. కావున విద్వాంసుఁడగువాఁడు స్వాజ్ఞదశయందు స్వావిద్యాపదతత్కార్యజాతముగ ఏదృశ్యమును చూచుచున్నాఁడో అదృశ్యమును సమ్యక్జ్ఞానబలముచేత అదృశ్యముగా—అనఁగా లేనిదానినిగ పొందించి-అనఁగా భావించి బ్రహ్మాకారముగ

చింతించవలయును. ఈవిధముగా చిదానందపరిపూర్ణమయిన బుద్ధితో దృశ్యజాతమునంతయు బ్రహ్మాకారముగ నిశ్చయించి సుఖమునందు-అనగా నిత్యానందరూపమయిన బ్రహ్మమునందు స్వమాత్రావశేషముగ నుండవలయును. ౫౦-౫౧. ఇతి శబ్దము అధ్యాయము పరిసమాప్తమయినదని తెలుపుటకు ప్రయోగింపబడినది.

తేజోబిందూపనిషత్తునందు ప్రథమాధ్యాయము సమాప్తము.

---

# ద్వితీయాధ్యాయము.

---

## సర్వము అఖండైకరసాత్మకమని తెలుపుట.

మూ. అథహ కుమారః శివం పప్రచ్ఛ, అఖండైకరస చిన్మాత్ర స్వరూప మనుబ్రూహీతి, స హోవాచ పరమశివః.

తా. స్వాజ్ఞవికల్పితమయినటువంటిదిన్నీ, అవిద్యాపద తత్కార్యభూత మయినటువంటిదిన్నీ ఎయ్యది గనంబడుచున్నదో అది యంతయు ఖండముగను అచిన్మాత్రముగను గనంబడుచున్నది. ఇందులకంటె భిన్నముగ అఖండైకరసమయినదియు, చిన్మాత్రమైనదియు ఏమి అయిన గలదా? లేదా? యని ఈశ్వరపుత్రుడగు కుమారస్వామి లోకానుగ్రహార్థము అఖండైకరసచిన్మాత్ర స్వరూపమును ఉపదేశించుమని సర్వజ్ఞుడగు పరమశివుని ప్రశ్నింపగా పరమశివుడు సమాధానమును చెప్పుచున్నాడు :—

## సర్వము అఖండైకరసాత్మకమని తెలుపుట.

అఖండైకరసం దృశ్య మఖండైకరసం జగత్,
అఖండైకరసంభావ మఖండైకరస స్స్వయమ్. ౧

అఖండైకరసో మంత్ర అఖండైకరసా క్రియా,
అఖండైకరసం జ్ఞాన మఖండైకరసం జలమ్. ౨
అఖండైకరసాభూమి రఖండైక రసంవియత్,
అఖండైకరసం శాస్త్ర మఖండైకరసా త్రయీ. ౩
అఖండైకరసం బ్రహ్మ చాఖండైకరసం వ్రతమ్,
అఖండైకరసో జీవ అఖండైకరసో హ్యజః. ౪
అఖండైకరసో బ్రహ్మా అఖండైకరసో హరిః,
అఖండైకరసో రుద్ర అఖండైకరసో ఉస్మ్యహమ్. ౫
అఖండైకరసో హ్యాత్మా అఖండైకరసో గురుః,
అఖండైకరసం లక్ష్య మఖండైకరసం మహః. ౬
అఖండైకరసో దేహ అఖండైకరసం మనః,
అఖండైకరసం చిత్త మఖండైకరసం సుఖమ్. ౭
అఖండైకరసా విద్యా అఖండైకరసో ఉవ్యయః,
అఖండైకరసంనిత్య మఖండైకరసం పరమ్. ౮
అఖండైకరసం కించి దఖండైకరసం వరమ్,
అఖండైకరసా దన్య న్నాస్తి నాస్తి షడానన. ౯
అఖండైకరసా న్నాస్తి అఖండైకరసా న్నహి,
అఖండైకరసా త్కించి దఖండైకరసా దహమ్. ౧౦
అఖండైకరసం స్థూలం సూక్ష్మం చాఖండరూపకమ్,
అఖండైకరసం వేద్య మఖండైకరసో భవాన్. ౧౧
అఖండైకరసం గుహ్య మఖండైకరసాదికమ్,
అఖండైకరసోఙ్జ్ఞాతా అఖండైకరసా స్థితిః. ౧౨

అఖండైకరసా మాతా అఖండైకరసః పితా,
అఖండైకరసో భ్రాతా అఖండైకరసః పతిః. ౧౩
అఖండైకరసం సూత్ర మఖండైకరసో విరాట్,
అఖండైకరసం గాత్ర మఖండైకరసం శిరః. ౧౪
అఖండైకరసం చాన్త రఖండైకరసం బహిః,
అఖండైకరసం పూర్ణ మఖండైకరసా మృతమ్. ౧౫
అఖండైకరసం గోత్ర మఖండైకరసం గృహమ్,
అఖండైకరసం గోప్య మఖండైకరస శ్శశీ. ౧౬
అఖండైకరసా స్తారా అఖండైకరసో రవిః,
అఖండైకరసం క్షేత్ర మఖండైకరసా క్షమా. ౧౭
అఖండైకరస శ్శాంత అఖండైక రసో గుణః,
అఖండైకరస స్సాక్షీ అఖండైకరస స్సుహృత్. ౧౮
అఖండైకరసో బంధుః అఖండైకరస స్సఖా,
అఖండైకరసో రాజా అఖండైకరసం పురమ్. ౧౯
అఖండైకరసం రాజ్య మఖండైకరసాః ప్రజాః,
అఖండైకరసం తార మఖండైకరసో జపః. ౨౦
అఖండైకరసో ధ్యాన మఖండైకరసం పదమ్,
అఖండైకరసం గ్రాహ్య మఖండైకరసం మహత్. ౨౧
అఖండైకరసం జ్యోతి రఖండైకరసం ధనమ్,
అఖండైకరసం భోజ్య మఖండైకరసం హవిః. ౨౨
అఖండైకరసో హోమ అఖండైకరసో జయః,
అఖండైకరస స్స్వర్గః అఖండైకరస స్స్వయమ్. ౨౩

తా. ఇంద్రియములకు గోచరమగుచున్న ఇది అంతయు అఖండైక

రసస్వరూపము. అట్లే జగత్తు, భావము, మంత్రము, క్రియ, జ్ఞానము, జలము, భూమి, ఆకాశము, శాస్త్రము, వేదములు, వ్రతములు, బ్రహ్మ విష్ణు మహేశ్వరులు మున్నగునవి పైమంత్రములందు ప్రతిపాదింపఁబడినవి అన్నియు అఖండైకరసాత్మకములేగాని తద్విభిన్నమయినవి ఎంతమాత్రము కాజాలవు. విషయమంతయు ఒక్కటియే కావున ప్రత్యేకప్రత్యేకముగ అర్థమును వ్రాయలేదు.

## అంతయు చిన్మాత్రమేయని భావించుట.

అఖండైకరసం సర్వం చిన్మాత్రమితి భావయేత్,
చిన్మాత్రమేవ చిన్మాత్ర మఖండైకరసం రసమ్. ౨౪
భవవర్జిత చిన్మాత్రం సర్వం చిన్మాత్రమేవ హి,
ఇదం సర్వంచ చిన్మాత్ర మయం చిన్మాత్రమేవ హి. ౨౫
ఆత్మభావంచ చిన్మాత్ర మఖండైకరసం విదుః,
సర్వలోకంచ చిన్మాత్రం త్వత్తా మత్తా చ చిన్మయమ్. ౨౬
ఆకాశో భూర్జలం వాయురగ్నిర్బ్రహ్మా హరిశ్శివః.
యత్కించి ద్యన్నకించ్చ సర్వం చిన్మాత్రమేవ హి. ౨౭
అఖండైకరసం సర్వం యద్య చ్చిన్మాత్రమేవ హి,
భూతం భవ్యం భవిష్యచ్చ సర్వం చిన్మాత్రమేవ హి. ౨౮
ద్రవ్యం కాలంచ చిన్మాత్రం జ్ఞానం జ్ఞేయం చిదేవహి,
జ్ఞాతా చిన్మాత్రరూపశ్చ సర్వం చిన్మయ మేవ హి. ౨౯
సంభాషణం చ చిన్మాత్రం యద్యచ్చిన్మాత్ర మేవ హి,
అసచ్చ సచ్చ చిన్మాత్ర మాద్యంతం చిన్మయం సదా. ౩౦
ఆది రంతశ్చ చిన్మాత్రం గురుశిష్యాది చిన్మయమ్,
దృగ్దృశ్యం యది చిన్మాత్ర మస్తిచే చ్చిన్మయం సదా. ౩౧

సర్వాశ్చర్యంచ చిన్మాత్రం దేహ శ్చిన్మాత్ర మేవ హి,
లింగం చ కారణం చైవ చిన్మాత్రా న్నహి విద్యతే. 3౨
అహం త్వం చైవ చిన్మాత్రం మూర్తామూర్తాది చిన్మయమ్,
పుణ్యం పాపంచ చిన్మాత్రం జీవశ్చిన్మాత్రవిగ్రహః. 33
చిన్మాత్రా న్నాస్తి సంకల్ప శ్చిన్మాత్రా న్నాస్తి వేదనమ్,
చిన్మాత్రా న్నాస్తి మన్త్రాది చిన్మాత్రా న్నాస్తి దేవతా. 3౪
చిన్మాత్రా న్నాస్తి దిక్పాలా శ్చిన్మాత్రా ద్వ్యావహారికమ్,
చిన్మాత్రా త్పరమం బ్రహ్మ చిన్మాత్రా న్నాస్తి కోఽపి హి. 3౫
చిన్మాత్రా న్నాస్తి మాయాచ చిన్మాత్రా న్నాస్తి పూజనమ్,
చిన్మాత్రా న్నాస్తి మంతవ్యం చిన్మాత్రా న్నాస్తి సత్యకమ్.
చిన్మాత్రా న్నాస్తి కోశాది చిన్మాత్రా న్నాస్తి వై వసు,
చిన్మాత్రా న్నాస్తి మౌనంచ చిన్మాత్రా న్నాస్త్యమౌనకమ్.
చిన్మాత్రా న్నాస్తి వైరాగ్యం సర్వం చిన్మాత్ర మేవ హి,
యచ్చ యావచ్చ చిన్మాత్రం యచ్చ యావచ్చ దృశ్యతే. 3౭
యచ్చ యావచ్చ దూరస్థం సర్వం చిన్మాత్ర మేవ హి,
యచ్చ యావచ్చ భూతాది యచ్చ యావచ్చ లక్ష్యతే. 3౮
యచ్చ యావచ్చ వేదాంతాః సర్వం చిన్మాత్ర మేవ హి,
చిన్మాత్రా న్నాస్తి గమనం చిన్మాత్రా న్నాస్తి మోక్షకమ్.
చిన్మాత్రా న్నాస్తి లక్ష్యంచ సర్వం చిన్మాత్ర మేవ హి,
అఖండైక రసం బ్రహ్మ చిన్మాత్రా న్నహి విద్యతే. ౪౦
శాస్త్రే మయి త్వయీశే చ హ్యఖండైక రసో భవాన్,

తా. ఇదివఱకు దృశ్య, జగత్, భావాది పదార్థజాతమంతయు అఖండైకరసమాత్రమని చెప్పఁబడెను. ఈమంత్రములందు అంతయు చిన్మా

త్రమేయని చెప్పఁబడుచున్నది. తనకంటెను భిన్నమయినదియు, అవిద్యా పదవాచ్యమగునదియు అగు అవిద్యాకార్యజాతమును తీసివేయగా సిద్ధించునట్టి బ్రహ్మము అజ్ఞులగువారిదృష్టికి మోహమున్నను లేకపోయినను అద్వితీయ అఖండైకరసచిన్మాత్రస్వరూపముతోనే సర్వదా శేషించుచున్నది అను విషయమైప సంశయములేదు.

౧. అదియే అజ్ఞులదృష్టికి అభిద్రూపముగను, దృశ్య, జగద్భావాదిఖండరూపముగను, స్వాధ్యస్త వైధర్మ్యముగ సత్యముగ తోఁచుచుండును.

౨. కేవల శాస్త్రపాఠనలబ్ధజ్ఞానముగలవానికి స్వాజ్ఞసమర్పితవైధర్మ్యము వ్యావహారికసత్యముగ తోఁచుచుండును.

౩. విజ్ఞానముగలవానికి ప్రాతిభాసికముగ తోఁచుచుండును. అనఁగా ముత్తెపుచిప్పయందు వెండి తోఁచుచుండుట ప్రాతిభాసికమనంబడును.

౪. సమ్యక్జ్ఞానులకు శూన్యముగ తోఁచును.

౫. తత్వజ్ఞానులకు స్వాజ్ఞసమర్పితదృశ్య జగద్భావాదిఖండ వైధర్మ్యజాతము నిష్ప్రతియోగికఅఖండైకరసచిన్మాత్రముగ సర్వదా ప్రకాశించుచుండును. ఇటుల అజ్ఞ, శాస్త్రజ్ఞ, విజ్ఞ, సమ్యక్జ్ఞ, తత్త్వజ్ఞుల యొక్కదృష్టికి వివిధముగ తోఁచుచున్న ప్రతీతి అయాదృష్టులందే అవివిధత్వముండును గాని వస్తువునందీ వివిధత్వము లేనేలేదు. వస్తువుమాత్రము సర్వకాలసర్వావస్థలయందున్నూ అద్వితీయమును స్వమాత్రమును మాత్రనే అయి ప్రకాశించుచుండునని వివిధ ప్రమాణము లేక శ్రీవముగ ఘోషించుచున్నవి:—

౧. పశ్య లేశోపి సన్మాత్రమ్.

౨. అస దన్యత్.

౩. బ్రహ్మమాత్ర మసన్న హి.

పరంబ్రహ్మ స్వరూపోఽహం పరమానంద మస్మ్యహమ్,
కేవలం జ్ఞానరూపోఽహం కేవలం పరమోఽస్మ్యహమ్. ౧
కేవలం శాంతరూపోఽహం కేవలం చిన్మయోఽస్మ్యహమ్,
కేవలం నిత్యరూపోఽహం కేవలం శాశ్వతోఽస్మ్యహమ్.
కేవలం సత్వరూపోఽహ మహం త్యక్త్వాఽహమస్మ్యహమ్,
సర్వహీన స్వరూపోఽహం చిదాకాశమయోఽస్మ్యహమ్.

తా. ద్వితీయాధ్యాయమునందు కుమారస్వామి తనతండ్రియగు ఈశ్వరుని ముఖమువల్లనుండి అంతయు అఖండైకరసస్వరూపము చిన్మాత్రము అను శాస్త్ర సిద్ధాంతమును ఆలకించినవాఁడయి శాస్త్రసిద్ధాంతమును చెప్పియుంటిరి, ఈవిషయమయి మీ స్వానుభవమును చెప్పవలయునని ప్రార్థింపఁగా అందులకు సమాధానముగ భగవానుఁడగు పరమశివుఁడు స్వానుభవమును చెప్పుచున్నాఁడు:—పరం బ్రహ్మమనఁగా 'స్వాజ్ఞ వికల్పితాత్ సర్వస్మాత్ పరం = విలక్షణం యత్ సమ్యక్బృంహయతి = విజృంభతే తత్ పరం బ్రహ్మ' అని 'పరం బ్రహ్మ' అనుపదముయొక్క నిర్వచనము. (అనఁగా తానిట్టివాఁడనని యథార్థముగ ఎఱుఁగకపోవుటచేత వివిధముగ వికల్పించుకొనఁబడిన వానికన్నింటికంటె పరమయి—అనఁగా విలక్షణమయి ఎయ్యది బాగుగ ప్రకాశించుచున్నదో అట్టిది పరబ్రహ్మము) అట్టి పరబ్రహ్మ స్వరూపుఁడనే నేను, మఱియు పరమానందము—అనఁగా పరమానందస్వరూపుఁడను నేను అగుచున్నాను. మఱియు ప్రత్యగాత్మను ప్రకాశింపఁజేయునది అగుటవలన కేవలజ్ఞానమే స్వరూపముగాఁగలవాఁడ నగుచున్నాను. మఱియుం సర్వోత్కృష్టుఁడను, అందఱికంటె శ్రేష్ఠుఁడనగుటవలన పరముఁడ నగుచున్నాను. ౧. స్వాతిరిక్తము—నాకంటె వేఱయిన ప్రారబ్ధమనునది లేకపోవుటవలన నేను కేవల శాంతరూపుఁడ నగుచున్నాను. జాడ్య విరహితమగుటవలన కేవల చిన్మయుఁడనగుచున్నాను. అనిత్యభూతమయినది

వాస్తవముకానందువలన నేను నిత్యరూపుఁడ నగుచున్నాను. చిరంతనుఁడ నగుటచేత కేవల శాశ్వతుఁడ నగుచున్నాను. ౨. ఈశ్వరుఁడ నగుటవలన కేవల సత్స్వరూపుఁడ నగుచున్నాను. అహంకారమును వదలుటవలన పరాక్సాపేక్ష ప్రత్యగహంభావమును వదలగా మిగిలిన అహం స్వరూపుఁడను అగుచున్నాను. 'సర్వం బ్రహ్మ' అనునప్పుడు సర్వాపహ్నవ సిద్ధమయిన బ్రహ్మము మాత్రమే గలదు. అట్టి 'సర్వహీనస్వరూపుఁడను' నే నగుచున్నాను. చిదాకాశమయుఁడ నగుటవలన చిదాకాశస్వరూపుఁడ నగుచున్నాను. ౩.

మూ. కేవలం తుర్యరూపోఽస్మి తుర్యాతీతోఽస్మి కేవలః,
సదా చైతన్యరూపోఽస్మి చిదానందమయోఽస్మ్యహమ్. ౪
కేవలాకారరూపోఽస్మి శుద్ధరూపోఽస్మ్యహం సదా,
కేవలం జ్ఞానరూపోఽస్మి కేవలం ప్రియమస్మ్యహమ్. ౫
నిర్వికల్పస్వరూపోఽస్మి నిరీహోఽస్మి నిరామయః,
సదా ఽసంగస్వరూపోఽస్మి నిర్వికారోఽహ మవ్యయః. ౬
సదైకరసరూపోఽస్మి సదా చిన్మాత్రవిగ్రహః,
అపరిచ్ఛిన్నరూపోఽస్మి హ్యనంతానందరూపవాన్. ౭
సత్పరానందరూపోఽస్మి చిత్పరానంద మస్మ్యహమ్,
అంతరాంతరరూపోఽహ మవాఙ్మానసగోచరః. ౮

తా. నేను కేవలతుర్యస్వరూపుఁడ నగుచున్నాను, తుర్యుఁడనఁగా ప్రత్యగాత్మ. నేను కేవలము తుర్యాతీతుఁడ నగుచున్నాఁడను. తుర్యాతీతుఁడనఁగా పరమాత్మ. నేను సర్వకాలములందు చైతన్యస్వరూపుఁడను, మఱియుం చిదానందమయుఁడను అగుచున్నాను. ౪. అశేష విశేషణ విరహితుఁడ నగుటవలన కేవలాకారరూపుఁడనగుచున్నాను. సర్వదా నిర్దోషుఁడ

నగుటవలన శుద్ధరూపుఁడ నగుచున్నాఁడను. మఱియు కేవల జ్ఞానస్వరూపుఁడ నగుచున్నాను. మఱియు కేవలము ప్రియస్వరూపుఁడ నగుచున్నాను. ౫. వికల్పములను సహింపనివాఁడనగుటవలన నిర్వికల్పస్వరూపుఁడ నగుచున్నాను. అంతఃకరణ విరహితుఁడ నగుటవలన నిరీహుఁడ నగుచున్నాను. జన్మరోగము నశించుటవలన నిరామయుఁడను (రోగరహితుఁడను) అగుచున్నాను. కుపాధియందున్నను సంబంధము లేక యుండువాఁడను కావున సర్వదా అసంగ స్వరూపుఁడ నగుచున్నాను. వికారరహితుఁడ నగుటవలన నిర్వికారుఁడను, తనవల్ల నుండిగాని ఇతరులవల్లనుండిగాని వ్యయము - అనఁగా నాశము లేని వాఁడనగుటవలన అవ్యయుఁడను అగుచున్నాను. ౬. సర్వకాలములందు ఏకరసస్వరూపుఁడనయి యున్నాఁడను. సర్వకాలములందు చిన్మాత్ర స్వరూపుఁడ నగుచున్నాను. దేశ కాల వస్తు పరిచ్ఛేదత్రయ రహితుఁడ నగుటవలన అపరిచ్ఛిన్నుఁడ నగుచున్నాఁడను. అపరిమితానందరూపుఁడ నగుటవలన అనంతానందరూపుఁడ నగుచున్నాఁడను. ౭. సత్స్వరూపుఁడును, చిత్స్వరూపుఁడును, పరమానందరూపుఁడును అగుటచేక సత్పరానందరూపుఁడను, చిత్పరానందరూపుఁడను అగుచున్నాఁడను. అంతరాంతరరూపుఁడనఁగా - దేహేంద్రియము లన్నిటికంటె అంతరుఁడనఁగా లోపలనుండువాఁడు ప్రత్యగాత్మ, ఆప్రత్యగాత్మకంటె అంతరుఁడు - పరుఁడు పరమాత్మ, ప్రత్యగభిన్న బ్రహ్మమాత్రస్వరూపుఁడ నగుటవలన అంతరాంతరరూపుఁడ నగుచున్నాను. వాక్కు మనస్సు మున్నగు ఇంద్రియసమూహమునకు అగోచరుఁడ నగుటచేత అవాఙ్మానసగోచరుఁడ నగుచున్నాఁడను. ౮.

ఆత్మానందస్వరూపోఽహం సత్యానందోఽస్మ్యహం సదా,
ఆత్మారామ స్వరూపోఽస్మి హ్యహ మాత్మా సదాశివః. ౯
ఆత్మప్రకాశరూపోఽస్మి హ్యాత్మజ్యోతీరసోఽస్మ్యహమ్,
ఆదిమధ్యాంతహీనోఽస్మి హ్యాకాశసదృశోఽస్మ్యహమ్.

నిత్యశుద్ధ చిదానంద సత్తామాత్రో౽హ మవ్యయః,
నిత్యబుద్ధ విశుద్ధైక సచ్చిదానంద మస్మ్యహమ్. ౧౧
నిత్యశేషస్వరూపో౽స్మి సర్వాతీతో౽స్మ్యహం సదా,
రూపాతీతస్వరూపో౽స్మి పరమాకాశవిగ్రహః. ౧౨

తా. నేను ఆత్మానందస్వరూపుఁడను, సత్యానందస్వరూపుఁడను అగుచున్నాఁడను. ప్రత్యగాత్మాదిరూపములచేత సర్వప్రాణులందు రమించుచుండుటచేత ఆత్మారాముఁడ నగుచున్నాఁడను. నేను సదాశివుఁడ నగు ఆత్మస్వరూపుఁడను. ౯. నేను ఆత్మప్రకాశరూపుఁడను, ఆత్మజ్యోతీరసస్వరూపుఁడను అగుచున్నాఁడను. ఉత్పత్తి స్థితి లయములు నాకు లేకపోవుటచేత ఆదిమధ్యాంత విహీనుఁడ నగుచున్నాఁడను. అవయవరహితుఁడ నగుటచేత ఆకాశతుల్యుఁడను అగుచున్నాను. ౧౦. అవ్యయుఁడను—నాశరహితుఁడ నగు నేను నిత్యశుద్ధ చిదానంద సత్తామాత్రుఁడను అగుచున్నాను. మఱియు నిత్య బుద్ధ విశుద్ధైకసచ్చిదానందుఁడను అగుచున్నాఁడను. ౧౧. సర్వావశేష స్వరూపుఁడను అనఁగా అంతయు ఇదిగాదు ఇదిగాదు అని తీసివేయఁగా మిగులునట్టివాఁడను కావున నిత్యశేషస్వరూపుఁడను అగుచున్నాఁడను. అన్నిటిని అతిక్రమించియుండువాఁడ నగుటచేత సర్వాతీతుఁడను, రూపము నతిక్రమించినదియే స్వరూపముగాఁ గలవాఁడనగుటచేత రూపాతీతస్వరూపుఁడను, పరమాకాశస్వరూపుఁడను అగుచున్నాఁడను. ౧౨.

భూమానందస్వరూపో౽స్మి భాషాహీనో౽స్మ్యహం సదా,
సర్వాధిష్ఠానరూపో౽స్మి సర్వదా చిద్ఘనో౽స్మ్యహమ్. ౧౩
దేహాభావవిహీనో౽స్మి చింతాహీనో౽స్మి సర్వదా,
చిత్తవృత్తి విహీనో౽హం చిదాత్మైకరసో౽స్మ్యహమ్.
సర్వదృశ్యవిహీనో౽హం దృగ్రూపో౽స్మ్యహమేవహి,

సర్వదా పూర్ణరూపోఽస్మి నిత్యతృప్తోఽస్మ్యహం సదా.
అహం బ్రహ్మైవ సర్వం స్యా దహం చైతన్య మేవహి,
అహమేవాహ మేవాస్మి భూమాకారస్వరూపవాన్.

తా. నాయొక్క ఆనందము ఇంతమాత్రమని పరిచ్ఛిన్నము లేదు. కావున నేను భూమానంద స్వరూపుఁడ నగుచున్నాఁడను, నాకు వాగాదీంద్రియములు లేకపోవుటచేత నేను సర్వకాలములందు 'భాషాహీనుఁడ'ను అగుచున్నాఁడను. ప్రపంచమునందుగల సకలపదార్థములకు నేను అధిష్ఠాన రూపుఁడ నగుచున్నాఁడను. నేను సర్వకాలములందు చిద్ఘనుఁడను అగుచున్నాఁడను. ౧౩. అజ్ఞులగు వారలు నన్ను దేహామునుగా భావించుదురు గాని నే నట్టి దేహభావముగలవాఁడనుకాను, సర్వకాలములందు చింతావిహీనుఁడనగుచున్నాఁడను. మఱియు చిత్తవృత్తి విహీనుడను, చిదాత్మైకరసుఁడను అగుచున్నాఁడను,| చక్షురాదీంద్రియములకు దృశ్యమయిన రూపముగల వాఁడను కాను కావున సర్వదృశ్యవిహీనుఁడ నగుచున్నాఁడను, దృశ్యము నేను కాఁజాలను కావున కేవలదృగ్రూపుఁడ నగుచున్నాఁడను. సర్వకాలములందు ఖండము కాని నిత్యపరిపూర్ణ స్వరూపుఁడను, నిత్యసంతృప్తుఁడను అగుచున్నాఁడను.| సర్వస్వరూపమయిన బ్రహ్మము నేనే, చైతన్యము నేనే, నేనే 'అహం' పదవాచ్య మగుచున్నాఁడను. 'యో వై భూమా తత్సుఖం' మున్నగు శ్రుతిప్రమాణములచేత భూమ శబ్దవాచ్యముగా చెప్పఁబడిన బ్రహ్మము నేనే కావున భూమాకార స్వరూపుఁడ నగుచున్నాఁడను. ౧౪.

అహమేవ మహానాత్మా హ్యహమేవ పరాత్పరః,
అహమన్యవ దాభామి హ్యహమేవ శరీరవత్. ౧౫
అహంశిష్యవ దాభామి హ్యహం లోకత్రయాశ్రయః,
అహంకాలత్రయాతీత అహం వేదై రుపాసితః. ౧౬

అహం శాస్త్రేణ నిర్ణీత అహం చిత్తే వ్యవస్థితః,
మత్త్యక్తం నాస్తి కించిద్వా మత్త్యక్తం పృథివీ తు వా.
మయా ఽతిరిక్తం యద్యద్వా తత్తన్నాస్తీతి నిశ్చిను,
అహం బ్రహ్మాస్మి సిద్ధోఽస్మి నిత్యశుద్ధోఽస్మ్యహం సదా. ౨౦

తా. నేనే గొప్పవాఁడయిన ఆత్మను, నేనే పరాత్పరుఁడను, నేను అజ్ఞానులదృష్టియందు అన్యుఁడనుగా—అనఁగా శిష్యుఁడనియు గురువనియు ప్రకాశించుచున్నాఁడను. నేనే అజ్ఞానుల దృష్టికి శరీరముగలవానివలె తోఁచుచున్నాఁడను. ౧౭. నేనే శిష్యునివలె ప్రకాశించుచున్నాఁడను. నేనే మూఁడులోకములకు ఆశ్రయభూతుఁడ నగుచున్నాఁడను. నేను భూతభవిష్య ద్వర్తమాన కాలములఁ నతిక్రమించినవాఁడను. వేదములచేత ఉపాసించఁదగిన వాఁడుగా నిర్ణయింపఁబడినవాఁడను నేనే అగుచున్నాఁడను. ౧౮. నేనే శాస్త్రములందు నిర్ణీతుఁడ నయ్యున్నాఁడను. చిత్తమునందు సాక్షిభూతుఁడనయి యున్నవాఁడను నేనే. లోకమునందు నేనులేని పదార్థము లేనే లేదు. భూమియు మద్విరహితము కాఁజాలదు. ౧౯. నాకంటె వేఱయినది, నేను లేనిది, లేనేలేదని నిశ్చయించుకొనుము. నేనే బ్రహ్మము. నేనే సిద్ధుఁడను. నేనేసర్వకాలములందు నిత్యశుద్ధుఁడను. ౨౦.

నిర్గుణః కేవలాత్మా ఽస్మి నిరాకారోఽస్మ్యహం సదా,
కేవలంబ్రహ్మమాత్రోఽస్మ్యజరోఽస్మ్యమరోఽస్మ్యహమ్.
స్వయమేవ స్వయంభామి స్వయమేవ సదాత్మకః,
స్వయమేవాత్మని స్వస్థః స్వయమేవ పరాగతిః. ౨౧
స్వయమేవ స్వయం భుంక్తే స్వయమేవ స్వయం రమే,
స్వయమేవ స్వయం జ్యోతిః స్వయమేవ స్వయం మహః.
స్వస్యాత్మని స్వయం రంస్యే స్వాత్మన్యేవ విలోకయే,

స్వాత్మన్యేవ సుఖాసీనః స్వాత్మమాత్రావశేషకః. ౨౪
స్వచైతన్యే స్వయం స్థాస్యే స్వాత్మరాజ్యే సుఖే రమే,
స్వాత్మసింహాసనే స్థిత్వా స్వాత్మనోఽన్య న్నచింతయే. ౨౫

తా. గుణరహితుఁడనగుటచేత నిర్గుణుఁడను కేవలాత్మయు నగుచున్నాఁడను. మఱియు సర్వకాలములందు నిరాకారుఁడ నగుచున్నాఁడను. నిష్ప్రతియోగికుఁడను-అనఁగా తుల్యమయినది మఱొకటి లేనివాఁడను అగుట వలన కేవలము బ్రహ్మమాత్ర స్వరూపుఁడను అగుచున్నాఁడను. జరామరణములు—ముసలితనము, చావు లేనివాఁడనగుటచేత అజరుఁడను అమరుఁడను అగుచున్నాఁడను. ౨౧. ఇదంతయు నాకంటె భిన్నముగ వాస్తవముగ చూచినయెడల లేదు కావున నేనే స్వయముగ ప్రకాశించుచున్నాను. సత్స్వరూపుఁడను, నేనే ఆత్మయందు స్వస్థుఁడుగ నున్నాఁడను. నేనే పరాగతి. ౨౨. నేనే ఆత్మయందు స్వయముగ అనుభవించుచున్నాఁడను. నేనే రమించుచున్నాఁడను. నేనే స్వయంజ్యోతిస్స్వరూపుఁడను. నేనే స్వయంమహుఁడను అగుచున్నాఁడను. మంత్రమునందు 'భుంజే' అని ఉత్తమపురుష చెప్పుటకు బదులుగ 'భుంక్తే' అని ప్రథమపురుష చెప్పఁబడినది, అయినను శ్రుతికావున సాధువు. ౨౩. నేను నాఆత్మయందే స్వయముగ రమించగలను. నాఆత్మయందే చూడగలను. నాఆత్మయందే సుఖముగా ఉన్నవాఁడనై ఆత్మమాత్రస్వరూపముతో మిగిలియుంటున్నాఁడను. ౨౪. నా చైతన్యమునందే నేనుండగలను. స్వాత్మరాజ్యరూపమగు సుఖమునందు రమించగలను. నేనే ఆత్మసింహాసనమునం దుంటున్నాఁడను. నా ఆత్మస్వరూపముకంటె వేఱయినదానిని నేను విచారించుట లేదు. ౨౫.

చిద్రూపమాత్రం బ్రహ్మైవ సచ్చిదానంద మద్వయమ్,
ఆనందఘన ఏవాహా మహం బ్రహ్మాస్మి కేవలమ్. ౨౬
సర్వదా సర్వశూన్యోఽహం సర్వాత్మానందవా నహమ్,

నిత్యానంద స్వరూపోఽహ మాత్మాకాశోఽస్మి సర్వదా.
అహమేవ హృదాకాశే చిదాదిత్య స్వరూపవాన్,
ఆత్మనాఽఽత్మని తృప్తోఽస్మి హ్యరూపోఽస్మ్యహమవ్యయః.
ఏకసంఖ్యావిముక్తోఽస్మి నిత్యముక్తస్వరూపవాన్,
ఆకాశాదిషు సూక్ష్మోఽహ మాద్యంతాభావవానహమ్.
సర్వప్రకాశరూపోఽస్మి పరావరసుఖోఽస్మ్యహమ్,
సత్తామాత్రస్వరూపోఽహం శుద్ధమోక్షస్వరూపవాన్.

తా. చైతన్యమాత్ర రూపమెయ్యది గలదో అట్టి బ్రహ్మమే నే నగుచున్నాఁడను. నేను సచ్చిదానందుఁడను, అద్వయుఁడను, ఆనందఘనుఁడను, నేనే కేవలము బ్రహ్మస్వరూపుఁడను. ౨౬. సర్వకాలములందు ఆత్మవిభిన్నమగు ప్రపంచాధిష్ఠానము సర్వాసంభవమగుటచేత నేను సర్వశూన్యుఁడ నగుచున్నాఁడను. నేనే సర్వాత్మకుఁడను, ఆనందముగలవాఁడను, నిత్యానందస్వరూపుఁడను, ఆత్మాకాశుఁడను - అనఁగా ఆత్మయే ప్రకాశముగాఁగలవాఁడను ఆగుచున్నాఁడను. ౨౭. సకలప్రాణులయొక్క హృదయాకాశమునందున్న కామాది వృత్తిసహస్రములను ప్రకాశింపఁజేయునట్టి చైతన్యమే స్వరూపముగలవాఁడ నగుటచేత నేనే చిత్సూర్యుఁడ నగుచున్నాఁడను. నేను ఆత్మతృప్తుఁడను, రూపవిరహితుఁడను, అవ్యయుఁడను, నాశవిరహితుఁడను అగుచున్నాఁడను. ౨౮. లెక్కింప వీలుగానివాఁడ నగుటవలన 'ఒక్కఁడను' అని చెప్పుటకు వీలుకానివాఁడ నగుచున్నాఁడను. నిత్యముక్త స్వరూపుఁడ నగుచున్నాఁడను. ఆకాశాదికముకంటె సూక్ష్మమయినవాఁడను, సృష్టిప్రళయములు లేకపోవుటవలన ఆద్యంతభావ విరహితుఁడను అగుచున్నాఁడను. ౨౯. ప్రత్యగభిన్న బ్రహ్మానందస్వరూపుఁడ నగుటవలన పరావరసుఖుఁడను, సర్వప్రకాశరూపుఁడను, సత్తామాత్రస్వరూపుఁడను అగుచున్నాఁడను. మఱియు

ఆత్మస్వరూపము తనకంటె వేఱుగ ఒక్కటి గలదను భ్రమ తొలఁగిపోవుట చేతనే ప్రకాశించును కావున శుద్ధమోక్షస్వరూపుఁడను అగుచున్నాఁడను. ౩౦.

సత్యానందస్వరూపోఽహం జ్ఞానానంద ఘనోఽస్మ్యహమ్,
విజ్ఞానమాత్రరూపోఽహం సచ్చిదానందలక్షణః ౩౧
బ్రహ్మమాత్ర మిదం సర్వం బ్రహ్మణోఽన్య న్న కించన,
తదేవాహం సదానందం బ్రహ్మైవాహం సనాతనమ్. ౩౨
త్వమిత్యేత త్తదిత్యేత న్మత్తోఽన్యన్నాస్తి కించన,
చిచ్చైతన్యస్వరూపోఽహ మహమేవ పరశ్శివః. ౩౩
అతిభావస్వరూపోఽహ మహమేవ సుఖాత్మకః,
సాక్ష్యవస్తు విహీనత్వా త్సాక్షిత్వం నాస్తి మే సదా. ౩౪
కేవలం బ్రహ్మమాత్రత్వా దహమాత్మా సనాతనః,
అహమేవాదిశేషోఽహ మహం శేషోఽహ మేవహి. ౩౫

తా. నేను సత్యము, ఆనందము స్వరూపముగాఁ గలవాఁడను, మఱియు జ్ఞానానంద ఘనుఁడను అగుచున్నాఁడను, విజ్ఞానమాత్ర స్వరూపుఁడను, సత్తు చిత్తు ఆనందములే లక్షణములుగాఁ గలవాఁడను అగుచున్నాఁడను. ౩౧. బ్రహ్మముకంటె భిన్నమయినది లేనేలేదు కావున ఇదియంతయు బ్రహ్మమే స్వరూపముగాఁ గలది. బ్రహ్మముకంటె వేఱయినది లేదు. సదానంద స్వరూపమయిన ఆ బ్రహ్మమే నేను, సనాతనమయిన ఆ బ్రహ్మమే నేను. ౩౨. నీవనునది, వాఁడుఅనునది, అది యనునది నాకంటె భిన్నముగ ఏమియు లేదు. నేనే చిత్తు అనఁగా చైతన్యము స్వరూపముగఁ గలవాఁడను, నేనే పరమశివుఁడను అగుచున్నాఁడను. ౩౩. సర్వభావములను అతిక్రమించినవాఁడ నగుటచేత నేను అతిభావస్వరూపుఁడ నగుచున్నాఁడను, నేనే సుఖాత్మకుఁడను

ఆగుచున్నాఁడను. సాక్ష్యభూతమయిన వేఱు వస్తువు లేకపోవుటచేత నాకు సాక్షిత్వముకూడ లేదు. ౩౪. కేవలము బ్రహ్మమాత్రుఁడ నగుటచేత సనాతనుఁడయిన ఆత్మయే నేను, భూతప్రపంచమును ధరించువాఁడ నగుటచేత నేను ఆదిశేషుఁడ నగుచున్నాఁడను, స్వమాత్రముగ శేషించి యుండువాఁడ నగుటచేత శేషుఁడననియు చెప్పఁదగినవాఁడను నేనే. ౩౫.

నామరూప విముక్తోఽహ మహామానంద విగ్రహః,
ఇంద్రియాభావరూపోఽహం సర్వభావస్వరూపకః. ౩౬
బంధముక్తివిహీనోఽహం శాశ్వతానందవిగ్రహః,
ఆదిచైతన్యరూపోఽహ మఖండైకరసోఽస్మ్యహమ్. ౩౭
వాఙ్మనోఽగోచరశ్చాహం సర్వత్ర సుఖవా నహమ్,
సర్వత్ర పూర్ణరూపోఽహంభూమానన్దమయోఽస్మ్యహమ్.
సర్వత్ర తృప్తిరూపోఽహం పరామృతరసోఽస్మ్యహమ్,
ఏకమేవాద్వితీయం స ద్బ్రహ్మైవాహం న సంశయః. ౩౮
సర్వశూన్యస్వరూపోఽహం సకలాగమగోచరః,
ముక్తోఽహం మోక్షరూపోఽహం నిర్వాణసుఖరూపవాన్.
సత్యవిజ్ఞానమాత్రోఽహం సన్మాత్రానంద వానహమ్,
తురీయాతీతరూపోఽహం నిర్వికల్పస్వరూపవాన్.
సర్వదా హ్యజరూపోఽహం నీరాగోఽస్మి నిరంజనః,
అహం శుద్ధోఽస్మి బుద్ధోఽస్మి నిత్యోఽస్మి ప్రభురస్మ్యహమ్.
ఓంకారార్థస్వరూపోఽస్మి నిష్కలంకమయోఽస్మ్యహమ్,

తా. నేను నామరూపవిరహితుఁడ నగుచున్నాఁడను, నేను ఆనంద స్వరూపుఁడ నగుచున్నాఁడను, నేను ఇంద్రియాభావరూపుఁడను, మఱియు

సర్వభావస్వరూపుఁడను అగుచున్నాఁడను. బంధముగాని మోక్షముగాని నాకు లేదు. నేను శాశ్వతానంద స్వరూపుఁడను అగుచున్నాఁడను. ఆది చైతన్యస్వరూపుఁడను, అఖండైకరసుఁడను అగుచున్నాఁడను. ౩౬, ౩౭. నేను అవాఙ్మానస గోచరుఁడను అగుచున్నాఁడను, మఱియు అంతట సుఖముగల వాఁడను, అంతట పూర్ణస్వరూపముగలవాఁడను, అంతట భూమానంద మయుఁడను అగుచున్నాఁడను. ౩౮. అంతట తృప్తియే రూపముగాఁగలవాఁడను, పరామృతరసుఁడను అగుచున్నాఁడను. ఏకమును అద్వితీయమును అగు బ్రహ్మమే నేను, ఈవిషయమయి సంశయము లేదు. ౩౯. మఱియు సర్వ శూన్యస్వరూపుఁడను, వేదాంత వేద్యుఁడ నగుటచేత సకలాగమ గోచరుఁడను నేను అగుచున్నాఁడను. నేనే ముక్తుఁడను, మఱియు మోక్షమే రూపముగాఁ గలవాఁడను, మఱియు నిర్వాణసుఖమే రూపముగాఁగలవాఁడను అగుచున్నాఁడను. ౪౦. సత్యవిజ్ఞానమాత్రుఁడను, సన్మాత్రానంద స్వరూపుఁడను అగుచున్నాఁడను, తురీయాతీత స్వరూపుఁడను, నిర్వికల్పస్వరూపుఁడను అగుచున్నాఁడను. మఱియు సర్వకాలములందు అజుఁడు—పుట్టనివాఁడు అనుటయే రూపముగాఁగలవాఁడను అగుచున్నాఁడను. మఱియు రోగరహితుఁడ నగుటచేత నీరోగుఁడను, నిరంజనుఁడను అగుచున్నాఁడను. నేను శుద్ధుఁడను, బుద్ధుఁడను, నిత్యుఁడను, ప్రభువును అగుచున్నాఁడను. ౪౦-౪౧. తుర్యతుర్యుఁడ నగుటచేత ఓంకారార్థ స్వరూపుఁడను, నిష్కలంకమయుఁడను అగుచున్నాఁడను.

## ఆత్మయందు సర్వప్రవిభక్త రూపభావానుభవము.

చిదాకాశస్వరూపోఽస్మి నాహ మస్మి న సోఽస్మ్యహమ్.
నహి కించిత్స్వరూపోఽస్మి నిర్వ్యాపారస్వరూపవాన్,
నిరంశోఽస్మి నిరాభాసో న మనో నేంద్రియోఽస్మ్యహమ్.

న బుద్ధి ర్న వికల్పోఽహం న దేహాదిత్రయోఽప్యహమ్,
న జాగ్రత్స్వప్నరూపోఽహం న సుషుప్తిస్వరూపవాన్.
న తాపత్రయరూపోఽహం నేషణాత్రయవా నహమ్,
శ్రవణం నాస్తి మే సిద్ధే ర్మననం చ చిదాత్మని;
సజాతీయం న మే కించి ద్విజాతీయం న మే క్వచిత్,
స్వాగతం చ న మే కించి న్న మే భేదత్రయం క్వచిత్. ౪౬

తా. నేను చిదాకార స్వరూపుఁడనే గాని అహంశబ్దవాచ్యుఁడను తచ్ఛబ్దవాచ్యుఁడను కాను. (అనఁగా అహంశబ్దముచేత బోధ్యమగునది స్థూల దేహాది ప్రత్యగాత్మ పర్యంతమగునది, తచ్ఛబ్దముచేత బోధ్యమగునది విరాడాది తుర్యాంతమయినది, నేను ఏతదుభయ విలక్షణుఁడ నగుటచేత అహం శబ్ద తచ్ఛబ్దబోధ్యుఁడను గానని భావము). ౪౩. స్వాతిరేకముగ కించిత్తయి నను—అనఁగా కొంచెమైనను లేకపోవుటచేత కించిత్స్వరూపుఁడను కాఁజాలను, మఱియు నిర్వ్యాపార స్వరూపుఁడను అగుచున్నాఁడను. అఖండార్థ స్వరూపుఁడ నగుటచేత నిరంశుఁడను అగుచున్నాఁడను,నిరాభాసుఁడను అగుచున్నాఁడను. స్థూలసూక్ష్మకారణ శరీరములకంటె నేను విలక్షణుఁడ నగుటచేత మనస్సుగాని ఇంద్రియములుగాని కాఁజాలను. ౪౪. నేను బుద్ధిస్వరూపుఁడను కాఁజాలను, వికల్పుఁడను కాఁజాలను, దేహాదిత్రయము కాఁజాలను, జాగ్రత్స్వప్న సుషుప్తి స్వరూపుఁడను కాఁజాలను. ౪౫. తాను స్వయముగ నే సిద్ధించియుండుటచేత శ్రవణ మనన నిదిధ్యాసలనునవి వాస్తవముగ అనావశ్యకములు కావున చిదాత్మస్వరూపుఁడ నగు నా విషయమయి శ్రవణ మననములు లేవని భావము. నాకు సజాతీయముగాని, విజాతీయముగాని, స్వగత భేదముగాని వాస్తవముగ నేదియు లేదని భావము. ౪౬.

### తనకంటె వ్యతిరిక్తమయినది అంతయు అసత్తే.

అవ. స్వాతిరిక్తము - నాకంటె వేఱయినది అంతయు కుందేటికొమ్మువలె అత్యంతాభావ మగుటచేత అసత్తనియు, నేనుమాత్రము నిష్ప్రియోగిక బ్రహ్మమాత్రస్వరూపుఁడ నగుచున్నాఁడ ననియు చెప్పఁబడుచున్నది:—

అసత్యం హి మనోరూపం అసత్యం బుద్ధిరూపకమ్,
అహంకార మసద్ధీతి నిత్యోఽహం శాశ్వతో హ్యజః. ౨౮
దేహత్రయ మస ద్విద్ధి కాలత్రయ మస త్సదా,
గుణత్రయ మస ద్విద్ధి హ్యహం సత్యాత్మక శ్శుచిః. ౨౯
శ్రుతం సర్వ మస ద్విద్ధి వేదం సర్వ మస త్సదా,
శాస్త్రం సర్వ మస ద్విద్ధి హ్యహం సత్యం చిదాత్మకః. ౩౦
మూర్తిత్రయ మస ద్విద్ధి సర్వభూత మస త్సదా,
సర్వతత్త్వ మస ద్విద్ధి హ్యహం భూమా సదా శివః. ౩౧
గురుశిష్య మస ద్విద్ధి గురో ర్మంత్ర మస త్తతః.
యద్దృశ్యం త దస ద్విద్ధి న మాం విద్ధి తథావిధమ్. ౩౨
యచ్చింత్యం త దస ద్విద్ధి య న్న్యాయ్యం త దస త్సదా,
యద్ధితం త దస ద్విద్ధి న మాం విద్ధి తథావిధమ్. ౩౩
సర్వా న్ప్రాణా నసద్విద్ధి సర్వా న్భోగా నస త్త్వితి,
దృష్టం శ్రుత మస ద్విద్ధి ఓతం ప్రోత మసన్మయమ్. ౩౪
కార్యాకార్య మసద్విద్ధి నష్టం ప్రాప్తమసన్మయమ్,
దుఃఖాదుఃఖ మసద్విద్ధి సర్వాసర్వమసన్మయమ్. ౩౫
పూర్ణాపూర్ణ మసద్విద్ధి ధర్మాధర్మమసన్మయమ్,

లాభాలాభావసద్విద్ధి జయాజయ మసన్మయమ్. ౫౬
శబ్దం సర్వ మసద్విద్ధి స్పర్శం సర్వమసత్సదా,
రూపం సర్వ మసద్విద్ధి రసం సర్వమసన్మయమ్. ౫౭
గంధం సర్వ మసద్విద్ధి సర్వజ్ఞానమసన్మయమ్,
అసదేవ సదా సర్వ మసదేవ భవోద్భవమ్. ౫౮
అసదేవ గుణం సర్వం సన్మాత్ర మహమేవహి,

తా. మనస్సు, బుద్ధి, అహంకారమనునది అంతయు అసత్తు. అజుఁడనగు నే నొక్కఁడనే నిత్యుఁడను, శాశ్వతుఁడను, దేహత్రయము, కాలత్రయము, గుణత్రయము అనునది అంతయు అసత్తు, పవిత్రుఁడనగు అగు నే నొక్కఁడనే సత్యము. ౪౮, ౪౯. వేదశాస్త్రములు తదధ్యయనము ఇది అంతయు అసత్తు, చిదాత్మకుఁడనగు నే నొక్కఁడనే సత్యము, మూర్తిత్రయము, సర్వభూతములు, సర్వతత్త్వములు అసత్తు, సదాశివుఁడనగు నే నొక్కఁడను భూమ స్వరూపుఁడను. గురుశిష్యులు, గురుప్రోక్తమంత్రము, ఏది దృశ్యమో అదియు, ఇది అంతయు అసత్తు. నేనుమాత్రము సత్యము. చింతించునది, న్యాయ్యమైనది, హితమయినది అంతయుఅసత్తు. నేనుమాత్రము సత్యము. సకలప్రాణులు, సకలభోగములు, చూచినది, విన్నదియు, ఓతప్రోతమయి యున్నదియు, కార్యాకార్యములును, నష్టప్రాప్తములును, సుఖదుఃఖములును, సర్వాసర్వములును, పూర్ణాపూర్ణములును, ధర్మాధర్మములును, లాభాలాభములును, జయాపజయములును, శబ్దస్పర్శరూపరస గంధములును, సర్వజ్ఞానమును, జన్మాదికమును, సర్వగుణములు మున్నగునవి అంతయు అసత్స్వరూపమని ఎఱుంగుము. నే నొక్కఁడనే సత్స్వరూపుఁడను. ౫౦-౫౮.

## 'అహం బ్రహ్మాస్మి' అను ఆత్మమంత్రాభ్యాసము.

అవ. 'అహం బ్రహ్మాస్మి' యనుమంత్రమునకు స్వాత్మ

మంత్రమని పేరుగలదు. ఈ యాత్మమంత్రమును సర్వదా అభ్యసించుచున్నయెడల బ్రహ్మప్రాప్తికి విఘ్నకరము లగునవి నశించి వెంటనే బ్రహ్మపదము లభించును. కనుక బంధమోక్షములను భ్రమనుండి విముక్తి చెందవలయునను తలంచు సాధకుడు ఈ 'అహంబ్రహ్మాస్మి' మంత్రమును సర్వదా అభ్యసించుచుండవలయునని చెప్పఁబడుచున్నది:—

స్వాత్మమంత్రంసదాపశ్యేత్ స్వాత్మమంత్రంసదాఽభ్యసేత్.
అహంబ్రహ్మాస్మి మంత్రోఽయం దృశ్యపాపం వినాశయేత్,
అహంబ్రహ్మాస్మి మంత్రోఽయ మన్యమంత్రం వినాశయేత్.
అహంబ్రహ్మాస్మి మంత్రోఽయం దేహదోషం వినాశయేత్,
అహంబ్రహ్మాస్మి మంత్రోఽయం జన్మపాపం వినాశయేత్.
అహంబ్రహ్మాస్మి మంత్రోఽయం మృత్యుపాశం వినాశయేత్,
అహంబ్రహ్మాస్మి మంత్రోఽయం ద్వైతదుఃఖం వినాశయేత్.
అహంబ్రహ్మాస్మి మంత్రోఽయం భేదబుద్ధిం వినాశయేత్,
అహంబ్రహ్మాస్మి మంత్రోఽయం చింతాదుఃఖం వినాశయేత్.
అహంబ్రహ్మాస్మి మంత్రోఽయం బుద్ధివ్యాధిం వినాశయేత్,
అహంబ్రహ్మాస్మి మంత్రోఽయం చిత్తబంధం వినాశయేత్.
అహంబ్రహ్మాస్మి మంత్రోఽయం సర్వవ్యాధీ న్వినాశయేత్,
అహంబ్రహ్మాస్మి మంత్రోఽయం సర్వశోకం వినాశయేత్.
అహంబ్రహ్మాస్మిమంత్రోఽయం కామాదీన్నాశయేత్క్షణాత్,
అహంబ్రహ్మాస్మి మంత్రోఽయం క్రోధవృత్తిం వినాశయేత్.

అహంబ్రహ్మాస్మి మంత్రోఽయం చిత్తవృత్తిం వినాశయేత్,
అహంబ్రహ్మాస్మి మంత్రోఽయం సంకల్పాదీ న్వినాశయేత్.
అహంబ్రహ్మాస్మి మంత్రోఽయం కోటిదోషం వినాశయేత్,
అహంబ్రహ్మాస్మి మంత్రోఽయం సర్వతంత్రం వినాశయేత్.
అహంబ్రహ్మాస్మి మంత్రోఽయ మాత్మజ్ఞానం వినాశయేత్,
అహంబ్రహ్మాస్మి మంత్రోఽయ మాత్మాలోకజయప్రదః.
అహంబ్రహ్మాస్మి మంత్రోఽయ మప్రతర్క్య సుఖప్రదః,
అహంబ్రహ్మాస్మి మంత్రోఽయ మజడత్వం ప్రయచ్ఛతి. ౭౦
అహంబ్రహ్మాస్మి మంత్రోఽయ మనాత్మాసురమర్దనః,
అహంబ్రహ్మాస్మి వజ్రోఽయ మనాత్మాఖ్యగిరీ న్హరేత్.
అహంబ్రహ్మాస్మి చక్రోఽయ మనాత్మాఖ్యాసురాన్హరేత్,
అహంబ్రహ్మాస్మి మంత్రోఽయం సర్వాన్తాన్మోక్షయిష్యతి.
అహంబ్రహ్మాస్మి మంత్రోఽయం జ్ఞానానందం ప్రయచ్ఛతి,
సప్తకోటిమహామంత్రం జన్మకోటి శతప్రదమ్. ౭౩
సర్వమంత్రాన్ సముత్సృజ్య ఏతన్మంత్రం సమభ్యసేత్,
సద్యో మోక్షమవాప్నోతి నాస్తిసందేహ మణ్వపి. ౭౪

ఇతి తేజోబిందూపనిషది తృతీయోఽధ్యాయః.

---

తా. అంతయును ఆత్మమే కాని తద్భిన్నముగ నేమియును లేదని తలంచ వలయును. ఇట్లు తలంచుచు సర్వకాల సర్వావస్థలయందును ఆత్మ మంత్రమును అభ్యసించుచుండవలయును. ఆత్మమంత్రమనఁగా "అహం బ్రహ్మాస్మి"

యను మంత్రము. ఈ మంత్రము దృశ్యభూతమయిన ప్రపంచసంబంధ ములగు పాపముల నన్నింటిని నశింపఁజేయును. మఱియు ఇతరమంత్ర ములను, దేహదోషమును, జన్మపాపమును, మృత్యుపాశమును, ద్వైత దుఃఖమును, భేదబుద్ధిని, చింతాదుఃఖమును, బుద్ధివ్యాధిని, చిత్తబంధమును, సర్వవ్యాధులను, సర్వశోకములను, కామాద్యరిషడ్వర్గమును, క్రోధవృత్తిని, సంకల్ప వికల్పాదులను, కోటిదోషములను, సర్వతంత్రములను, ఆత్మాజ్ఞాన మును—అనఁగా ఆత్మ యిట్టిదని తెలిసికొన లేకపోవుటను నశింపఁజేయును. మఱియు ఆత్మలోకజయమును కలుగఁజేయును. ౧౮-౧౯. 'అహం బ్రహ్మా స్మి' యను మంత్రాభ్యాసము ఊహింప శక్యముకాని సుఖమును కలుగఁ జేయును. మఱియు చైతన్యమును ప్రకాశింపఁజేయును, మఱియు ఆత్మ విభిన్నమయినది అను రాక్షసుని సంహరించును. 'అహం బ్రహ్మాస్మి' యను వజ్రాయుధము ఆత్మేతరమను పర్వతమును మర్దించును. 'అహం బ్రహ్మాస్మి' యను చక్రాయుధము ఆత్మేతరమను రాక్షస సమూహమును సంహరించును. మఱియు నీమంత్రము అందఱను ముక్తుల నొనర్చును. ౨౦-౨౨. 'అహం బ్రహ్మాస్మి' యను మంత్రము జ్ఞానానందము నొసంగును. సప్తకోటి మహా మంత్రములను జపించుటవలన అనేకకోటి శతజన్మములందు పుట్టుటకంటె వేఱుఫలము కలుగఁబోదు, మంత్రాంతరముల నన్నింటిని వదలి 'అహం బ్రహ్మాస్మి' యను మంత్రమునే అభ్యసించవలయును. ఈ 'అహం బ్రహ్మాస్మి' యను మంత్రాభ్యాసమువలన వెంటనే మోక్షము లభించును. ఈ విషయ మయి అణుమాత్రమైనను సంశయము లేదు. ౨౩, ౨౪.

తేజోబిందూపనిషత్తునందు తృతీయాధ్యాయము సమాప్తము.

# చతుర్థాధ్యాయము.

## జీవన్ముక్తి - ప్రత్యగభిన్న బ్రహ్మభావప్రాప్తి.

అవ. కుమారస్వామి ఈశ్వరునిముఖమువల్లనుండి అఖండైకరస చిన్మాత్ర జ్ఞానమును, తదనుభవమును చక్కఁగా నెఱింగినవాఁడై ఈఅఖండైకరస చిన్మాత్రపరిజ్ఞానమునకు ఫలభూతమయిన జీవన్ముక్తి విదేహముక్తి స్వరూపముల నెఱుంగుటకు పరమశివుని పృచ్ఛచేయుచున్నాఁడు:—

మూ. కుమారః పరమేశ్వరం పప్రచ్ఛ జీవన్ముక్త విదేహముక్తయోః స్థితి మనుబ్రూహీతి సహోవాచ పరశ్శివః.

శ్లో. చిదాత్మాఽహం పరాత్మాఽహం నిర్గుణోఽహం పరాత్పరః,
ఆత్మమాత్రేణ యస్తిష్ఠే త్స జీవన్ముక్త ఉచ్యతే. ౧
దేహత్రయాతిరిక్తోఽహం శుద్ధచైతన్యమస్మ్యహమ్,
బ్రహ్మాహమితి యస్యాంతః స జీవన్ముక్త ఉచ్యతే. ౨
ఆనందఘనరూపోఽస్మి పరానంద ఘనోఽస్మ్యహమ్,
యస్యదేహాదికం నాస్తి యస్య బ్రహ్మేతి నిశ్చయః. ౩
పరమానందపూర్ణోయ స్స జీవన్ముక్త ఉచ్యతే,
యస్య కించి దహం నాస్తి చిన్మాత్రేణావతిష్ఠతే. ౪
చైతన్యమాత్రో యస్యాంత శ్చిన్మాత్రైకస్వరూపవాన్,
సర్వత్రపూర్ణరూపాత్మా సర్వత్రాత్మావశేషకః. ౫
ఆనందరతి రవ్యక్తః పరిపూర్ణశ్చిదాత్మకః,

శుద్ధచైతన్యరూపాత్మా సర్వసంగవివర్జితః. ౬
నిత్యానందః ప్రసన్నాత్మా హ్యన్యచింతా వివర్జితః,
కించిదస్తిత్వ హీనోయస్స జీవన్ముక్త ఉచ్యతే. ౭

తా. కుమారస్వామి పరమశివుని జీవన్ముక్తి విదేహముక్తుల స్వరూపము నుపదేశింపవలయునని ప్రార్థింపఁగా పరమశివుఁడు చెప్పుచున్నాడు. వానిలో ప్రథమమున జీవన్ముక్తిలక్షణము చెప్పఁబడుచున్నది:— చిదాత్మయనియు పరాత్మయనియు చెప్పఁబడుచున్న నేను నిర్గుణుఁడను పరాత్పరుఁడను కేవలాత్మస్వరూపుఁడను అని ఎవ్వఁడు దృఢాభిప్రాయుఁడయి యుండునో వాఁడు జీవన్ముక్తుఁడని చెప్పఁబడును. నేను దేహత్రయ విలక్షణుఁడను, శుద్ధ చైతన్య స్వరూపుఁడనగు నేనే బ్రహ్మస్వరూపుఁడను అని ఎవ్వఁడు సదా తలంచుచుండునో వాఁడు జీవన్ముక్తుఁడని చెప్పఁబడును. ౨. నేను ఆనంద ఘనరూపుఁడను, పరానంద ఘనుఁడను, నాకు దేహాదికము లేదు, నేనే బ్రహ్మము అనియు, నేనే పరమానంద పూర్ణుఁడననియు నిశ్చయజ్ఞానము ఎవ్వనికిగలదో వాఁడే జీవన్ముక్తుఁడని చెప్పఁబడును. 3. ఎవ్వనికి కొంచెమైనను అహంభావము—అనఁగా దేహేంద్రియాదికము నేననుభావము లేదో, ఎవ్వఁడు నేను కేవల చిన్మాత్రస్వరూపుఁడనని తలంచుచుండునో, ఎవ్వని హృదయము చైతన్యమాత్రమో, ఎవ్వఁడు చిన్మాత్రైక స్వరూపుఁడో, ఎవ్వఁడు సర్వత్ర పూర్ణరూపాత్మకుఁడో, ఎవ్వఁడు సర్వత్ర ఆత్మయే అవశేషించి యున్నాఁడని ఎఱుంగుచున్నాఁడో, ఎవ్వఁడు సర్వకాల సర్వావస్థలయందు ఆనందమునందు-అనఁగా ఆత్మయందే రతియనఁగా ఆసక్తిగలవాఁడో, ఎవ్వఁడు పరిపూర్ణుఁడో, చిత్స్వరూపుఁడో, శుద్ధచైతన్యమే స్వరూపముగాఁ గలవాఁడో, సర్వసంగ వివర్జితుఁడో, నిత్యానంద స్వరూపుఁడో, ప్రసన్నాత్ముఁడో, ఆత్మకంటె అన్యమైనదే లేదు కావున అన్యచింతావిహీనుఁడో, ఆత్మకంటె విభిన్నముగ కొంచెమైనను కలదని ఎవ్వనికి

అభిప్రాయమే లేదో వాఁడు జీవన్ముక్తుఁడని చెప్పఁబడును. పరాగ్భావము నుగ్రసించిన ప్రత్యగ్భావావస్థితి, (అనఁగా దేహేంద్రియములు జీవుఁడు మున్నగునవి కల్పితములనియు, కేవలము ప్రత్యగ్భావము-అనఁగా ఆత్మత్వమే ఉన్నది అని తలంచుట జీవన్ముక్తి) లేక ప్రత్యగభిన్న బ్రహ్మభావాపత్తి ముందుముందు చెప్పఁబోవుజీవన్ముక్తి శబ్దమునకు అర్థమని గ్రహించవలయును. ౮-౯.

న మే చిత్తం న మే బుద్ధి ర్నాహంకారో న చేంద్రియమ్,
న మే దేహః కదాచిద్వా న మే ప్రాణాదయః క్వచిత్. ౮
న మే మాయా న మే కామో న మే క్రోధః పరోఽస్మ్యహమ్,
న మే కించి దహం వాఽపి న మే కించి త్క్వచి జ్జగత్. ౯
న మే దోషో న మే లింగం న మే చక్షు ర్న మే మనః,
న మే శ్రోత్రం న మే నాసా న మే జిహ్వా న మే కరః. ౧౦

తా. నాకు చిత్తముగాని బుద్ధిగాని అహంకారముగాని ఇంద్రియములుగాని దేహముగాని ప్రాణాది వాయువులుగాని లేవు. ౮. నాకు మాయగాని కామముగాని క్రోధముగాని లేదు. నేను వీనికంటె పరుఁడను. తోఁచుచున్న ప్రపంచమునందు కొంచెమైనను నాకేమియు లేదు. ఈ జగత్తునందుగాని మఱియొక్క-చోటఁగాని నాకు ఏమియులేదు. నాకు దోషము లేదు. నాకు లింగము-అనఁగా గ్రహించుటకు వీలయిన సూచకము ఏమియు లేదు. నాకు మనస్సుగాని నేత్రముగాని శ్రోత్రముగాని జిహ్వగాని ముక్కు-గాని కరము-అనఁగా చేతులుగాని లేవు. కరము కర్మేంద్రియము లన్నింటికి ఉపలక్షణము. ౮-౧౦.

న మే జాగ్ర న్న మే స్వప్నం న మే కారణ మప్యపి,
న మే తురీయ మితి యః స జీవన్ముక్త ఉచ్యతే. ౧౧

ఇదం సర్వం నమే కించి దయం సర్వం నమే క్వచిత్,
నమే కాలో నమే దేశో నమే వస్తు నమే మతిః. ౧౫
నమే స్నానం నమే సంధ్యా నమే దైవం నమే స్థలమ్,
నమే తీర్థం నమే సేవా నమే జ్ఞానం నమే పదమ్. ౧౬
నమే బంధం నమే జన్మ నమే వాక్యం నమే రవిః,
నమే పుణ్యం నమే పాపం నమే కార్యం నమే శుభమ్.
నమే జీవ ఇతిస్వాత్మా నమే కించి జ్జగత్త్రయమ్,
నమే మోక్షో నమే ద్వైతం నమే వేదో నమే విధిః. ౧౮
నమేఽంతికం నమే దూరం నమే బోధో నమే రహః,
నమే గురు ర్న మే శిష్యో నమే హీనో నచాధికః. ౧౯
నమే బ్రహ్మా నమే విష్ణు నమే రుద్రో న చంద్రమాః,
నమే పృథ్వీ నమే తోయం నమే వాయు ర్న మే వియత్.
నమే వహ్ని ర్న మే గోత్రం నమే లక్ష్యం నమే భవః,
నమే ధ్యాతా నమే ధ్యేయం నమే ధ్యానం నమే మనుః.
నమే శీతం నమే చోష్ణం నమే తృష్ణా నమే క్షుధా,
నమే మిత్రం నమే శత్రు ర్న మే మోహో నమే జయః.
నమే పూర్వం నమే పశ్చా న్న మే చోర్ధ్వం నమే దిశః,
నమే వక్తవ్య మల్పం వా నమే శ్రోతవ్య మణ్వపి. ౨౦
నమే మంతవ్య మీషద్వా నమే ధ్యాతవ్య మణ్వపి,
నమే భోక్తవ్య మీషద్వా నమే స్మర్తవ్య మణ్వపి. ౨౧

తా. నేను దేహత్రయముకంటె విలక్షణుండను ఏవిధముగా నగు చున్నాఁడనో ఆదేవిధముగా జాగ్రత్స్వప్నసుషుప్తి తురీయములను అవస్థా చతుష్టయముకూడ నాకు లేదని ఎవ్వఁడెఱుంగుచున్నాఁడో వాఁడు జీవన్ము

త్తుఁడని చెప్పఁబడుచున్నాఁడు. ౧౧. ప్రత్యక్షముగను పరోక్షముగను ఉన్నది ఏదియు నాకు సంబంధించినది కాదు. నాకు కాలముగాని, దేశముగాని, వస్తువుగాని, బుద్ధిగాని, స్నానముగాని, సంధ్యగాని, దైవముగాని, స్థలముగాని, తీర్థముగాని, సేవగాని, జ్ఞానముగాని, స్థానముగాని లేదు. ౧౨-౧౩. నాకు బంధముగాని, జన్మముగాని, వాక్యముగాని, సూర్యుఁడుగాని, పుణ్యముగాని, పాపముగాని, కార్యముగాని, జీవుఁడుగాని, ఆత్మగాని, జగత్త్రయముగాని, మోక్షముగాని, ద్వైతముగాని, వేదముగాని, విధిగాని, సమీపముగాని, దూరముగాని, బోధగాని, రహస్యముగాని లేదు. నాకు గురువుగాని, శిష్యుఁడుగాని, హీనుఁడుగాని, అధికుఁడుగాని లేదు. నాకు బ్రహ్మగాని, విష్ణువుగాని, రుద్రుఁడుగాని, చంద్రుఁడుగాని లేదు. నాకు భూమిగాని, జలముగాని, అగ్నిగాని, వాయువుగాని, ఆకాశముగాని లేదు. నాకు గోత్రముగాని, లక్ష్యముగాని, భవము—అనఁగా సంసారముగాని లేదు. నాకు ధ్యానించువాఁడుగాని, ధ్యానించదగినదిగాని, ధ్యానముగాని, మంత్రముగాని లేదు. నాకు శీతముగాని, ఉష్ణముగాని, తృష్ణగాని, ఆకలిగాని, మిత్రముగాని, శత్రుఁడుగాని, మోహముగాని, జయముగాని లేదు. నాకు పూర్వము, పశ్చిమము, దక్షిణము, ఉత్తరము అను దిక్కులులేవు. నాకు చెప్పఁదగినదిగాని, వినఁదగినదికాని, తలంచదగినదిగాని, ధ్యానించఁదగినదిగాని, అనుభవించఁదగినదిగాని, స్మరించఁదగినదిగాని అణుమాత్రమైనను లేదు. ౧౪-౨౧.

న మే భోగో న మే రోగో న మే యోగో న మే లయః,
న మే మార్గ్యం న మే శాంతం న మే బంధం న మే ప్రియమ్.
న మే మోదః ప్రమోదోవా న మే స్థూలం న మే కృతమ్,
న మే దీర్ఘం న మే హ్రస్వం న మే వృద్ధి ర్న మే క్షయమ్.
అధ్యారోపాపవాదోవా న మే చైకం న మే బహు,

నమే ఆంధ్యం నమే మాంద్యం నమే పట్వేద మణ్వపి. ౨౭
నమే మాంసం నమే రక్తం నమే మేదో నమే హ్యసృక్,
నమే మజ్జా నమేఽస్థిర్వా నమే త్వగ్ధాతుసప్తకమ్. ౨౮
నమే శుక్లం నమే రక్తం నమే నీలం నమే పృథక్,
నమే తాపో నమే లోభో ముఖ్యం గౌణం నమే క్వచిత్.
నమే భ్రాంతి ర్నమే స్థైర్యం నమే గుహ్యం నమే కులమ్,
నమే త్యాజ్యం నమే గ్రాహ్యం నమే హాస్యం న మే నయః.
నమే వ్రతం నమే గ్లానిః నమే శోష్యం నమే సుఖమ్,
నమే జ్ఞాతా నమే జ్ఞానం నమే జ్ఞేయం నమే స్వయమ్.
నమే తుభ్యం నమే మహ్యం నమే త్వంచ నమే త్వహమ్,
నమే జరా నమే బాల్యం నమే యౌవన మణ్వపి. ౨౯
అహంబ్రహ్మాస్మ్యహం బ్రహ్మాస్మ్యహం బ్రహ్మేతి నిశ్చయః,
చిదహం చిదహం చేతి స జీవన్ముక్త ఉచ్యతే. ౩౦
బ్రహ్మైవాహం చిదేవాహం పరోవాఽహం న సంశయః,
స్వయమేవ స్వయం హంసః స్వయమేవ స్వయం స్థితః. ౩౧
స్వయమేవ స్వయం పశ్యేత్ స్వాత్మరాజ్యే సుఖే వసేత్,
స్వాత్మానందం స్వయంభోక్ష్యే త్స జీవన్ముక్త ఉచ్యతే. ౩౨
స్వయమేవైకవీరోఽగ్రే స్వయమేవ ప్రభుఃస్మృతః,
స్వస్వరూపే స్వయం స్వప్స్యే స జీవన్ముక్త ఉచ్యతే. ౩౩

తా. నాకు భోగముగాని రోగముగాని యోగముగాని లయముగాని మూర్ఖత్వముగాని శాంతముగాని బంధముగాని ప్రియముగాని లేదు. ౨౨. నాకు మోదముగాని ప్రమోదముగాని స్థూలముగాని కృశత్వము (చిక్కిపోవుట) గాని పొడవుగాని పొట్టిగాని వృద్ధిగాని క్షయముగాని లేదు. ౨౩.

నాకు అధ్యారోపముగాని (స్రోత్రదానిని ఆరోపించుట) అపవాదముగాని లేదు. నాకు ఒకటిగాని అనేకముగాని లేదు. మఱియు గ్రుడ్డితనముగాని మాంద్యముగాని సామర్థ్యముగాని లేదు. ౨౪. నాకు మాంసము, రక్తము, క్రొవ్వు, అస్థిక్క, మజ్జ, ఎముకలు, చర్మము అను ధాతుసప్తకము లేదు. తెలుపు నలుపు ఎఱుపు అను రంగులు లేవు. మఱియు తపస్సుగాని, లోభముగాని, ముఖ్యముగాని, గౌణముగాని లేదు. ౨౫-౨౬. భ్రాంతిగాని స్థైర్యముగాని, . రహస్యముగాని కులముగాని నాకు లేదు. నాకు వదలదగినదిగాని గ్రహించదగినదిగాని హాస్యముగాని నీతిగాని లేదు. నాకు వ్రతముగాని శ్రమగాని శోష్యముగాని సుఖముగాని లేదు. మఱియు జ్ఞాతగాని జ్ఞేయముగాని, జ్ఞానముగాని స్వయముగ ఏమియు లేదు. నాకు నీకు అనిగాని, నాకు అనిగాని, నీవుగాని నేననిగాని ఏమియు లేదు. మఱియు బాల్యమనిగాని యౌవనమనిగాని వృద్ధత్వమనిగాని ఏమియు లేదు. (అహం బ్రహ్మాస్మి =) నేను బ్రహ్మమునగుచున్నాను. (అహం బ్రహ్మ అస్మి = నేను బ్రహ్మము నగుచున్నాను. (అహం బ్రహ్మ=) నేను బ్రహ్మము. ఇది ముమ్మాటికి నిశ్చయము. నేను చిత్స్వరూపుఁడను, నేను చిత్స్వరూపుఁడను. ఇట్లని సర్వదా స్మరించుచుండు వాఁడు-జీవన్ముక్తుఁడని చెప్పఁబడును. ౨౭-౩౦. నేను బ్రహ్మము. నేను చిత్స్వరూపుఁడను, నేను పరుఁడను - అనఁగా బ్రహ్మస్వరూపుఁడను, ఈవిషయమయి సంశయములేదు. నేను స్వయముగ హంసస్వరూపుఁడనై ఉన్నాఁడను, నేనే స్వయముగా నున్నాఁడను. నేనే స్వయముగ నన్ను ...ంచుచున్నాఁడను. ఆత్మసామ్రాజ్యమునందు సుఖముగా నివసించుచున్నాఁడను. ఆత్మానందమును నేను స్వయముగ అనుభవించుచున్నాఁడను. అని తలంచువాఁడు జీవన్ముక్తుఁడని చెప్పఁబడును. ౩౧-౩౨. "చిదాత్మాఽహం పరాత్మాఽహం" మున్నగు మంత్రము మొదలుకొని-"సజీవన్ముక్తఉచ్యతే" అను ౩౨వ మంత్రము దనుక చెప్పఁబడిన గ్రంథమునందు జీవన్ముక్తలక్షణము చెప్పఁబడినది. ముందుగూడ నేను స్వయముగ ఏకవీరుఁడనే.

స్వయముగ నేనే ప్రభువును, నాస్వస్వరూపమునందే నేను ఉంటున్నాఁడను, ఈవిధముగ తలంచువాఁడు జీవన్ముక్తుఁడని చెప్పఁబడుచున్నాఁడు. 33.

## విదేహముక్తి - నిష్ప్రతియోగికబ్రహ్మమాత్రావస్థానము.

అవ. స్వాతిరిక్తమయిన - అనఁగా తనకంటె వేఱయిన అవిద్య, తత్కార్యజాతమగు ప్రపంచమును అపహ్నవము చేయుటచేత సిద్ధమయిన సిద్ధమగుచున్న బ్రహ్మము. నిష్ప్రతియోగికమయినది నేనని తన్మాత్రముగ నుండుటయే విదేహముక్తి. ఆవిషయ మిట వివరింపఁబడుచున్నది:—

బ్రహ్మభూతః ప్రశాంతాత్మా బ్రహ్మానందమయ స్సుఖీ,
స్వచ్ఛరూపో మహామౌనీ వైదేహీ ముక్త ఏవసః. 34
సర్వాత్మా సమరూపాత్మా శుద్ధాత్మా త్వహ ముత్థితః,
ఏకవర్జిత ఏకాత్మా సర్వాత్మా స్వాత్మమాత్రకః. 35
అజాత్మాచామృతాత్మాఽహం స్వయమాత్మాఽహమవ్యయః,
లక్ష్యాత్మా లలితాత్మాఽహం తూష్ణీమాత్మస్వభావవాక్.
ఆనందాత్మా ప్రియోహ్యాత్మా మోక్షాత్మా బంధవర్జితః,
బ్రహ్మైవాహం చిదేవాహ మేవం వాఽపి న చింత్యతే. 36
చిన్మాత్రేణైవ యస్తిష్ఠే ద్వైదేహీముక్త ఏవసః,
నిశ్చయం చ పరిత్యజ్య అహం బ్రహ్మేతి నిశ్చయమ్. 37
ఆనందభరితస్వాంతో వైదేహీముక్త ఏవసః,
సర్వమస్తీతి నాస్తీతి నిశ్చయం త్యాజ్య తిష్ఠతి. 38
అహం బ్రహ్మాస్మి నాస్మీతి సచ్చిదానంద మాత్రకః,

కించి త్క్వచిత్కదాచిచ్చ ఆత్మానం న స్పృశత్యసౌ. ౪౦
తూష్ణీమేవం స్థితస్తూష్ణీం తూష్ణీం సత్యం న కించన,
పరమాత్మా గుణాతీతః సర్వాత్మా భూతభావనః. ౪౧
కాలభేదం వస్తుభేదం దేశభేదం స్వభేదకమ్,
కించిద్భేదం న తస్యాస్తి కించిద్వాఽపి న విద్యతే. ౪౨
అహం త్వం తదిదం సోఽయం కాలాత్మా కాలహీనకః,
శూన్యాత్మా సూక్ష్మరూపాత్మా విశ్వాత్మా విశ్వహీనకః. ౪౩
దేవాత్మా దేవహీనాత్మా మేయాత్మా మేయవర్జితః,
సర్వత్ర జడహీనాత్మా సర్వేషా మంతరాత్మకః. ౪౪
సర్వసంకల్పహీనాత్మా చిన్మాత్రోఽస్మీతి సర్వదా,
కేవలః పరమాత్మాఽహం కేవలో జ్ఞానవిగ్రహః. ౪౫
సత్తామాత్ర స్వరూపాత్మా నాన్యత్కించి జ్జగద్భయమ్,
జీవేశ్వరేతి వాక్యేతి వేదశాస్త్రాణ్యహం త్వితి. ౪౬
ఇదం చైతన్య మేవేతి అహం చైతన్య మిత్యపి,
ఇతి నిశ్చయ శూన్యోయో వైదేహీ ముక్త ఏవసః. ౪౭

తా. బ్రహ్మమాత్రుఁడుగ నుండుటచేతను బ్రహ్మభూతుఁడుగను, దేహత్రయాభిమానము శాంతించుటచేత ప్రశాంతాత్ముఁడుగను, ఆనందస్వరూపుఁడగుటచేత బ్రహ్మానందమయుఁడుగను - అనఁగా రెండవది లేని భూమానందమాత్రుఁడని భావము. పూర్ణబోధస్వరూపుఁడగుటచేత స్వచ్ఛరూపుఁడుగను, స్వమాత్రుఁడుగ తూష్ణీంభావమును వహించియుండుటచేత మహామౌనిగను ఉండువాఁడు విదేహముక్తుఁడు అని ఎఱుఁగవలయును. మూలమునందు 'వైదేహీముక్తఏవసః' అని చెప్పఁబడియుండుటచేత ఆపదములలో ముఖ్యములయిన, 'వైదేహీముక్తః' అను రెండుపదములయొక్క వివరము చెప్పఁ

బడుచున్నది:—దేహత్రయము-ఆదేహత్రయముచేత ఉపలక్షితమయిన అవిద్యాపదకార్యరూపమయిన ప్రపంచము దేహమని గ్రహించవలయును. ఈదేహమునందు నాది అనియు నాసంబంధమనియు చెప్పఁబడునట్టి ఆత్మ ఆత్మీయాభిమానము మూలభూతముగనుంటున్నది. 'విగతాశ్చతే దేహాశ్చ విదేహాః.' ఇట్టి దేహములువిగతములు - అనఁగా నశించినవి విదేహాలు, విదేహములే దేహములు, ఇట్టిదేహములు గలవాఁడు వైదేహి. ఇట్టి వైదేహి యగు ముక్తుఁడు వైదేహీముక్తుఁడు.

స్వాతిరిక్తమయినది ఏమియులేదని ఆభాసముగ తోఁచుచున్నదానిని ఎవ్వఁడు నిరసించుచున్నాఁడో వాఁడు విదేహముక్తుఁడను విషయమును స్మృతిప్రమాణముచేత తెలుపుచున్నారము:—

శ్లో. "యస్మిన్ వ్యష్టిసమష్ట్యాఖ్య స్థూలదేహాదివాసనాః,
విరూపవిలయం యాతి స విదేహీ మహామునిః.
సర్వావస్థావ సంసిద్ధ బ్రహ్మమాత్రం స ఏవ హి,
అకల్ప విద్వరిష్ఠోఽయమితి సర్వత్రగీయతే."

ఈ శ్రుతియందు ముందుముందు వచ్చెడి "వైదేహీముక్త ఏవసః" అను స్థలములందంతట యీ యర్థమునే గ్రహించవలయును. 38. మఱియు సర్వాత్ముఁడును, సమరూపాత్మకుఁడును, శుద్ధాత్ముఁడును నేను అగుచున్నాఁడను. ఏకత్వముచేత వర్జింపఁబడిన ఏకాత్ముఁడను, సర్వాత్ముఁడను, స్వాత్మమాత్రకుఁడను అగుచున్నాఁడను. 39. మఱియు అజాత్ముఁడను, అమృతాత్ముడను అగుచున్నాఁడను. ఆత్మస్వరూపుఁడనగు నేను అవ్యయుఁడను నాశరహితుఁడను అగుచున్నాఁడను. స్వావశేషముగ చూడఁబడుచుండుటచేత లక్ష్యాత్ముఁడ నగుచున్నాఁడను. కేవల నిర్విశేషుఁడనగుటవలన లలితాత్ముఁడనగుచున్నాఁడను, మహామౌనఫలరూపమగుటవలన "తూష్ణీం ఆత్మస్వభావము" గలవాఁడను అగుచున్నాఁడను. ఆనందాత్ముఁడననిగాని, ప్రియుఁడననిగాని,

ఆత్మభూతుఁడననిగాని, మోక్షాత్ముఁడననిగాని, బంధవర్జితుఁడననిగాని బ్రహ్మమే నేననిగాని, చైతన్యరూపుఁడను నేననిగాని తలంపక చైతన్యమాత్రముగ నెవ్వఁడుండునో వాఁడువిదేహముక్తుఁడు. నేను దేహముగాదు, ఆనందరూపుఁడను, అనువృత్తికూడ లేనివాఁడు విదేహముక్తుఁడు. వృత్తిస్ఫురణము మున్నగునవి ఉన్నయెడల విదేహముక్తుఁడు కాఁజాలఁడు. ౩౭. స్వాతిరిక్తముగ నొక్కఁటి గలదా? లేదా యనుసంశయమే లేక సర్వకాలములందు 'అహం బ్రహ్మాస్మి' యను ఆనందముతో నిండిన చిత్తముతో నుండువాఁడు విదేహముక్తుఁడు. ఇతనికి ఆత్మకంటె భిన్నముగ ఉన్నదా లేదా అను సంశయమే లేదు. ఆ భావమే లేక సుఖముగ నుండును. ౩౮-౪౦. సచ్చిదానంద మాత్రస్వరూపుఁడయి యుండునట్టివాఁడు, నేను బ్రహ్మము నగుచున్నాఁడననిగాని, నేను ప్రపంచస్వరూపుఁడను కాననిగాని కొంచెమయినను ఒక్కచోటనుగాని ఒకప్పుడయినను గాని ఆత్మనుతగలఁడు—అనఁగా తలంచఁడు. ఇచ్చట అభిప్రాయము స్పష్టముగ తెలియుటలేదు కావున వివరించుచున్నాఁడను—పామరులయిన వారు దేనినిగాంచి పరవశులయి వ్యామోహమును చెందుచున్నారో అట్టి ప్రపంచమునందు జ్ఞాని లేక విజ్ఞాని యగువాఁడు సంగము లేక ఉదాసీనుఁడగుటచేత ప్రత్యగభిన్న బ్రహ్మగోచరమయిన అఖండాకార వృత్తిచేత పరవశుఁడయినవాఁడయి తూష్ణీంభావము కలిగియుండును. ఇట్టి స్థితికి వచ్చిన యోగి అఖండాకార వృత్తినికూడ సహించనివాఁడయి సమ్యక్ జ్ఞానియై నిర్వికల్ప సమాధి పరవశుఁడయి కొంతకాలము తూష్ణీంభావములో నుండును. అదేవిధముగ 'తూష్ణీం సత్యం న కించన' అను దానియొక్క భావ మేమనఁగా—సరూపవిలయ సిద్ధమయిన నిర్వికల్ప సమాధినుండి ఒకానొకప్పుడుకూడ బహిర్ముఖమును పొందుటనుకూడ సహించని తత్త్వజ్ఞాని సుషుమ్నానాడ్యంతర్గతమయిన కైవల్యనాడిచేత ప్రకాశించుచున్న చిదాకాశమునందు తనయొక్క లోపల వెలుపల నుండునటుల భావించునట్టియు అవిద్యాతత్కార్య వికల్పజాతముల నిషేధించఁగా మిగులునట్టియు నిష్ప్రతి-

రూగిక, నిర్వికల్ప బ్రహ్మమాత్రముగ తూష్ణీం స్వభావముగ శేషించియుండు టయే ఇచట సత్యమయిన సన్మాత్రావస్థాన రూపమయిన విదేహకైవల్యము. అచట స్వాతిరిక్తముగ ఏమయిన ఉన్నదా లేదా యను భ్రమయే లేదు. బ్రహ్మ వ్యతిరిక్తముగనేమియు లేదు. ఇందులకు శ్రుతిప్రమాణముకూడ గలదు.—"మద్వ్యతిరిక్తమణుమాత్రం న విద్యతే సన్మాత్ర మసదన్యత్." ౪౧. పరమాత్మ గుణాతీతుఁడు - అనఁగా గుణత్రయములకులోఁబడనివాఁడు. మఱియు సర్వాత్ముఁడు, భూతభావనుఁడు, ఆత్మకు కాలభేదముగాని, దేశ భేదముగాని, వస్తుభేదముగాని స్వగతభేదముగాని లేదు. అతనికి కొంచెమయి నను భేదములేదు. మఱి ఏమియును అతనికిలేదు. ఆత్మకు నేనని నీవని ఇది యని లేదు. అతఁడు కాలస్వరూపుఁడు, కాలవిహీనుఁడు, శూన్యాత్ముఁడు, సూక్ష్మరూపాత్మకుఁడు, విశ్వాత్ముఁడు, విశ్వవిహీనుఁడు అగుచున్నాఁడు. మఱియు దేవస్వరూపుఁడు, దేవహీనాత్ముఁడు, మేయాత్ముఁడు - అనఁగా కొలవదగిన దేహముగలవాఁడు. మఱియు మేయ విరహితుఁడు. ఇంత యని కొలుచుటకు శక్యముకానివాఁడు. అంతటచైతన్యరూపుఁడయిన వాఁడు. అందఱకు అంతరాత్మభూతుఁడు అగుచున్నాఁడు. ౪౨-౪౪. నేను సర్వసంకల్పవిహీనుఁడను, సర్వదా చిన్మాత్రుఁడను, కేవలము పరమాత్మ స్వరూపుఁడను, జ్ఞానమే స్వరూపముగగలవాఁడను, సత్తామాత్ర స్వరూపుఁ డను, నాకంటె భిన్నముగ నేమియు లేదనుట నిశ్చయము కావున జగత్తను నది ఒక్కటి ఉన్నదనిగాని దానివలన నాకు భయము కలుగుననిగాని సంశయమే లేదు. జీవేశ్వరులనిగాని వాక్కనిగాని వేదశాస్త్రములనిగాని, ఇది చైతన్యమనిగాని నేను చైతన్యరూపుఁడననిగాని ఇట్టితలంపే లేనివాఁడు విదేహముక్తుఁడు. ౪౫-౪౭.

చైతన్యమాత్ర సంసిద్ధ స్స్వాత్మారామ స్సుఖాసనః,
అపరిచ్ఛిన్న రూపాత్మా అణుస్థూలాదివర్జితః. ౪౮

తుర్యతుర్యః పరానందో వైదేహీముక్త ఏవ సః,
నామరూప విహీనాత్మా పరసంవిత్సుఖాత్మకః. ౪౯
తురీయాతీతరూపాత్మా శుభాశుభవివర్జితః,
యోగాత్మా యోగయుక్తాత్మా బంధముక్తి వివర్జితః. ౫౦
గుణాగుణ విహీనాత్మా దేశకాలాదివర్జితః,
సాక్ష్యసాక్షిత్వహీనాత్మా కించిత్కించి న్నకించన. ౫౧
యస్య ప్రపంచమానం న బ్రహ్మాకార మపీహ న,
స్వస్వరూపే స్వయంజ్యోతిః స్వస్వరూపే స్వయంరతిః. ౫౨
వాచామగోచరానందో వాఙ్మనోఽగోచర స్స్వయమ్,
అతీతాతీతభావో యో వైదేహీ ముక్త ఏవసః. ౫౩
చిత్తవృత్తే రతీతో య శ్చిత్తవృత్త్య వభాసకః,
సర్వవృత్తి విహీనాత్మా వైదేహీ ముక్త ఏవసః. ౫౪
తస్మిన్కాలే విదేహీతి దేహస్మరణవర్జితః,
ఈషన్మాత్రం స్మృతంచేద్య స్తదా సర్వసమన్వితః. ౫౫
పరైరదృష్టబాహ్యాత్మా పరమానందచిద్ఘనః,
పరైరదృష్టబాహ్యాత్మా సర్వవేదాంత గోచరః. ౫౬
బ్రహ్మామృతరసాస్వాదో బ్రహ్మామృత రసాయనః,
బ్రహ్మామృతరసాసక్తో బ్రహ్మామృతరసస్స్వయమ్. ౫౭
బ్రహ్మామృతరసే మగ్నో బ్రహ్మానంద శివార్చనః,
బ్రహ్మామృతరసే తృప్తో బ్రహ్మానందాను భావకః. ౫౮
బ్రహ్మానందశివానందో బ్రహ్మానందరసప్రభః,
బ్రహ్మానందపరంజ్యోతిః బ్రహ్మానందనిరంతరః. ౫౯
బ్రహ్మానందరసాన్నాదో బ్రహ్మానందకుటుంబకః,

బ్రహ్మానందరసాస్వాదో బ్రహ్మానందైకచిద్ఘనః. ౬౦
బ్రహ్మానందరసోద్వాహో బ్రహ్మానందరసంభరః,
బ్రహ్మానందజనైర్యుక్తో బ్రహ్మానందాత్మని స్థితః. ౬౧
ఆత్మరూప మిదం సర్వ మాత్మనోఽన్య న్న కించన,
సర్వమాత్మాఽహ మాత్మాఽస్మి పరమాత్మా పరాత్మకః. ౬౨
నిత్యానందస్వరూపాత్మా వై దేహీముక్త ఏవసః,

తా. చైతన్యమాత్ర సంసిద్ధమయిన ఆత్మారాముఁడును - ఆత్మారాముఁడనఁగా ఆత్మస్వరూపమునందే క్రీడించువాఁడు, సుఖముగా నుండువాఁడును, అపరిచ్ఛిన్నరూపము గలవాఁడును, అణువు, స్థూలము మున్నగు పరిమాణము గలవాఁడును తుర్యతుర్యుఁడును, పరానందుఁడును అగువాఁడు విదేహముక్తుఁడని భావము. ౬౦. నామరూపవిరహితుఁడును, శ్రేష్ఠమయిన జ్ఞానసుఖస్వరూపుఁడును, తురీయాతీతరూపుఁడును, శుభాశుభములచేత వర్జింపఁబడినవాఁడును, యోగము స్వభావముగ గలవాఁడును, యోగయుక్తాత్మకుఁడును, బంధమోక్షవివర్జితుఁడును, గుణాగుణవిహీనుఁడును—అనఁగా సగుణనిర్గుణములుఁ లేనివాఁడును, దేశకాలవిరహితుఁడును, సాక్షిత్వముగాని సాక్షివిహీనత్వముగాని లేనివాఁడును, కించిత్త్వము కొంచెమయిన లేనివాఁడును, ఎవనికి ప్రపంచభానముగాని బ్రహ్మాకారముగాని లేదో, ఎవ్వఁడు స్వస్వరూపమునందే స్వయముగా ప్రకాశించుచుండునో, ఎవ్వఁడు స్వస్వరూపమునందే స్వయముగా రమించుచుండునో, ఎవ్వఁడు వాక్కులకు గోచరముకాని ఆనందము కలిగియుండునో, ఎవ్వఁడు స్వయముగ వాక్కుమనస్సులకు గోచరముకాని స్థితియందుండునో, ఎవ్వఁడు తురీయాతీతభావము గలవాఁడో అట్టివాఁడు విదేహముక్తుఁడని ఎఱుంగవలయును. ౬౧-౬౩. ఎవ్వఁడు చిత్తవృత్తిని అతిక్రమించినవాఁడయి చిత్తవృత్తులను ప్రకాశింపఁజేయుచుండునో, ఎవ్వఁడు సర్వవృత్తి విహీనుఁడయి యుండునో వాఁడు విదేహ

ముక్తుఁడు. ౫౮. విదేహుఁడను అని తలంచినవెంటనే దేహస్మరణములేనివాఁడును, దేహమున్నటుల కొంచెముగ తలంపఁబడినవెంటనే సర్వేంద్రియస్ఫురణగలవాఁడును, ఇతరులచేత చూడఁబడని బాహ్యరూపముగలవాఁడును, పరమానందచైతన్యఘనుఁడును, పరులచేత చూడఁబడని బాహ్యరూపము గలవాఁడయినను సర్వవేదాంతగోచరుఁడును, బ్రహ్మామృతరసము నాస్వాదించువాఁడును, బ్రహ్మామృతరసాయనుఁడును, (రసాయనుఁ డనఁగా రసమునకు స్థానభూతుఁడు.) బ్రహ్మామృతరసాసక్తుఁడును, స్వయముగ బ్రహ్మామృతరసుఁడును, బ్రహ్మామృతరసమునందు మగ్నుఁడయినవాఁడును బ్రహ్మానందస్వరూపుఁడగు పరమశివుని అర్చించువాఁడును, బ్రహ్మామృతరసమునాస్వాదించి తృప్తిగలవాఁడును, బ్రహ్మానందానుభవముగలవాఁడును, బ్రహ్మానందశివానందుఁడును, బ్రహ్మానందరసప్రభుఁడును, బ్రహ్మానందపరంజ్యోతిస్స్వరూపుఁడును, బ్రహ్మానందముచేత అంతటపరిపూర్ణుఁడును, బ్రహ్మానందరసము అన్నమును సేవించువాఁడును, బ్రహ్మానందమే కుటుంబముగగలవాఁడును, బ్రహ్మానందరసము నధిష్ఠించినవాఁడును, బ్రహ్మానందైకచిద్ఘనుఁడును, బ్రహ్మానందరసమును సహించువాఁడును, బ్రహ్మానందరసమును భరించువాఁడును, బ్రహ్మానందరసానుభవముగల బ్రహ్మవేత్తలతోడనే కలసియుండువాఁడును, బ్రహ్మానందాత్మయందుండువాఁడును, ఇవియంతయు ఆత్మయొక్క స్వరూపమే. ఆత్మకు వేఱయినదికొంచెమైనను లేదు. అంతయు ఆత్మస్వరూపమే. నేనే ఆత్మస్వరూపము. నేనే పరమాత్మ. నేనే పరాత్మకుఁడను. నిత్యానంద స్వరూపాత్మకుఁడను, నేను అని తలంచువాఁడు విదేహముక్తుఁడు. ౫౯-౬౭.

పూర్ణరూపో మహానాత్మా ప్రీతాత్మా శాశ్వతాత్మకః,
సర్వాంతర్యామిరూపాత్మా నిర్మలాత్మా నిరాత్మకః. ౬౮
నిర్వికార స్వరూపాత్మా శుద్ధాత్మా శాంతరూపకః,

శాంతాశాంత స్వరూపాత్మా నైకాత్మత్వ వివర్జితః, ౬౫
జీవాత్మా పరమాత్మేతి చింతా సర్వస్వవర్జితః,
ముక్తాముక్త స్వరూపాత్మా ముక్తాముక్త వివర్జితః. ౬౬
బంధమోక్ష స్వరూపాత్మా బంధమోక్షవివర్జితః,
ద్వైతాద్వైత స్వరూపాత్మా సర్వాసర్వవివర్జితః. ౬౭
సర్వాసర్వస్వరూపాత్మా సర్వా సర్వవివర్జితః,
మోదప్రమోద రూపాత్మా మోదాది వినివర్జితః. ౬౮
సర్వసంకల్ప హీనాత్మా వైదేహీ ముక్త ఏవసః, ౬౯

తా. పూర్ణస్వరూపుఁడును, మహాత్ముఁడు, నిత్యసంతృప్తుఁడు, శాశ్వతాత్మకుఁడు, సర్వాంతర్యామిరూపముననుండువాఁడు, నిర్మలాత్మకుఁడు, నిరాత్మకుఁడు, నిర్వికార స్వరూపుఁడు, శుద్ధాత్ముఁడు, శాంతస్వరూపుఁడు, శాంతాశాంతస్వరూపుఁడు, అనేకాత్మకత్వ వివర్జితుఁడు, జీవాత్మకుఁడనా? లేక పరమాత్మస్వరూపుఁడనా? అను ఆలోచనయే లేనివాఁడును, ముక్తుఁడనా? లేక బద్ధుఁడనా? అను చింతయే లేనివాఁడును, ముక్తాముక్త వివర్జితుఁడును, వాస్తవముగ బంధమోక్షములు లేనివాఁడయినప్పటికిన్ని బంధమోక్షములు స్వరూపముగఁ గలవాఁడును, ద్వైత అద్వైత స్వరూపములుగలవాఁడును, సర్వాసర్వవివర్జితుఁడును— అనఁగా సాపేక్షములయిన బంధమోక్ష ద్వైతాదికములు లేనివాఁడనుట. మోదసుఖదుఃఖాది విరహితుఁడయినప్పటికిన్ని మోదప్రమోదస్వరూపుఁడును, సర్వసంకల్పవిహీనుఁడు అయినట్టివాఁడు విదేహముక్తుఁడని భావము. పూర్ణరూప, నిర్మలాత్మ, శుద్ధాత్మ మున్నగుపదములు నిర్విశేషబ్రహ్మమునుగూర్చి బోధింపఁబడుచుండును. వీనికన్నిటికి ప్రతిపదార్థమును వ్రాయుట గ్రంథవిస్తరభీతిచేత వదలడమయినది. ఇట్లే 'ముక్తాముక్త స్వరూపాత్మా' మున్నగు తావులందు శాస్త్రదృష్టిచేత ముక్తుఁడనియు, అజ్ఞదృష్టిచేత అముక్తుఁడు అనఁగా బద్ధుఁడనియు గ్రహించుట యుక్తము. ౬౪-౬౯.

నిష్కలాత్మా నిర్మలాత్మా బుద్ధాత్మా పురుషాత్మకః,
ఆనందాదివిహీనాత్మా అమృతాత్మా ఽమృతాత్మకః. ౨౦
కాలత్రయ స్వరూపాత్మా కాలత్రయ వివర్జితః,
అఖిలాత్మా హ్యమేయాత్మా మానాత్మా మానవర్జితః.
నిత్యప్రత్యక్షరూపాత్మా నిత్యప్రత్యక్షనిర్ణితః. ౨౧
అన్యహీనస్వభావాత్మా అన్యహీనస్వయంప్రభః,
విద్యాఽవిద్యాదిమేయాత్మా విద్యాఽవిద్యాదివర్జితః. ౨౨
నిత్యానిత్య విహీనాత్మా ఇహాముత్రవివర్జితః,
శమాదిషట్కశూన్యాత్మా ముముక్షుత్వాదివర్జితః. ౨౩
స్థూలదేహవిహీనాత్మా సూక్ష్మదేహవివర్జితః,
కారణాదివిహీనాత్మా తురీయాదివివర్జితః. ౨౪
అన్నకోశవిహీనాత్మా ప్రాణకోశవివర్జితః,
మనఃకోశవిహీనాత్మా విజ్ఞానాదివివర్జితః. ౨౫
ఆనందకోశహీనాత్మా పంచకోశవివర్జితః,
నిర్వికల్పస్వరూపాత్మా సవికల్పవివర్జితః. ౨౬
దృశ్యానువిద్ధహీనాత్మా శబ్దవిద్ధవివర్జితః,
సదా సమాధిశూన్యాత్మా ఆదిమధ్యాంత వర్జితః. ౨౭
ప్రజ్ఞానవాక్యహీనాత్మా అహంబ్రహ్మాస్మివర్జితః,
తత్త్వమస్యాదిహీనాత్మా అయమాత్మేత్యభావకః. ౨౮
ఓంకారవాచ్యహీనాత్మా సర్వవాచ్యవివర్జితః,
అవస్థాత్రయహీనాత్మా అక్షరాత్మా చిదాత్మకః. ౨౯
ఆత్మజ్ఞేయాది హీనాత్మా యత్కించిదిదమాత్మకః,
భానాభాన విహీనాత్మా నైవదేహీ ముక్త ఏవ సః. ౩౦

తా. నిష్కళాత్మకుఁడు, నిర్మలాత్మకుఁడు, బుద్ధాత్ముఁడు, పురుషాత్మకుఁడు, ఆనందాదివిహీనుఁడు, అమృతాత్ముఁడు, అమృతాత్మకుఁడు, కాలత్రయ స్వరూపుఁడయినను కాలత్రయ వివర్జితుఁడును, అఖిలాత్మకుఁడును, ఇంతయని నిర్ణయింప శక్యముకానివాఁడును, మానాత్ముఁడు-అనఁగా ప్రమాణస్వరూపుఁడును, మానవర్జితుఁడును, నిత్య ప్రత్యక్షస్వరూపుఁడును, నిత్య ప్రత్యక్ష నిర్ణీతుఁడును-అనఁగా స్వాజ్ఞులచేత (ఆత్మస్వరూపమిట్టిదని ఎఱుంగనివారలచేత) స్వస్వదృష్ట్యనురోధముగ నిర్ణయింపఁబడువాఁడును, అన్యహీనస్వభావాత్ముఁడును - అనఁగా తనకంటె వేఱయినది లేకపోవుటయే స్వభావముగ కలవాఁడును, అన్యహీన స్వయంప్రభుఁడును (తనకంటె భిన్నమయినది లేకపోవుటచేత స్వయముగ ప్రకాశించువాఁడును,) విద్య, అవిద్యలను వానిచేత విరహితుఁడయినను విద్యచేత ఒక్కవిధముగను, అవిద్యచేత ఒక్కవిధముగను నిర్ణయింపఁ బడుచుండువాఁడును, ఇహపరలోక సంబంధములేకపోవుటచేత నిత్యానిత్యవిభేదవిరహితుఁడును, ముముక్షుత్వము, తత్సాధనభూతమగు శమాదిషట్క సంపత్తిలేనివాఁడును, స్థూల, సూక్ష్మ, కారణ, తురీయాది దేహవిహీనుఁడును, అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ, ఆనందమయములను పంచకోశవిరహితమయిన స్థితిగలవాఁడును, నిర్వికల్ప, సవికల్ప విరహితుఁడును, దృశ్యానువిద్ధ, శబ్దవిద్ధ వివర్జితుఁడును, ఆదిమధ్యాంత విరహితుఁడును, సమాధిశూన్యుఁడును, మహావాక్యచతుష్టయములనఁబడు ౧. "ప్రజ్ఞానం బ్రహ్మ, ౨. అహం బ్రహ్మాస్మి. ౩. తత్త్వమసి, ౪. అయమాత్మా బ్రహ్మ"యను వాక్యచతుష్టయార్థమునకు సంబంధించనివాఁడును, ఓంకారశబ్దముచేత కూడ చెప్పఁబడనివాఁడును, సర్వవిధములయిన శబ్దములచేత చెప్పనలవికానివాఁడును, జాగ్రత్స్వప్నసుషుప్తులను అవస్థాత్రయములు లేనివాఁడును, అక్షరాత్మకుఁడును, చిదాత్మకుఁడును, ఆత్మ, జ్ఞేయము మున్నగుపదములచేత నిరూపింప శక్యముకానివాఁడును, ఇది ఇట్టిదని చెప్పఁ

బడుటకుతగనివాఁడును, భానాభానములు-అనఁగా ప్రకాశాప్రకాశములు లేకపోవుట (అనఁగా స్పష్టముగగోచరించుటగాని, గోచరింపకపోవుటగాని) యేస్వభావముగాఁగలవాఁడు విదేహముక్తుఁడని యెఱుంగవలయును. ౭౦-౮౦.

## స్వాత్మనిష్ఠావిధి.

ఆత్మానమేవ వీక్షస్వ ఆత్మానం బోధయ స్వకమ్,
స్వ మాత్మానం స్వయం భుంక్ష్వ స్వస్థో భవ షడానన. ౮౧
స్వమాత్మని స్వయంతృప్తః స్వమాత్మానం స్వయం చర,
ఆత్మానమేవ మోదస్వ వైదేహీముక్తికో భవ. ౮౨

ఇత్యుపనిషత్.

ఇతి తేజోబిందూపనిషది చతుర్థోఽధ్యాయః.

---

తా. ఓయి కుమారా! షణ్ముఖా! నీవు ఎప్పుడును అంతటను ఆత్మనే చూడుము. నీవే స్వయముగ ఆత్మయని తెలిసికొనుము, స్వకీయమయిన ఆత్మను స్వయముగ అనుభవించుచు ఇతరచింతలుమాని స్వస్థుఁడవయి యుండుము. ౮౧. స్వరూపమయిన ఆత్మయందే స్వయముగ సంతృప్తుఁడవయి స్వభూతమయిన ఆత్మనే స్వయముగనెఱుంగుము. ఆత్మానుభవమును అనుభవించుచు సంతుష్టుఁడ వగుము. ఇట్టిస్థితి కలిగియుండుటయే విదేహముక్తి కావున అట్టి విదేహముక్తుఁడవు కమ్ము. 'ఇత్యుపనిషత్' అని ఉపనిషచ్ఛబ్దము అధ్యాయాంతమున ప్రయోగించుట ఉపనిషదాదియందు ప్రారంభించిన కుమార పరమశివులయొక్క ప్రశ్న ప్రతివచనరూపమయిన ఆఖ్యాయిక సమాప్తమయినది తెలుపుటకని యెఱుంగవలయును.

తేజోబిందూపనిషత్తునందు చతుర్థాధ్యాయము సమాప్తము.

# పంచమాధ్యాయము.

## స్వాత్మయాథాత్మ్యము.

అవ. బ్రహ్మమానసపుత్త్రులలో నొకఁడగు ఋభువను మహర్షి కూడ పరమశివునికడ కుమారస్వామితోడ కలిసి అఖండైకరసచిన్మాత్రజ్ఞానమును, తదనుభవమును, తదంతర్గతముఖ్యఫలములగు జీవన్ముక్తి విదేహముక్తులను తెలిసికొని కృతార్థుఁడయి యున్నాఁడు. ఒకానొకప్పుడు నిదాఘుఁడను ముని వేదశాస్త్రములందంతట ఆత్మానాత్మలను గూర్చి చెప్పఁబడియున్నదను విషయమును సామాన్యముగ నెఱింగియున్నాఁడు కావున వాని స్వరూపమును చక్కఁగ నెఱుంగుటకు ఋభువను మహర్షి కడకుఁబోయి ఇట్లని అడుగుచున్నాఁడు:—

మూ. నిదాఘోనామవై మునిః పప్రచ్ఛ ఋభుం భగవంతమాత్మానాత్మవివేకమనుబ్రూహీతి, సహోవాచ భగవాన్ ఋభుః.

శ్లో. సర్వవాచోఽవధి ర్బ్రహ్మ సర్వచింతావధి ర్గురుః,
సర్వకారణకార్యాత్మా కార్యకారణవర్జితః. ౧
సర్వసంకల్పరహిత స్సర్వానందమయ శ్శివః,
సర్వవర్జిత చిన్మాత్ర స్సర్వానందమయః పరః. ౨
సర్వతేజః ప్రకాశాత్మా నాదానందమయాత్మకః,
సర్వానుభవనిర్ముక్త స్సర్వధ్యానవివర్జితః. ౩
సర్వనాదకలాతీత ఏష ఆత్మాఽహ మవ్యయః,

ఆత్మానాత్మవివేకాది భేదాభేదవివర్జితః. ౪
శాంతాశాంతాది హీనాత్మా నాదాన్తర్జ్యోతిరూపకః,
మహావాక్యార్థతో దూరో బ్రహ్మాస్మీత్యతిదూరతః. ౫
తచ్ఛబ్దవర్జ్యస్త్వం శబ్దహీనో వాక్యార్థవర్జితః,
క్షరాక్షరవిహీనోయో నాదాంతర్జ్యోతి రేవ సః. ౬
అఖండైకరసో వాఽహ మానందో ఽస్మీతివర్జితః,
సర్వాతీతస్వభావాత్మా నాదాంతర్జ్యోతి రేవ సః. ౭
ఆత్మేతిశబ్దహీనో య ఆత్మశబ్దార్థవర్జితః,
సచ్చిదానందహీనో య ఏషైవాత్మా సనాతనః. ౮

తా. నిదాఘముని భగవానుఁడగు ఋభుమహర్షిని ఆత్మానాత్మ వివేకమును తెలుపవలయునని ప్రార్థించెను. నిదాఘునియొక్క ప్రార్థనమును ఋభుమహర్షి ఆలకించి ఇట్లు తెలుపుచున్నాఁడు:—బ్రహ్మమనునది ఆశబ్ద మగుటవలన సర్వవాక్కులకు అవధిగా ఉంటున్నది. బ్రహ్మము చింతాది వృత్తి విరహితమగుటవలన సర్వచింతలకు అవధిభూతమయినది, స్వయముగ కార్యకారణ విరహితమయినప్పటికిన్ని స్వాజ్ఞులదృష్టికి సర్వకారణ కార్య రూపముగ తోఁచును. ౧. మఱియు బ్రహ్మము సర్వసంకల్పమయినది, నాదము, ఆనాదముచేత ఉత్పన్నములయిన వేదశాస్త్రములు, శిల్పిద్ధాంత ములకు అర్థభూతమయినదగుటచేత సర్వానంద మయమయినది, మంగళ ప్రదమయినది, స్వాజ్ఞులగువారిచేత తనయందు సమర్పింపఁబడిన సకలవికల్ప ములులేక కేవల చిన్మాత్రరూపమయినది, సర్వానంద మయమయినది, పర మయినది. ౨. మఱియు సర్వతేజస్సులకు ప్రకాశమును కలిగించునది, నాదానందాత్మకమయినది, సర్వానుభవములచేత వదలఁబడినది - అనఁగా ఇంద్రియములకు గోచరముకానిది, స్వానుభూతి ధ్యానాదికముకూడ నవి

శేషబ్రహ్మమునకే అగుటవలన పరమార్థభూతమయిన బ్రహ్మము సర్వవిధ ధ్యానములచేతకూడ వర్జితమని భావము. ౩. సర్వానందకళలనుకూడ అతిక్రమించిన ఈ అవ్యయాత్మయే నేను, నాకు ఆత్మానాత్మవివేకముగాని భేదాభేదములుగాని వాస్తవముగ లేవు. ౪. శాంత, అశాంత విరహితమయిన రూపముగలవాఁడను, నాదాన్తర్జ్యోతి స్స్వరూపుఁడను, అజ్ఞులకు తత్త్వావబోధార్థము ఉపదేశింపఁబడిన మహావాక్యములయొక్క అర్థమునకు చాలదూరమున నుండువాఁడు. 'అహం బ్రహ్మాస్మి' యనుటకుఁగూడ దూరము. తత్త్వమసీతి మహావాక్యమునందుఁగల తచ్ఛబ్దత్వం శబ్దములచేత వాచ్యమగునట్టిది కానిది, క్షరాక్షర విరహితమయినది, నాదాంతర్జ్యోతి స్స్వరూపమయినదియే బ్రహ్మము. ౫, ౬. అఖండైకరసుఁడ నగునేను 'ఆనందోఽస్మి' అని చెప్పుటకుతగను, సర్వాతీతస్వభావుఁడనగు నేను నాదాంతర్జ్యోతి స్స్వరూపుఁడను. ౭. ఆత్మయను శబ్దవిహీనుఁడును, ఆత్మశబ్దార్థ వర్జితుఁడును, సచ్చిదానందహీనుఁడనగు ఈ నేనే సనాతనుఁడగు ఆత్మ అని భావము. ౮.

నిర్దేష్టు మశక్యో యో వేదవాక్యై రగమ్యగః,
యస్య కించిద్బహిర్నాస్తి కించిదంతః కియన్నచ. ౯
యస్య లింగం ప్రపంచం వా బ్రహ్మైవాత్మా న సంశయః,
నాస్తి యస్య శరీరం వా జీవో వా భూతభౌతికః. ౧౦
నామరూపాదికం నాస్తి భోజ్యం వా భోగభు క్చవా,
సద్వాఽసద్వా స్థితిర్వాఽపి యస్య నాస్తి క్షరాక్షరమ్. ౧౧
గుణంవా విగుణంవాఽపి సమ ఆత్మా న సంశయః,
యస్యవాచ్యం వాచకంవా శ్రావణం మననం చవా. ౧౨
గురుశిష్యాదిభేదం వా దేవలోకా స్సురాసురాః,
యత్రధర్మ మధర్మంవా శుద్ధం వాఽశుద్ధమణ్వపి. ౧౩

యత్ర కాల మకాలంవా నిశ్చయస్సంశయో నహి,
యత్రమంత్రమమంత్రంవా విద్యాఽవిద్యే నవిద్యతే. ౧౪
ద్రష్టృదర్శనదృశ్యంవా ఈషన్మాత్రం కలాత్మకమ్,

తా. ఆపరమాత్మ ప్రపంచమునందుఁగల నానావిధ పదవాక్యములకు విషయభూతుఁడయినందువలన మహావాక్యములందు ప్రతిపాదింపఁబడిన సచ్చిదానంద శబ్దములకు మాత్రమే వాచ్యార్థభూతుఁడని చెప్పుట అనుపపన్నముకావున ఇట్టివాఁడని నిర్ణయించిచెప్పుటకు శక్యము కాఁజాలదు. మఱియు కర్మకాండను మాత్రమే ప్రతిపాదించునట్టి వేదవాక్యములచేత సాక్షాత్తుగ అగమ్యుఁడు - అనఁగా తెలిసికొనుటకు వీలులేనివాఁడగుచున్నాఁడు. ఆబ్రహ్మముయొక్క వెలుపల కొంచెమైనను ఏమియు లేదు. మఱియు లోపలకూడ తద్విభిన్నముగ నేమియు లేదు. ౯. ఆపరమాత్మకు లింగభూతము ప్రపంచము కాఁజాలదు. బ్రహ్మమే ఆత్మ, ఇందు సంశయము ఏమియులేదు. ఈపరమాత్మకు భూతభౌతికమయిన శరీరముగాని జీవుఁడుగాని లేదు. ౧౦. ఈ బ్రహ్మమునకు నామరూపాదికములు లేవు, భోజ్యము - అనఁగా బ్రహ్మముచేత అనుభవించఁదగిన వస్తువులేదు. బ్రహ్మము భోగభుక్కు - అనఁగా భోజ్యము ననుభవించువాఁడుగాని కాఁజాలఁడు, సత్ స్వరూపుఁడుగాని అసత్స్వరూపుఁడుగాని, స్థితిస్వరూపుఁడుగాని కాఁజాలఁడు. బ్రహ్మము త్ర్యాత్మకముగాని అత్ర్యాత్మకముగాని కాదు. ౧౧. బ్రహ్మము గుణసహితుఁడుగాని గుణరహితుఁడుగాని కాదు. ఆత్మ సముఁడు, ఈవిషయమయి సంశయములేదు. ఈబ్రహ్మమునకు వాచ్యము-అనఁగా చెప్పఁబడఁదగినదిగాని, వాచకము - చెప్పునదిగాని శ్రవణ మననములుగాని గురుశిష్యాది భేదములుగాని, దేవలోకములుగాని సురాసురులుగాని, ధర్మాధర్మములుగాని, శుద్ధాశుద్ధములుగాని అణుమాత్రమైనను లేదు. ౧౨, ౧౩. ఆ బ్రహ్మము కాలాత్మకముగాదు, తద్విభిన్నమయినదియుం కాదు. మఱియుం

నిశ్చయాత్మకము కాదు, సంశయాత్మకమును కాదు. ఆబ్రహ్మమునందు మంత్రముగాని అమంత్రముగాని విద్యగాని అవిద్యగాని, ద్రష్ట (చూచువాఁడు) దర్శన (చూచుట) దృశ్యము (చూడఁదగినది) లను త్రిపుటిగాని లేదు; ఆబ్రహ్మము కలాత్మకము ఈషన్మాత్రమయినను కాఁజాలదు. కళలనఁగా ప్రశ్నోపనిషత్తునందు (౬, ౪.) చెప్పఁబడిన ప్రాణాదిషోడశకళలు—

మం. స ప్రాణ మసృజత [1]ప్రాణా[2]చ్ఛ్రద్ధాం[3]ఖం [4]వాయుః
[5]ర్జ్యోతి [6]రాపః [7]పృథివీం [8]ద్రియమ్,
[9]మనో [10]ఒన్న మన్నా [11]ద్వీర్యం [12]తపో [13]మంత్రాః
[14]కర్మ [15]లోకా లోకేషు చ [16]నామ.

## అనాత్మ అంతయు మిథ్యయే.

అవ. ఆదియందు నిదాఘుఁడు ఆత్మానాత్మలయొక్క స్వరూపము నుపదేశింపవలయునని ప్రార్థించెను. తదనుసారము స్వాతిరిక్తమయిన—అనఁగా తనకంటె భిన్నమయిన అవిద్యాపద తత్కార్యజాతమును నిరసించుటచేత సిద్ధముగునది ఆత్మయని ఆత్మస్వరూపము చెప్పఁబడినది. ఇఁక అనాత్మస్వరూపము చెప్పఁబడుచున్నది:—

అనాత్మేతి ప్రసంగోవా అనాత్మేతి మనోఽపివా. ౧౫
అనాత్మేతి జగద్వాఽపి నా_స్త్యనాత్మేతి నిశ్చిను,
సర్వసంకల్పశూన్యత్వా త్సర్వకార్యవివర్జనాత్. ౧౬
కేవలం బ్రహ్మమాత్రత్వా న్నా_స్త్యనాత్మేతి నిశ్చిను,
దేహత్రయ విహీనత్వా త్కాలత్రయ వివర్జనాత్. ౧౭
జీవత్రయగుణాభావా త్తాపత్రయవివర్జనాత్,
లోకత్రయ విహీనత్వా త్సర్వమాత్మేతిశాసనాత్. ౧౮

చిత్తాభావా చ్చిన్తనీయం దేహాభావా జ్జరా న చ,
పాదాభావాద్గతిర్నాస్తి హస్తాభావా త్క్రియా న చ. ౧౯
మృత్యుర్నాస్తి జనాభావా ద్బుద్ధ్యభావా త్సుఖాదికమ్,
ధర్మో నాస్తి శుచిర్నాస్తి సత్యం నాస్తి భయం నచ. ౨౦
అక్షరోచ్చారణం నాస్తి గురుశిష్యాది నాస్త్యపి,
ఏకాభావే ద్వితీయం న న ద్వితీయే నచైకతా. ౨౧
సత్తత్త్వమస్తిచేత్కించి దసత్త్వం నచ సంభవేత్,
అసత్యత్వం యదిభవే త్సత్యత్వం స ఘటిష్యతి. ౨౨

తా. అనాత్మ యనునది వాస్తవముగ ఉన్నదా? లేదా యను వార్త
ండపొసంగజాలదు. అవిద్యయనుపేరుతో అనాత్మయనునది ఒక్కటిలేక
యినను తత్కార్యరూపముగ మనస్సనునది కూడలేదు. ౧౯. అమనః
ార్యమగు జగన్నామములోగాని అనాత్మయనునది ఒక్కటిలేదు. కావున
సాత్మయనునది (ఆత్మకంటె భిన్నమయినది) లేదనియే నిశ్చయించుకొనుము.
బ్రహ్మము సర్వసంకల్పశూన్యమగుటవలనను, సర్వకార్యములనుండి వర్జిం
ఽబడినదగుటవలనను, అంతయు బ్రహ్మమాత్రమే అగుటవలనను అనాత్మ
యనునది లేదని నిశ్చయించుకొనుము. ఇచట మనః కార్యమగు జగత్తుకూడ
లేదనుటవలన అనాత్మయనునది కార్యరూపముగఁగాని లేదని చెప్పఁబడినది.
ఇందులకు శ్రుతిస్మృతి అభియుక్తోక్తులు ప్రమాణము:—

౧. నా విద్యాఽస్తీహ నో మాయా. (శ్రుతి)

౨. అవిద్యమానైవావిద్యా వస్తుతత్త్వవిచారిణామ్. (స్మృతి)

౩. నాత్మభావేన నానేదం నస్వేనాపి కథంచన,
న పృథక్ నాపృథక్ కించి దితి తత్త్వవిదో విదుః.

గౌడపాదకారిక.

జగత్తుగాని మనస్సుగాని అనాత్మగాని అసంభవము అనుటకు హేతుత్రయము చెప్పఁబడినది:—

౧. సర్వసంకల్పశూన్యత్వాత్ = సంకల్పవికల్పాద్యనేకవృత్తి సమన్వితమగు మనస్సనునది వాస్తవముగ లేకపోవుటవల్లను,

౨. సర్వకార్యవిసర్జనాత్ = మనస్సే లేకపోయినపుడు మనః కార్యరూపమగు జగత్తుకూడ లేకపోవుటవల్లను,

౩. కేవలం బ్రహ్మమాత్రత్వాత్ = బ్రహ్మము నిష్ప్రతియోగికమగుటవలన మనస్సు, తత్కార్యమగు జగత్తు అను అనాత్మను నిరసించుటచేతనే సిద్ధించునది అగుటవల్లను,

అనాత్మయనునది లేదని నిశ్చయించుకొనుము. ౧౬. అనాత్మయనునది మిథ్యయనుటకు మఱికొన్ని హేతువు లుపన్యసించబడుచున్నవి—స్థూలసూక్ష్మకారణములను దేహత్రయము లేకపోవుటవల్లను, తాపత్రయములచేత వర్జింపఁబడుటవల్లను, జీవత్రయగుణములు లేకపోవుటవల్లను, అంతయు బ్రహ్మమే యని శ్రుతి శాసించుటవల్లను, అనాత్మయనునది లేదు. ౧౭. చిత్తము లేకపోవుటవలన చింతించఁదగినదియే లేదు. దేహము లేకపోవుటవలన ముదిమియనునదియే లేదు. పాదములు లేకపోవుటవలన గతియనునదియే లేదు. చేతులు లేకపోవుటవలన క్రియయే లేదు. పుట్టుకయే లేకపోవుటవలన మరణమనునది లేదు. బుద్ధి లేకపోవుటవలన సుఖదుఃఖాదికమే లేదు. ధర్మముగాని శుచిగాని సత్యముగాని భయముగాని అక్షరోచ్చారణముగాని గురుశిష్యాదికముగాని వాస్తవముగ లేదు. ౧౮—౨౦. ఎయ్యది సాపేక్షమో అది సవిశేషము అనాత్మ కావున బ్రహ్మము కాఁజాలదు. ఎయ్యది అనాత్మ కాజాలదో అయ్యది సవిశేషము కాఁజాలదు. 'నిర్విశేషం బ్రహ్మ' అని శ్రుతియు యుక్తియు నుండుటవలన స్వవికల్పితమయిన అనాత్మను నిరసించుట చేత సిద్ధమగునట్టి ఆత్మయొక్క సిద్ధినిమిత్తము సాపేక్షశ్రుతివాక్యముల

నుపన్యసించుచున్నాఁడు.—ఒక్కటి యనునది లేనప్పుడు ద్వితీయముకూడ లేదు. ద్వితీయమనునది లేనప్పుడు ఏకత్వము కూడలేదు. సత్యత్వమనునది వాస్తవముగ కొంచెమైనను ఉన్నయెడల అసత్యమనునది సంభవింపఁజాలదు. అసత్యత్వమనునది ఉన్నయెడల సత్యత్వము ఘటింపఁజాలదు. ౨౦—౨౨.

శుభంయద్యశుభంవిద్ధి అశుభాచ్ఛుభ మిష్యతే,
భయంయద్యభయంవిద్ధి హ్యభయాద్భయ మాపతేత్. ౨౩
బంధత్వమస్తిచేన్మోక్షో బంధాభావే క్వమోక్షతా?
మరణం యదిచేజ్జన్మ జన్మాభావే మృతిర్నచ. ౨౪
త్వమిత్యపి భవేచ్చాహం త్వంనోచే దహమేవ న,
ఇదంయది తదేవాస్తి తదభావాదిదం నచ. ౨౫

అస్తీతిచేన్నాస్తి తదా నాస్తిచేదస్తి కించన,
కార్యంచేత్కారణం కించి త్కార్యాభావే నకారణమ్.
ద్వైతంయది తదాఽద్వైతం ద్వైతాభావే ఽద్వయం న చ,
దృశ్యంయది దృగప్యస్తి దృశ్యాభావే దృగేవ న. ౨౭
అన్తర్యది బహిః స్సత్య మన్తాభావే బహిర్నచ,
పూర్ణత్వ మస్తిచేత్కించి దపూర్ణత్వం ప్రసజ్యతే. ౨౮
తస్మాదేతత్క్వచిన్నాస్తి త్వం చాహంవా ఇమే ఇదమ్,
న్నాస్తి దృష్టాంతికం సత్యేనాస్తి దార్ష్టాంతికం హ్యజే. ౨౯

పరంబ్రహ్మాహమస్మీతి స్మరణస్య మనో నహి,
బ్రహ్మమాత్రం జగదిదం బ్రహ్మమాత్రం త్వమప్యహమ్.
చిన్మాత్రంకేవలం చాహం నాస్త్యనాత్మేతి నిశ్చిను. 3౦

తా. శుభమునది వాస్తవముగనున్నయెడల అశుభమునదికూడ ఉన్నదని ఎఱుంగుము, అశుభమువల్లనుండియే శుభముకూడ కలుగును. భయమనునది ఉన్నయెడల అభయముకూడ ఉన్నదనియే ఎఱుంగుము, అభయమువల్లనుండియే భయమేర్పడును. ౨౩. బంధత్వమునది ఉన్నయెడల మోక్షమునది ఉన్నది. బంధత్వమునదియే లేకపోయినప్పుడు మోక్షమునది యెక్కడ? మరణమునది ఉన్నయెడల పుట్టుకయనునది కలుగునుగాని పుట్టుకయే లేనప్పుడు మరణమెక్కడిది? మరణముగాని పుట్టుకగాని వాస్తవముగ లేవని భావము. ౨౪. నీవనునది వాస్తవమయినయెడల నేననునదికూడ వాస్తవమగును. నీవనునదియే లేనప్పుడు నేననునదికూడ లేదనియే తలంచవలయును. ఇది అనునది ఉన్నయెడల అదియనునదికూడ ఉండును. అదియనునది లేనప్పుడు ఇది అనునదికూడ లేదనియే తలంచవలయును. ఉన్నదియని తలంచినయెడల 'లేదు' అనునదియు ఏర్పడునుగాని 'లేదు' అని తలంచినయెడల 'ఉన్నది' అనికూడలేదు. "కార్యమునది ఉన్నయెడల కారణముకూడ ఏర్పడును. కార్యమేలేనప్పుడు కారణముకూడ లేదు. ద్వైతమునది ఉన్నయెడల అద్వైతమునది ఏర్పడును, ద్వైతమే లేనప్పుడు అద్వైతమెట్లుకలుగును? దృశ్యమునది (చూడందగినది)ఉన్నయెడల దృక్కు (చూచునది) ఉండును. దృశ్యమేలేనప్పుడు దృక్కు ఎక్కడిది? ౨౫-౨౬. 'లోపల' అని ఉన్నయెడల 'వెలుపల' అనునదికూడ ఉన్నట్లే తలంచవలయును. 'లోపల' అనునది లేనప్పుడు 'వెలుపల' అనునదికూడ లేదని తలంచవలయును. 'పూర్ణత్వము' అనునది ఉన్నయెడల అపూర్ణమునునదికూడ ఒక్కటిఉండును అని ఏర్పడును. కనుక వ్యవహారమునందు కనంబడుచున్న నీవు, నేను, వీరు ఇవి మున్నగునది అంతయు యథార్థమునందు ఏమియులేదు. సత్యమునందు దృష్టాంతమేమియు లేదు. అజ్ఞానియందు దార్ష్టాంతికమేమియు లేదు. 'నేను పరబ్రహ్మము' అని సంస్మరించుటకు మనస్సు ఎక్కడిది? కనుక నీవు నేను జగత్తు మున్నగునదియంతయు అభాస

మాత్రమనియు, అంశయు వాస్తవముగ బ్రహ్మమేయనియు తలంచవలయును. అంశయు చిన్మాత్రమేయని నిశ్చయించుము, అనాత్మయనునది లేదని భావించుము. ౨౮-౩౦.

## ప్రపంచమిథ్యాత్వనిర్ణయము.

అవ. ఉత్పత్తి స్థితి ప్రళయములుగల ప్రపంచమనునది స్పష్టముగఁ గనంబడుచుండఁగా అనాత్మయనునది లేదని చెప్పుట యెట్లనుటకు సమాధానము చెప్పఁబడుచున్నది:—

ఇదం ప్రపంచం నాస్త్యేవ నోత్పన్నం నోస్థితం క్వచిత్. ౩౧.
చిత్తంప్రపంచ మిత్యాహు ర్నాస్తి నాస్త్యేవ సర్వదా,
నప్రపంచం నచిత్తాపి నాహంకారో నజీవకః. ౩౨
మాయాకార్యాదికం నాస్తి మాయా నాస్తి భయం నహి,
కర్తా నాస్తి క్రియా నాస్తి శ్రవణం మననం నహి. ౩౩
సమాధిద్వితయం నాస్తి మాతృమానాది నాస్తి హి,
అజ్ఞానంచాపి నాస్త్యేవ హ్యవివేకం కదాచన. ౩౪
అనుబంధచతుష్కం న సంబంధత్రయమేవన,
న గంగా న గయా సేతు ర్నభూతం నాన్యదస్తిహి. ౩౫
న భూమి ర్నజలంనాగ్ని ర్న వాయు ర్నచ ఖం క్వచిత్,
నదేవా నచ దిక్పాలా నవేదా నగురుః క్వచిత్. ౩౬
నదూరం నాంతికం నాళం నమధ్యం నక్వచిత్ స్థితమ్,
నాద్వైతం ద్వైతసత్యంవా హ్యసత్యం వా ఇదం నచ.
బంధమోక్షాదికం నాస్తి సద్వాసద్వా సుఖాదివా,
జాతిర్నాస్తి గతిర్నాస్తి వర్ణోనాస్తి న లౌకికమ్. ౩౮

తా. ఈప్రపంచమనునది వాస్తవముగ విమర్శించి చూచినయెడల లేనేలేదు. దీనికి పుట్టుకగాని స్థితిగాని లేదు. చిత్తమే-మనస్సే ప్రపంచమని చెప్పఁబడుచున్నది. ఎల్లప్పుడు ప్రపంచమనునది లేనేలేదు. లేనేలేదు. ప్రపంచమనునదిగాని మనస్సుగాని, అహంకారముగాని, జీవుఁడుగాని లేదు. మాయగాని తత్కార్యముగాని లేనేలేదు. మాయయే లేనప్పుడు తదుత్పన్న మయిన భయముకూడ లేదు. కర్తగాని క్రియగాని, శ్రవణమననములుగాని, సమాధిద్వయము (సవికల్ప, నిర్వికల్పసమాధులు) గాని, మాతృమానాదికము గాని (మాతయనఁగా కొలుచునట్టి వాఁడు, మానమనఁగా కొలచుట) అజ్ఞాన ముగాని, అవివేకముగాని అనుబంధచతుష్టయముగాని, సంబంధత్రయము గాని లేదు. ఇట్లే గంగ, గయ, సేతువు అను పవిత్రతీర్థములుగాని లేదు. ఏతద్విభిన్నమయినవియును లేదు. భూ, జల, అగ్ని, వాయు, ఆకాశములు గాని, దేవతలుగాని, దిక్పాలకులుగాని, వేదములుగాని, గురువుగాని లేదు. దూరముగాని సమీపముగాని, ఈదూరసమీపములయొక్క అంతరాళముగాని మధ్యముగాని లేదు. అన్యోన్యము సాపేక్షమగుటచేత అద్వైతముగాని ద్వైత ముగాని సత్యముగాని అసత్యముగాని కొంచెమైనను లేదు. బంధమోక్షాదిక ముగాని సదసత్తులుగాని సుఖదుఃఖములుగాని జాతిగాని గతిగాని వర్ణముగాని లౌకికముగాని ఏమియును లేదు.

సర్వం బ్రహ్మేతి నాస్త్యేవ బ్రహ్మేత్యపిచ నాస్తిహి,
చిదిత్యేవేతి నాస్త్యేవ చిదహంభాషణం నహి. ౩౯

అహం బ్రహ్మాస్మి నాస్త్యేవ నిత్యశుద్ధోఽస్మి నక్వచిత్,
వాచా యదుచ్యతే కించి న్మనసా మనుతే క్వచిత్. ౪౦

బుద్ధ్యా నిశ్చినుతే నాస్తి చిత్తేన జ్ఞాయతే నహి,
యోగియోగాదికం నాస్తి సదా సర్వం సదా నచ. ౪౧

అహోరాత్రాదికం నాస్తి స్నానధ్యానాదికం నహి,

భ్రాంతిరభ్రాంతి నాస్త్యేవ నాస్త్యనాత్మేతి నిశ్చినుః. ౪౨
వేదంశాస్త్రం పురాణంచ కార్యంకారణ మీశ్వరః,
లోకేభూతం జనస్త్వైక్యం సర్వంమిథ్యా న సంశయః. ౪౩
బంధోమోక్షః స్సుఖం దుఃఖం ధ్యానం చిత్తం సురాసురాః,
గౌణం ముఖ్యం పరంచాన్య త్సర్వం మిథ్యా న సంశయః.
బుద్ధ్యా నిశ్చీయతే యద్యచ్చిత్తే నిశ్చీయతే క్వచిత్,
శాస్త్రైః ప్రపంచ్యతే యద్యన్నేత్రేణైవ నిరీక్ష్యతే. ౪౫
శ్రోత్రాభ్యాం శ్రూయతేయద్య దన్యత్సద్భావ మేవచ,
నేత్రంశ్రోత్రంగాత్ర మేవ మిథ్యేతిచ సునిశ్చితమ్. ౪౬

తా. అంతయు బ్రహ్మమనిలేదు బ్రహ్మమనిగాని లేనేలేదు. అంతయు చిన్మాత్రమే యనియులేదు. 'నేను చిత్స్వరూపుఁడను' అనుమాటకూడ లేదు. నిత్యశుద్ధస్వరూపుఁడ నగుటచేత 'అహంబ్రహ్మాస్మి' యను మహావాక్యవాచ్యుఁడనుకూడ కాజాలను. వాక్కుచేత ఏదిపలుకఁబడునో అదియే మనస్సుచేత ప్రథమమున తలంపఁబడును. (అట్టిది ఏమియు లేదనుట) ౩౯, ౪౦. బుద్ధిచేత నిశ్చయించునదిగాని చిత్తముచేత తెలిసికొనఁబడునదిగాని లేనేలేదు. యోగులుగాని యోగాభ్యాసముగాని అష్టాంగయోగముగాని లేదు. కాలత్రయమునందు ఏమియు లేదు. అహోరాత్రాదులుగాని స్నానధ్యానాదికముగాని లేదు. భ్రాంతిగాని అభ్రాంతిగాని లేదు. అనాత్మయే లేదని నిశ్చయముగా నెఱుంగుము. భ్రాంతియనఁగా (అతస్మిన్ తద్బుద్ధిః భ్రాంతిః) అదిగాని దానియందు అదియను బుద్ధి. సర్పముగాని త్రాడునందు సర్పమని తలంచుట భ్రాంతి యనఁబడును. అభ్రాంతి యనఁగా (తస్మిన్ తద్భావః) దానియందు దానినే తలంచుట త్రాడునుచూచి త్రాడనితలంచుట అభ్రాంతి యనఁబడును. 'భ్రాంతి రభ్రాంతినాస్త్యేవ' అనుటచేత 'అభ్రాంతిః' అనుచోట విసర్గలోపము ఛాందసమని తలంచవలయును. కాం

దటు 'భ్రాంతిరభ్రాంతిర్నా స్త్యేవ' అనియు పఠించుచున్నారు. ౪౧, ౪౨.
స్వాజ్ఞదృష్టిలో ఎయ్యది వికల్పకమయినదో అది స్వాజ్ఞస్తుతి నిమిత్తము చెప్పఁబడినది కావున వేదశాస్త్రపురాణములుగాని, కార్యకారణములుగాని, ఈశ్వరుఁడుగాని, లోకమునందున్నవిగాని, ఐక్యమనిగాని అంతయు మిథ్యాభూతమే. ఈవిషయమై సంశయములేదు. బంధము, మోక్షము, సుఖము, దుఃఖము, ధ్యానము, చిత్తము, దేవతలు, రాక్షసులు, గౌణము, ముఖ్యము, పరము అనునది అంతయు మిథ్యయే. ఈవిషయమందు సందేహములేదు. బుద్ధిచేత నిశ్చయింపఁబడునదియు, చిత్తమునందు నిశ్చయింపఁబడునదియు, శాస్త్రములచేత విస్తరించిచెప్పఁబడినదియు, నేత్రములచేత చూడఁబడుచున్నదియు, చెవులచేత వినఁబడునదియు, ఏతద్వ్యతిరిక్తమయినదియు, నేత్రము, శ్రోత్రము (చెవులు), గాత్రము (దేహము) అనునదియు అంతయు మిథ్యయేయని నిశ్చయించవలయును. ౪౩-౪౬.

ఇదమిత్యేవ నిర్దిష్ట మయమిత్యేవ కల్ప్యతే,
త్వమహం తదిదం సోఽహ మన్యత్సద్భావమేవచ. ౪౭
యద్యత్సంభావ్యతే లోకే సర్వంసంకల్పసంభ్రమః,
సర్వాధ్యాసం సర్వగోప్యం సర్వభోగప్రభేదకమ్. ౪౮
సర్వదోషప్రభేదాశ్చ నాస్త్యనాత్మేతి నిశ్చిను,
మదీయంచ త్వదీయంచ మమేతిచ తవేతిచ. ౪౯
మహ్యంతుభ్యం మయేత్యాది తత్సర్వం వితథం భవేత్,
రక్షకో విష్ణురిత్యాది బ్రహ్మా సృష్టేస్తు కారణమ్. ౫౦
సంహారే రుద్ర ఇత్యేవం సర్వం మిథ్యేతి నిశ్చిను,
స్నానంజపస్తపోహోమ స్స్వాధ్యాయో దేవపూజనమ్.
మంత్రం తంత్రంచ సత్సంగో గుణదోషవిజృంభణమ్,
అంతఃకరణ సద్భావ అవిద్యాయాశ్చసంభవః. ౫౨

అనేకకోటిబ్రహ్మాండం సర్వం మిథ్యేతి నిశ్చిను,
సర్వదేశికవాక్యోక్తి ర్యేనకేనాపి నిశ్చితమ్. ౫౩
దృశ్యతే జగతి యద్యద్యద్య జ్జగతి వీక్ష్యతే,
వర్తతే జగతి యద్యత్సర్వం మిథ్యేతి నిశ్చిను. ౫౪
యేనకేనాక్షరేణోక్తం యేనకేన వినిర్ణితమ్,
యేనకేనాపి గదితం యేనకేనాపి మోదితమ్. ౫౫
యేనకేనాపి యద్దత్తం యేనకేనాపి యత్కృతమ్,
యత్రయత్ర శుభం కర్మ యత్రయత్ర చ దుష్కృతమ్.
యద్యత్కరోషి సత్యేన సర్వం మిథ్యేతి నిశ్చిను,

తా. ఇది అని నిర్దిష్టమయినప్పుడు (అయం=) వీఁడు అని కల్పింపఁబడుచున్నది. నీవు, నేను, అది, ఇది, వాఁడే నేను, మఱి ఇంతకంటె వేఱుగా నున్నది అని లోకమునందు ఏదిఏది తలంచఁబడుచున్నదో అది అంతయు సంకల్పమువలననే ఏర్పడుచున్నది.(కాని వాస్తవముగ ఏదియు లేదు) సర్వవిధములయిన భోగప్రభేదములు, సర్వవిధగోష్యములు, సర్వవిధదోషప్రభేదములును అంతయు అధ్యాసమేకావున అనాత్మ యనునది లేదనియే నిశ్చయించుకొనుము. నాయది యనియు, నీయది అని, నాకు అని, నీకు అని, నాకొఱకని, నీకొఱకని ఇది అంతయు మిథ్యయని ఎఱుంగుము. బ్రహ్మవిష్ణురుద్రులు సృష్టిస్థితి లయకారకు లనునది ఇది అంతయు మిథ్యయని ఎఱుంగుము. స్నానము, జపము, తపస్సు, హోమము, వేదాధ్యయనము, దేవపూజ, మంత్రము, తంత్రము, సత్సహవాసము, గుణదోషవిజృంభణము, అంతఃకరణము, అవిద్య, అనేకకోటిబ్రహ్మాండములు ఇది అంతయు మిథ్యయని ఎఱుంగుము. అయాప్రమాణములచేత నిర్ణయింపఁబడిన వివిధాచార్యుల ఉపదేశములు జగత్తునందున్నది. చూడఁబడుచున్నది. ఇది అంతయు

మిథ్యయే యని ఎఱుంగుము. ౪౭-౫౪. ఏవిధమయిన అక్షరముచేత (ప్రణ వాదికముచేత) చెప్పఁబడునదియు, ఏవిధమయిన ప్రమాణముచేత నిర్ణయింపఁబడినదియు, ఏవిధముగ పలుకఁబడినదియు, ఏవిధముగనైన అంగీకరింపఁబడినదియు, ఏవిధముగనైన ఇవ్వఁబడినదియు, చేయఁబడినదియు, శుభాశుభకర్మలును, సత్యముగ చేయఁబడినదియును అంతయు మిథ్యయేయని ఎఱుఁగుము. ౫౫-౫౬.

## అహంవస్తువే పరమాత్మ.

అవ. "వేదం శాస్త్రం పురాణం వా" మొదలుకొని "సర్వం మిథ్యేతి నిశ్చిను" అనుమంత్రముదనుక అంతయు మిథ్యయే యని నిర్ణయింపఁబడినది. అట్లయినయెడల నేనుకూడ మిథ్యాంతర్భూతుఁడనేనా అని సంశయించు శిష్యుని గాంచి నీవు మిథ్యాధారుఁడవో నిరాధారుఁడవో గాని పరమాత్మ స్వరూపుఁడవుమాత్రము నిశ్చయమని చెప్పుచున్నారు:—

త్వమేవ పరమాత్మాఽసి త్వమేవ పరమో గురుః. ౫౭
త్వమేవాకాశరూపోఽసి సాక్షిహీనోఽసి సర్వదా,
త్వమేవ సర్వభావోఽసి త్వం బ్రహ్మాసి న సంశయః. ౫౮
కాలహీనోఽసి కాలోఽసి సదా బ్రహ్మాసి చిద్ఘనః,
సర్వతస్స్వరూపోఽసి చైతన్యఘనవానసి. ౫౯
సత్యోఽసి సిద్ధోఽసి సనాతనోఽసి
ముక్తోఽసి మోక్షోఽసి ముదాఽమృతోఽసి,
దేవోఽసి శాంతోఽసి నిరామయోఽసి
బ్రహ్మాఽసి పూర్ణోఽసి పరాత్పరోఽసి. ౬౦

సమోఽసి సచ్చాసి సనాతనోఽసి
సత్యాదివాక్యైః ప్రతిబోధితోఽసి,
సర్వాంగహీనోఽసి సదాస్థితోఽసి
బ్రహ్మేంద్రరుద్రాదివిభావితోఽసి. ౬౧

సర్వప్రపంచభ్రమవర్జితోఽసి
సర్వేషు భూతేషు చ భాసితోఽసి,
సర్వత్రసంకల్పవివర్జితోఽసి
సర్వాగమాంతార్థవిభావితోఽసి. ౬౨

సర్వత్రసంతోష సుఖాసనోఽసి
సర్వత్ర గత్యాది వివర్జితోఽసి,
సర్వత్రలక్ష్యాది వివర్జితోఽసి
ధ్యాతోఽసి విష్ణ్వాది సురైరజస్రమ్. ౬౩

తా. నీవే పరమాత్మవు. నీవే భగవత్స్వరూపముతో బ్రహ్మవిద్యాచార్యుఁడవగుటవలన పరమగురువు అగుచున్నాఁడవు. నీవే ఆకాశస్వరూపుఁడవు. సాక్షిహీనుఁడవు. నీవే సకలభావస్వరూపుఁడవు. నీవే బ్రహ్మమవు. ఇందు సంశయమేమియును లేదు. కాలహీనుఁడవు నీవే. కాలస్వరూపుఁడవు నీవే. నీవే చిద్ఘనమగు బ్రహ్మము. అంతట సుఖరూపుఁడవును, చైతన్యఘనుఁడవును నీవే. ౫౭-౫౯. పత్యుఁడవు సిద్ధుఁడవు సనాతనుఁడవు నీవే అగుచున్నాఁడవు. ముక్తుఁడవు మోక్షము అమృతుఁడవు నీవే అగుచున్నాఁడవు. దేవుఁడవు, శాంతుఁడవు, నిరామయుఁడవు, (రోగరహితుఁడవు) బ్రహ్మము, పూర్ణుఁడవు, పరాత్పరుఁడవు, సముఁడవు, సద్రూపుఁడవు, సనాతనుఁడవు, సత్య జ్ఞాన అనంతాదివాక్యములచేత ప్రబోధింపఁబడువాఁడవు, సర్వాంగహీనుఁడవు, సదాస్థితుఁడవు (సర్వకాలములం దుండువాఁడు), బ్రహ్మ ఇంద్ర రుద్రాదిభేదములచేత తలంపఁబడువాఁడవు నీవే అగు

చున్నాఁడవు. ౧౦-౧౧. ప్రపంచసంబంధములయిన సకల విధభ్రమల చేతను వర్జింపఁబడినవాఁడవును, సర్వభూతములందు అంతర్యామి రూపమున భాసించువాఁడవును, సర్వసంకల్పవివర్జితుఁడవును, సర్వోపనిషత్తులచేత ప్రతిపాదింపఁబడువాఁడవును నీవ యగుచున్నాఁడవు. ౧౨. సర్వకాలసర్వావస్థలయందు నిరతిశయానంద సుఖస్వరూపమున నుండువాఁడవు నీవే. గతిరహితుఁడవు లక్ష్యవిరహితుఁడవు నీవ యగుచున్నాఁడవు. విష్ణువు మున్నగు దేవతలచేత ఎల్లప్పుడు ధ్యానింపఁబడువాఁడవు నీవ యగుచున్నాఁడవు. ౧౩

చిదాకాశస్వరూపోఽసి చిన్మాత్రోఽసి నిరంకుశః,
ఆత్మన్యేవ స్థితోఽసి త్వం సర్వశూన్యోఽసి నిర్గుణః. ౧౪
ఆనందోఽసి పరోఽసి త్వమేక ఏవాద్వితీయకః,
చిద్ఘనానందరూపోఽసి పరిపూర్ణస్వరూపకః. ౧౫
సదసి త్వమసి జ్ఞోఽసి సోఽసి జానాసి వీక్షసి,
సచ్చిదానందరూపోఽసి వాసుదేవోఽసి వై ప్రభుః. ౧౬
అమృతోఽసి విభుశ్చాసి చంచలో హ్యచలో హ్యసి,
సర్వోఽసి సర్వహీనోఽసి శాంతాశాంతవివర్జితః. ౧౭
సత్తామాత్రప్రకాశోఽసి సత్తాసామాన్యకో హ్యసి,
నిత్యసిద్ధిస్వరూపోఽసి సర్వసిద్ధివివర్జితః. ౧౮
ఈషన్మాత్రవిశూన్యోఽసి అణుమాత్రవివర్జితః,
అస్తిత్వవర్జితోఽసి త్వం నాస్తిత్వాదివివర్జితః. ౧౯
లక్ష్యలక్షణహీనోఽసి నిర్వికారో నిరామయః,
సర్వనాదాంతరోఽసి త్వం కలాకాష్ఠావివర్జితః. ౨౦
బ్రహ్మవిష్ణ్వీశహీనోఽసి స్వస్వరూపం ప్రపశ్యసి,
స్వస్వరూపావశేషోఽసి స్వానందాబ్ధౌ నిమజ్జసి. ౨౧

స్వాత్మరాజ్యే స్వమేవాసి స్వయంభావవివర్జితః,
శిష్టపూర్ణస్వరూపోఽసి స్వస్మాత్కించిన్న పశ్యసి. ౨౨
స్వస్వరూపాన్న చలసి స్వస్వరూపేణ జృంభసి,
స్వస్వరూపా దనన్యోఽసి హ్యహమేవాసి నిశ్చిను. ౨౩

తా. చిదాకారస్వరూపుఁడవు, చిన్మాత్రుఁడవు, నిరంకుశుఁడవు, ఆత్మయంజే ఉన్నవాఁడవు, సర్వశూన్యుఁడవు, నిర్గుణుఁడవు నీవే యగుచున్నాడవు. ౧౮. ఆనందస్వరూపుఁడవు, పరుఁడవు, అద్వితీయుఁడవైన ఏకస్వరూపుఁడవు, చిద్ఘనానందస్వరూపుఁడవు, పరిపూర్ణస్వరూపుఁడవు నీవ యగుచున్నాఁడవు. ౧౯. నీవు సత్స్వరూపుఁడవు, యుష్మచ్ఛబ్దవాచ్యుఁడవు, నీవు జ్ఞశబ్దవాచ్యుఁడవు, తచ్ఛబ్దవాచ్యుఁడవు నీవ యగుచున్నాఁడవు. నీవే తెలిసికొనుచున్నాఁడవు, చూచుచున్నాఁడవు, సచ్చిదానందరూపుఁడవు, వాసుదేవుఁడవు, ప్రభుఁవవు అగుచున్నాఁడవు. అమృతుఁడవు, విభుఁడవు, (అంతట వ్యాపించియుండువాఁడు), చంచలుఁడవు, చలనరహితుఁడవు నీవ యగుచున్నాఁడవు. అంతయు నీవ యగుచున్నాఁడవు. సర్వహీనుఁడవును నీవే యగుచున్నాఁడవు. శాంతాశాంతవివర్జితుఁడవు, సత్తామాత్రప్రకాశుఁడవు, సత్తాసామాన్యుఁడవు, నిత్యసిద్ధిస్వరూపుఁడవు, సర్వసిద్ధివిరహితుఁడవు, ఈషన్మాత్రమైనను శూన్యుఁడు కానివాఁడవు, అణుమాత్రముకాని కానివాఁడవు, అస్తిత్వవర్జితుఁడవు, నాస్తిత్వవర్జితుఁడవు, లక్ష్యలక్షణహీనుఁడవును నిర్వికారుఁడవును, నిరామయుఁడవును, సర్వనాదాంతరుఁడవును, కలాకాష్ఠావిరహితుఁడవును, బ్రహ్మవిష్ణురుద్రవిహీనుఁడవును అయి స్వస్వరూపమును గాంచుచున్నాఁడవు. స్వస్వరూపముచేతనే నీవు మిగులుచున్నాఁడవు, ఆనందసముద్రమున మునిఁగియుంటున్నాఁడవు, స్వయముగ భావవివర్జితుఁడవయిన నీవు, స్వాత్మరాజ్యమునందు స్వయముగ రమించుచున్నాఁడవు, ఇది గాదు ఇదిగాదు అని సకలమును తీసివేయఁగా మిగిలినవాఁడవు కావున శిష్ట

పూర్ణస్వరూపుఁడవు అగుచున్నాఁడవు. నీకంటె వేఱయినదానిని కొంచెమైనను చూచుటలేదు. నీస్వస్వరూపమునుండి నీవు చలించుటలేదు. నీస్వస్వరూపముచేతనే నీవు విజృంభించుచున్నాఁడవు, స్వస్వరూపముకంటె వేఱయినవాఁడవు కావు కావున 'అహమేవ' అనఁగా అస్మచ్ఛబ్దవాచ్యుఁడవే అగుచున్నాఁడవు అని నిశ్చయించుకొనుము. ౬౬-౭౩.

## అవిద్యాతత్కార్యప్రపంచము అభావము.

అవ. గురూత్తమా! నేను మీయనుగ్రహమువలన సర్వాపహ్నావావశిష్టమయిన పూర్ణస్వరూపుఁడ నను విషయమునందు నాకు సంశయము లేదు. కాని ఇంతదనుక అనుభవింపఁబడినట్టియు, స్వాంతర్బాహ్యవిజృంభిత దృగ్దృశ్యకలనా సమన్వితవ్యష్టి సమష్టివిభాగము కలిగినట్టియు, అవిద్యాపదతత్కార్యరూపమయిన ప్రపంచముయొక్క గతియేమి ? యని శంకించుచున్నాఁడనని శిష్యుఁడు ప్రార్థింపఁగా స్వాజ్ఞదృష్టితో సత్యముగను, స్వజ్ఞదృష్టితో మిథ్యగను, అనుభవింపఁబడుచున్నను పరమార్థదృష్టితో శశవిషాణమువలె మిథ్యగనే భావించమని చెప్పఁబడుచున్నది:—

ఇదం ప్రపంచం యత్కించి ద్యద్యజ్జగతి విద్యతే,
దృశ్యరూపం చ దృగ్రూపం సర్వం శశవిషాణవత్. ౭౪
భూమిరాపోఽనలో వాయుః ఖం మనో బుద్ధిరేవచ,
అహంకారశ్చ తేజశ్చ లోకం భువనమండలమ్. ౭౫
నాశం జన్మ చ సత్యం చ పుణ్యపాపజయాదికమ్,
రాగః కామః క్రోధలోభౌ ధ్యానం ధ్యేయం గుణంపరమ్.
గురుశిష్యోపదేశాది రాదిరంతం శుభాశుభమ్,

భూతం భవ్యం వర్తమానం లక్ష్యం లక్షణమద్వయమ్.
శమో విచారస్సంతోషో భోక్తృభోజ్యాదిరూపకమ్,
యమాద్యష్టాంగయోగంచ గమనాగమనాత్మకమ్. ౭౮
ఆదిమధ్యాంతరంగం చ గ్రాహ్యంత్యాజ్యంహరిశ్శివః,
ఇంద్రియాణి మనశ్చైవ అవస్థా త్రితయం తథా. ౭౯
చతుర్వింశతి తత్త్వం చ సాధనానాం చతుష్టయమ్,
సజాతీయం విజాతీయం లోకా భూరాదయః క్రమాత్.
సర్వవర్ణాశ్రమాచారం మంత్రతంత్రాదిసంగ్రహమ్,
విద్యావిద్యాదిరూపం చ సర్వవేదం జడాజడమ్. ౮౧
బంధమోక్షవిభాగం చ జ్ఞాన విజ్ఞానరూపకమ్,
బోధాబోధస్వరూపం వా ద్వైతాద్వైతాదిభాషణమ్.
సర్వవేదాంతసిద్ధాంతం సర్వశాస్త్రార్థనిర్ణయమ్,
అనేకజీవసద్భావ మేకజీవాది నిర్ణయమ్. ౮౩
యద్యద్ధ్యాయతి చిత్తేన యద్యత్సంకల్ప్యతే క్వచిత్,
బుద్ధ్యా నిశ్చీయతే యద్వ ద్గురుణా సంశృణోతి యత్.౮౪
యద్యద్వాచా వ్యాకరోతి యద్యదాచార్యభాషణమ్,
యద్యత్స్వరేంద్రియైర్భావ్యం యద్యన్మీమాంస్యతే పృథక్.
యద్యన్న్యాయేన నిర్ణీతం మహద్భి ర్వేదపారగైః,
శివో హరతి లోకాన్వై విష్ణుః పాతి జగత్త్రయమ్. ౮౬
బ్రహ్మా సృజతి లోకాన్వై ఏవమాది క్రియాదికమ్,
యద్యదస్తి పురాణేషు యద్యద్వేదేషు నిర్ణయమ్. ౮౭
సర్వోపనిషదాం భావం సర్వం శశవిషాణవత్,

తా. ఈజగత్తునందు దృశ్యరూపముగను, దృగ్రూపముగను ఏయ్యది ఉన్నదో అట్టియీ ప్రపంచమంతయు శశవిషాణము (కుందేటికొమ్ము)వలె మిథ్యయే. స్వాతిరిక్తాభావము చెప్పఁబడినది. ఇఁక నిరసింపఁదగినదియే లేదుకావున ఉత్తరగ్రంథభాగము అనావశ్యకమని ఆశంకించి తీసివేయఁదగినది లేనిమాట సత్యమే అయినను వెనుకటిమంత్రమునందు "ఇదం ప్రపంచం... శశవిషాణవత్" అని సూత్రప్రాయముగ నిర్ణయించిన సిద్ధాంతమునకు వృత్తిప్రాయముగ ఉత్తరగ్రంథముయొక్క ఆరంభము ఆవశ్యకమని తెలుపఁబడుచున్నది:— భూమి, జలము, అగ్ని, వాయువు, ఆకాశము, అహంకారము, సూర్యచంద్రాదితేజస్సు, లోకములు, భువనమండలము, నాశము, పుట్టుక, సత్యము, పుణ్యపాపములు, జయాపజయములు, రాగ, కామ, క్రోధ, లోభములు, ధ్యానము, ధ్యేయము, గుణములు,గురుశిష్యులు, ఉపదేశము, ఆద్యంతములు, శుభాశుభములు, భూతభవిష్యద్వర్తమానకాలములు, లక్ష్యలక్షణములు, అద్వైతము, శమము, విచారము, సంతోషము, భోక్తృ-భోజ్య-భోగాదిత్రిపుటి, యమాద్యష్టాంగయోగములు, గమనాగమనములు, ఆదిమధ్యాంతరంగములు,గ్రాహ్యము,త్యాజ్యము, విష్ణువు,శివుఁడు, ఇంద్రియములు, మనస్సు, జాగ్రత్స్వప్న సుషుప్తులను అవస్థాత్రయము, చతుర్వింశతితత్త్వములు, సాధనచతుష్టయసంపత్తి, సజాతీయవిజాతీయములు, భూలోకాది లోకములు, సర్వవిధవర్ణములు, తదాశ్రమాచారములు, మంత్రతంత్రాదికము, విద్యావిద్యాదికము, సకలవేదములు, జడాజడములు, బంధమోక్షవిభాగము, జ్ఞానవిజ్ఞానస్వరూపము, బోధాబోధస్వరూపము, ద్వైత, అద్వైతాదిసిద్ధాంతములు, సర్వోపనిషత్సిద్ధాంతములు, సర్వశాస్త్రార్థనిశ్చయము, అనేకజీవులయొక్క సద్భావము, ఏకజీవత్వనిర్ణయము, చిత్తముచేత ధ్యానించునదియు, సంకల్పించునదియు, బుద్ధిచేత నిశ్చయించునదియు, గురువువల్లనుండి వినునదియు, వాక్కుచేత పలుకునదియు, ఆచార్యునియొక్కసంభాషణమును

(అనఁగా ఆచార్యునిచేత నిర్ణయింపఁబడిన తత్త్వము) సర్వేంద్రియముల చేత నిర్వర్తింపఁబడునదియు, వేలువేలుగ విమర్శించి సిద్ధాంతీకరింపఁబడు నదియు, వేదవేత్తలగు మహాత్ములచేత శాస్త్రప్రమాణపురస్సరముగ విమర్శించి నిర్ణయింపఁబడినదియు, బ్రహ్మ ప్రపంచమును సృజించునదియును, విష్ణువు లోకములను సంరక్షించునదియును, రుద్రుఁడు సంహరించుచున్నాఁడను నట్టి క్రియలున్ను, సర్వపురాణములందు నిర్ణయింపఁబడినదియున్ను, వేదముల యందు నిర్ణయింపఁబడినదియున్ను, ఉపనిషత్తులయొక్క సారభూతమయిన సిద్ధాంతమున్ను అంతయు శశవిషాణము— కుందేటికొమ్మువలె మిథ్యా భూతమే అని తాత్పర్యము. ౨౪-౨౭.

## సంకల్పాదిరూపమయిన మనస్సే సర్వానర్థములకు కారణము.

అవ. స్వాజ్ఞదృష్టిచేత ప్రసక్తమయిన స్వాతిరిక్తానర్థమునకు కారణభూతమయినది ఎయ్యది? అనువిషయమునకు సమాధానము చెప్పఁబడుచున్నది:—

దేహో౽హ మితి సంకల్పం తదంతఃకరణం స్మృతమ్. ౨౮
దేహో౽హ మితి సంకల్పం మహత్సంసార ఉచ్యతే,
దేహో౽హ మితి సంకల్పం తద్బంధమితి చోచ్యతే. ౨౯
దేహో౽హ మితి సంకల్పం తద్దుఃఖమితి చోచ్యతే,
దేహో౽హ మితి యద్జ్ఞానం తదేవ నరకం స్మృతమ్. ౩౦
దేహో౽హ మితి సంకల్పం జగత్సర్వ మితీర్యతే,
దేహో౽హ మితి సంకల్పో హృదయగ్రంథిరీరితః. ౩౧
దేహో౽హ మితి యద్జ్ఞానం తదేవాజ్ఞానముచ్యతే,
దేహో౽హ మితి యద్జ్ఞానం తదసద్భావమేవ వా. ౩౨

దేహో౽హ మితి యా బుద్ధిస్సా చావిద్యేతి భణ్యతే,
దేహో౽హ మితి యద్ జ్ఞానం తదేవ ద్వైతముచ్యతే. ౯౩
దేహో౽హ మితి సంకల్ప స్సత్యజీవ స్స ఏవహి,
దేహో౽హ మితి యద్ జ్ఞానం పరిచ్ఛిన్నమితీరితమ్. ౯౪
దేహో౽హ మితి సంకల్పో మహాపాపమితి స్ఫుటమ్,
దేహో౽హ మితి యా బుద్ధిస్తృష్ణాదోషామయః కిల. ౯౫
యత్కించిదపి సంకల్పం తాపత్రయ మితీరితమ్.

తా. ఈపాంచభౌతికమయిన దేహము నేనని తలంచుటయే 'అంతః కరణ' మని చెప్పఁబడుచున్నది. దేహమే నేనని తలంచుటయే మహాసంసార మనంబడును. దేహమే నేనని తలంచుట బంధమనియు, నరకమనియు, జగత్తనియు, హృదయగ్రంథియనియు, అజ్ఞానమనియు, అసద్భాగమనియు, అవిద్యయనియు, ద్వైతమనియు, సత్యజీవుఁడనియు, పరిచ్ఛిన్నమనియు, మహాపాపమనియు చెప్పఁబడుచున్నది. దేహమే నేనను బుద్ధి దోషనికారమయిన తృష్ణయనఁబడుచున్నది. దేహమే నేననియెడి సంకల్పము ఎంత అల్పముగ ఏర్పడినను అదియే తాపత్రయమును కలుగఁజేయునని ఎఱుంగవలయును. ౮౮-౯౫.

అవ. ఇట్టి సంకల్పమునకు మూలము ఏమనఁగా సంకల్ప మూలము కామమే యని చెప్పఁబడుచున్నది:—

కామం క్రోధం బంధనం సర్వదుఃఖం
విశ్వం దోషం కాలనానా స్వభావమ్,
యత్కించేదం సర్వసంకల్పజాలం
తత్కించేదం మానసం సౌమ్య విద్ధి. ౯౬

మనఏవ జగత్సర్వం మనఏవ మహారిపుః,
మనఏవహి సంసారో మనఏవ జగత్త్రయమ్. ౯౭
మనఏవ మహద్దుఃఖం మనఏవ జరాదికమ్,
మనఏవహి కాలం చ మనఏవ మలం తథా. ౯౮
మనఏవహి సంకల్పో మనఏవహి జీవకః,
మనఏవహి చిత్తం చ మనోఽహంకార ఏవచ. ౯౯
మనఏవ మహద్బంధం మనోఽన్తః కరణంచ తత్,
మనఏవహి భూమిశ్చ మనఏవహి తోయకమ్. ౧౦౦
మనఏవహి తేజశ్చ మనఏవ మరున్మహాన్,
మనఏవహి చాకాశం మనఏవహి శబ్దకమ్. ౧౦౧
స్పర్శం రూపం రసం గంధం కోశాః పంచ మనోభవాః,
జాగ్రత్స్వప్నసుషుప్త్యాది మనోమయ మితీరితమ్. ౧౦౨
దిక్పాలా వసవో రుద్రా ఆదిత్యాశ్చ మనోమయాః,
దృశ్యం జడం ద్వంద్వజాతమజ్ఞానం మానసం స్మృతమ్.
సంకల్పమేవ యత్కించి త్తత్త న్నాస్తీతి నిశ్చిను,
నాస్తి నాస్తి జగత్సర్వం గురుశిష్యాదికం న హి. ౧౦౪
ఇత్యుపనిషత్.

ఇతి తేజోబిందూపనిషది పంచమోఽధ్యాయః.

---

తా. కామక్రోధములే సర్వబంధములకును కారణభూతములగుచున్నవి. వివిధస్వభావముగల దోషములకును దుఃఖములకును కామమే మూలకారణమగుచున్నది. సర్వవిధములయిన సంకల్పజాత మెయ్యదిగలదో అది

అంతయు మానసమే. అనఁగా మనస్సంబంధమే అనియు తెలిసికొనుము. ౯౭. జగత్తంతయు మనస్సేగాని తద్భిన్నముగ జగత్తనునది లేదు. ఇట్టి మనస్సే మహాశత్రువు, మనస్సే సంసారము, మనస్సే మూఁడులోకములు, మనస్సే మహాదుఃఖము, మనస్సే జరారోగాదికము, మనస్సే కాలము, మనస్సే మలము, మనస్సే సంకల్పము, మనస్సే జీవుఁడు, మనస్సే చిత్తము, మనస్సే అహంకారము, మనస్సే బంధము, మనస్సే అంతఃకరణము, మనస్సే భూమి, జలము,అగ్ని,వాయువు, ఆకాశము అను పంచభూతములును,ఆభూతసంబంధ గుణములగు శబ్దస్పర్శరూపరసగంధతన్మాత్రలును అగుచున్నవి. అన్నప్రాణ మనోవిజ్ఞానానందమయములను పంచకోశములు మనస్సే యగుచున్నవి. జాగ్రత్స్వప్నసుషుప్త్యవస్థలు మనస్సే అగుచున్నవి. అష్టదిక్పాలకులు, అష్ట వసువులు, ఏకాదశరుద్రులు, ద్వాదశాదిత్యులు అంతయు మనోమయములే. దృశ్యము, జడము, శీతోష్ణాదిద్వంద్వములు, అజ్ఞానము ఇవి యన్నియును మనస్సే యగుచున్నవి. ప్రపంచమునం దెయ్యది యున్నదని తలంచుచున్నామో అది సంకల్పాత్మకమే. కావున లేనిదియే నిశ్చయించుకొనుము. జగత్తుగాని గురుశిష్యాదికముగాని వాస్తవముగ లేనే లేదు. లేనే లేదు. ౯౮-౧౦౮.

'ఇత్యుపనిషత్' అని చెప్పుట ౫-వ అధ్యాయము సమాప్తమాయెన దని సూచించుటకని యెఱుంగవలయును.

తేజోబిందూపనిషత్తునందు పంచమాధ్యాయము సమాప్తము.

# షష్ఠాధ్యాయము.

## అంతయు సచ్చిదానందమే.

అవ. అజ్ఞదృష్టిచేత వికల్పితమయిన నామరూపవికల్ప జాలమంతయు స్వజ్ఞదృష్టితో చూచినయెడల సచ్చిదానంద మయమగుచున్నది. పరమార్థదృష్టితో చూచినయెడల బ్రహ్మ ముకంటె వేఱయినది ఉన్నదనుటకే ప్రసక్తి లేదు. అజ్ఞదృష్టితో ఉన్నది లేదు అని ప్రసక్తించినది అంతయు అసత్తే. స్వాతిరిక్తమయిన అసత్తును నిరసించుటచేత సిద్ధమయిననిష్ప్రతియోగికబ్రహ్మమే మిగులుచున్నదనువిషయమును విస్తరించి చెప్పుటకు ఈ అధ్యాయము ప్రారంభించఁబడుచున్నది:—

ఋభుః:—

మూ. సర్వం సచ్చిన్మయం విద్ధి సర్వం సచ్చిన్మయం తతమ్,
సచ్చిదానంద మద్వైతం సచ్చిదానంద మవ్యయమ్. ౧
సచ్చిదానందమాత్రం హి సచ్చిదానంద మన్యకమ్,
సచ్చిదానందరూపోఽహం సచ్చిదానందమేవ ఖమ్. ౨
సచ్చిదానందమేవ త్వం సచ్చిదానందకో ఽస్మ్యహమ్,

తా. అంతయు సచ్చిన్మయమని ఎఱుఁగుము. వ్యాపించియున్నది అంతయు సచ్చిన్మయమే. అంతయు సచ్చిదానందమయమయిన అద్వైతమే. అంతయు సచ్చిదానందమయమయినది వ్యయరహితమయినది. అంతయు సచ్చిదానందమాత్రమే. ఇతరమయినది అంతయు సచ్చిదానందమే. నేను

సచ్చిదానందరూపుఁడను, ఆకాశము సచ్చిదానందరూపము, నీవు సచ్చిదానందస్వరూపుఁడవు. నేను సచ్చిదానందరూపుఁడను అగుచున్నాను. చెప్పిన విషయమునే మఱల చెప్పుచుండుటచేత పునరుక్తివచ్చినను శిష్యబోధార్థము చెప్పఁబడినదగుటచేత విషయము బోధించుటయే ప్రధానమను తలంపుతో ఇటుల శ్రుతి ప్రతిపాదించుచున్నది. ౧-౨.

## అంతయు బ్రహ్మము.

అవ. సచ్చిదానందబ్రహ్మముకంటె వ్యతిరేకముగ ఏమియులేదని చెప్పుచున్నాఁడు:—

న మనో బుద్ధ్యహంకార చిత్తసంఘాతికా అమీ. 3
న త్వం నాహం న చాన్యం వా సర్వం బ్రహ్మైవ కేవలమ్,
న వాక్యం న పదం వేదం నాక్షరం న జడం క్వచిత్. ర
న మధ్యం నాది నాన్తం వా న సత్యం న నిబంధనమ్,
న దుఃఖం న సుఖం భావం న మాయా ప్రకృతిస్తథా. ౫
న దేహం న సుఖం ఘ్రాణం న జిహ్వా నచ తాలునీ,
న దంతోష్ఠౌ లలాటంచ నిశ్వాసోచ్ఛ్వాస ఏవచ. ౬
న స్వేద మస్థి మాంసంచ న రక్తం నచ మూత్రకమ్,
న దూరం నాంతికం నాంగం నోదరం న కిరీటకమ్. ౭
న హస్తపాదచలనం న శాస్త్రం నచ శాసనమ్,
న వేత్తా వేదనం వేద్యం న జాగ్రత్స్వప్నసుప్తయః. ౮
తుర్యాతీతం న మే కించిత్సర్వం సచ్చిన్మయం తతమ్,
నాధ్యాత్మికం నాధిభూతం నాధిదైవం న మాయికమ్. ౯
న విశ్వ స్తైజసః ప్రాజ్ఞో విరాట్ సూత్రాత్మకేశ్వరాః,

న గమాగమ చేష్టాచ న నష్టం న ప్రయోజనమ్. ౧౦
త్యాజ్యంగ్రాహ్యంనదూష్యంవాహ్యా మేధ్యా మేధ్యకంతథా,
న పీనం న కృశం క్లేదం న కాలం దేశభాషణమ్. ౧౧
న సర్వం న భయం ద్వైతం న వృక్ష స్తృణపర్వతాః,
న ధ్యానం యోగసంసిద్ధి ర్న బ్రహ్మక్షత్రవైశ్యకమ్. ౧౨
న పక్షీ న మృగో నాంగీ న లోభో మోహ ఏవచ,
న మదో నచ మాత్సర్యం కామక్రోధాదయ స్తథా. ౧౩
న స్త్రీ శూద్ర బిడాలాది భక్ష్యభోజ్యాదికం చ యత్,
న ప్రౌఢహీనో నాస్తిక్యం న వార్తావసరోఽస్తి హి. ౧౪

తా. సచ్చిదానంద బ్రహ్మముకంటె భిన్నముగ మనస్సుగాని, బుద్ధి అహంకార చిత్తములుగాని, దేహముగాని లేవు. సచ్చిదానందబ్రహ్మముకంటె భిన్నముగ నీవుగాని నేనుగాని ఇతరముగాని లేదు. అంతయు కేవలము బ్రహ్మమాత్రమే. ఆసచ్చిదానంద బ్రహ్మముకంటె భిన్నముగ వాక్యముగాని, పదముగాని, వేదముగాని, అక్షరముగాని, జడముగాని లేదు. మఱియు మధ్య ముగాని, ఆదిగాని, అంతముగాని, సత్యముగాని, నియమముగాని, సుఖము గాని, దుఃఖముగాని, భావముగాని, మాయగాని, ప్రకృతిగాని, దేహముగాని, ముఖము, ముక్కు, నాలుక, తాలువులు, దంతములు, ఓష్ఠములు, లలాటము గాని ఉచ్ఛ్వాసనిశ్వాసములుగాని లేవు. చెమటగాని ఎముకలుగాని మాం సముగాని రక్తముగాని మూత్రముగాని లేదు. మఱియు దూరముగాని సమీప ముగాని అవయవముగాని, ఉదరముగాని, కిరీటముగాని హస్తపాదచలనము గాని శాస్త్రముగాని శాసనముగాని వేత్తకాని, వేద్యముగాని వేదనముగాని జాగ్రత్స్వప్నసుషుప్తులుగాని ఏమియు లేవు. తుర్యాతీతమునిగాని మఱేమి యుంలేదు. అంతయు సచ్చిన్మయమే. ఆధ్యాత్మిక-ఆధిభౌతిక-ఆధిదైవిక ములుగాని, మాయగాని, విశ్వ - తైజస - ప్రాజ్ఞులుగాని, విరాట్, సూత్రాత్మ,

ఈశ్వరులుగాని ఏమియును లేవు. మఱియు గమనాగమన చేష్టలుగాని, నష్టము గాని, ప్రయోజనముగాని, త్యాజ్యముగాని, గ్రాహ్యముగాని, దూష్యముగాని, పవిత్రముగాని, అపవిత్రముగాని, పీనముగాని, కృశముగాని, క్లేదముగాని, కాల ముగాని, దేశముగాని, భాషణముగాని, భయముగాని, ద్వైతముగాని, వృక్ష ముగాని, తృణముగాని, పర్వతములుగాని ఏమియును లేవు. మఱియు ధ్యానము గాని, యోగసంసిద్ధిగాని, బ్రహ్మక్షత్ర వైశ్యజాతులుగాని పక్షులుగాని మృ గములుగాని మనుష్యులుగాని లోభముగాని మోహముగాని మదమాత్సర్య ములుగాని కామక్రోధాదులుగాని స్త్రీగాని, శూద్రులుగాని, బిడాలాదులు గాని, భక్ష్యభోజ్యాదికముగాని, ప్రౌఢుడుగాని, హీనుడుగాని, నాస్తిక్యము గాని, వార్తగాని, అవసరముగాని ఏమియు లేదు. ౩-౧౪.

న లౌకికో న లోకో వా న వ్యాపారో న మూఢతా,
న భోక్తా భోజనం భోజ్యం న మాతృ మాన మేయకమ్.
న శత్రు మిత్ర పుత్రాది ర్న మాతా న పితా స్వసా,
న జన్మ న మృతిర్వృద్ధి ర్న దేహోఽహమితి భ్రమః. ౧౬
న శూన్యం నాపి చాశూన్యం నా న్తఃకరణ సంసృతిః,
న రాత్రి ర్న దివా న క్తం న బ్రహ్మా న హరి శ్శివః. ౧౭
న వార పక్ష మాసాది వత్సరం నచ చంచలమ్,
న బ్రహ్మలోకో వైకుంఠం న కైలాసో న చాన్యకః. ౧౮
న స్వర్గం నచ దేవేంద్రో నాగ్నిలోకో న చాగ్నికః,
న యమో యమలోకో వా న లోకా లోకపాలకాః. ౧౯
న భూర్భువస్స్వ స్త్రైలోక్యం న పాతాలం న భూతలమ్,
నావిద్యా నచ విద్యా చ న మాయా ప్రకృతిర్జడా. ౨౦
న స్థిరం క్షణికం నాశం న గతి ర్న చ ధావనమ్,
న ధ్యాతవ్యం నమే స్నానం న మంత్రో న జపః క్వచిత్.

న పదార్థం న పూజార్ఘ్యం నాభిషేకం న చార్చనమ్,
న పుష్పం న ఫలం పత్రం గంధపుష్పాదిధూపకమ్. ౨౨
న స్తోత్రం న నమస్కారో న ప్రదక్షిణ మణ్వపి,
న ప్రార్థనా పృథగ్భావో న హవిర్నాగ్నివందనమ్. ౨౩
న హోమో నచ కర్మాణి న దుర్వాక్యం సుభాషణమ్,
న గాయత్రీ న వా సంధి ర్నమనస్యం న దుఃస్థితిః. ౨౪
న దురాశా న దుష్టాత్మా న చండాలో న పౌల్కసః,
న దుస్సహం దురాలాపం న కిరాతో న కైతవమ్. ౨౫
న పక్షపాతం పక్షం వా న విభూషణతస్కరౌ,
న చ దంభో డాంభికో వా న హీనో నాధికో నరః. ౨౬

తా. సచ్చిదానందముకంటె విభిన్నముగ లౌకికముగాని, లోకములు గాని, వ్యాపారముగాని, మూఢత్వముగాని, భోక్తగాని, భోజనముగాని, భోజ్యముగాని, మాతృమానమేయములుగాని, శత్రుమిత్రపుత్రాదులుగాని, మాతృపితృ స్వస్రలుగాని, జన్మవృద్ధి మరణములుగాని, దేహమే నేనను భ్రమ గాని లేదు. మఱియు శూన్యముగాని, అశూన్యముగాని, అంతఃకరణముగాని, సంసారముగాని, రాత్రిగాని, పగలుగాని, బ్రహ్మావిష్ణు రుద్రులుగాని, వారపక్ష మాస సంవత్సరములుగాని, చంచలముగాని లేదు. మఱియు బ్రహ్మలోక వైకుంఠ కైలాసములుగాని, ఇతరలోకములుగాని, స్వర్గముగాని, దేవేంద్రుఁడుగాని, అగ్నిగాని, అగ్నిలోకముగాని, యముఁడుగాని, యమలోకము గాని, లోకములుగాని, లోకపాలకులుగాని, భూర్భువస్సువర్లోకములుగాని, పాతాళముగాని, భూలోకముగాని, అవిద్యగాని, విద్యగాని, మాయగాని, జడప్రకృతిగాని, స్థిరమయినదిగాని, క్షణికమయినదిగాని, నశించునదిగాని, గతి గాని, ధావనము (పరుగెత్తుట) గాని, ధ్యానించదగినదిగాని, స్నానముగాని,

మంత్రముగాని, జపముగాని, పదాపూజార్హమయినదిగాని, అభిషేకముగాని, అర్చనముగాని, పుష్పముగాని, ఫలముగాని, పత్రముగాని, గంధపుష్పధూప దీపములుగాని, స్తోత్రనమస్కార ప్రదక్షిణములుగాని కొంచెమైనను లేవు. మఱియు ప్రార్థనముగాని, పృథగ్భావముగాని, హవిస్సుగాని, అగ్నిపూజగాని, హోమముగాని, కర్మలుగాని, దుర్వాక్య సుభాషితములుగాని, గాయత్రిగాని, సంధ్యగాని, నమస్కరించుటగాని, దుఃస్థితిగాని, దురాశగాని, దుష్టాత్మకుఁడు గాని, చండాలుఁడుగాని, పౌల్కసుఁడుగాని లేఁడు. మఱియు దుస్సహము గాని, దురాలాపము (చెడుమాటలు)గాని, కిరాతుఁడుగాని, కైతవము (మోసము)గాని, పక్షపాతముగాని, పక్షముగాని, విభూషణముగాని, తస్కరుఁడుగాని, డంబముగాని, డాంభికుఁడుగాని, హీనుఁడుగాని, అధికుఁడుగాని లేరు. ౧౯-౨౬.

నైకం ద్వయం త్రయం తుర్యం న మహత్త్వం నచాల్పతా,
న పూర్ణం న పరిచ్ఛిన్నం న కాశీ న వ్రతం తపః. ౨౭
న గోత్రం న కులం సూత్రం న విభుత్వం న శూన్యతా,
న స్త్రీ న యోషి న్నోవృద్ధా న కన్యా న వితంతుతా. ౨౮
న సూతకం న జాతం వా నాన్తర్ముఖ సువిభ్రమః,
న మహావాక్యమైక్యం వా నాణిమాది విభూతయః. ౨౯
సర్వం చైతన్యమాత్రత్వాత్సర్వదోష స్సదా నహి,
సర్వం సన్మాత్రరూపత్వా త్సచ్చిదానంద మాత్రకమ్. ౩౦
బ్రహ్మైవ సర్వం నాన్యోఽస్తి తదహం తదహం తథా,
తదేవాహం తదేవాహం బ్రహ్మైవాహం సనాతనమ్. ౩౧
బ్రహ్మైవాహం న సంసారీ బ్రహ్మైవాహం న మే మనః,
బ్రహ్మైవాహం న మే బుద్ధిః బ్రహ్మైవాహంన చేంద్రియమ్.
బ్రహ్మైవాహం న దేహోఽహం బ్రహ్మైవాహం న గోచరః,

బ్రహ్మైవాహం న జీవోఽహం బ్రహ్మైవాహం న భేదభూః.
బ్రహ్మైవాహం జడో నాహ మహం బ్రహ్మ న మే మృతిః,
బ్రహ్మైవాహం నచ ప్రాణో బ్రహ్మైవాహం పరాత్పరః. 38

తా. అంతయు సచ్చిదానందమయమేగాని రెండనిగాని మూఁడనిగాని, నాల్గనిగాని ఏమియులేదు. మహత్త్వముగాని, అల్పత్వముగాని, పూర్ణత్వముగాని, పరిచ్ఛిన్నముగాని, కాశీక్షేత్రమనిగాని, వ్రతమనిగాని, తపస్సనిగాని, గోత్రమనిగాని, కులమనిగాని, సూత్రమనిగాని, విభుత్వమనిగాని, శూన్యత్వమనిగాని లేదు. మఱియు స్త్రీయనిగాని (స్త్రీయనఁగా గర్భమును ధరించనర్హతగల యూఁడుది), యోషిత్తనిగాని (యోషిత్తనఁగాఁ బురుషునితో గూఁడికొనియుండునది.) వృద్ధయనిగాని, కన్యయనిగాని, నిశంతువనిగాని, సూతకమనిగాని, జాతమనిగాని, అన్తర్ముఖమనిగాని, విలాసమనిగాని, మహావాక్యములనిగాని, ఐక్యమనిగాని, అణిమాద్యైశ్వర్యములనిగాని ఏమియు లేదు. ౨౭-౨౯. అంతయు చైతన్యమాత్రమే యగుటచేత సర్వదోషము లనునవియే లేవు. అంతయు సన్మాత్రరూపమే యగుటచేత సచ్చిదానందమే యగుచున్నది. అంతయు బ్రహ్మమే. ఇతరమయినది ఏమియు లేదు. అట్లే ఆబ్రహ్మము నేను, ఆబ్రహ్మము నేను, ఆబ్రహ్మమే నేను, ఆబ్రహ్మమే నేను, ఆసనాతనమయిన బ్రహ్మమే నేను, బ్రహ్మమే నేను, నేను సంసారినిగాను, బ్రహ్మమే నేను, నేను మనస్సుగాను, బ్రహ్మమే నేను, నాకు బుద్ధిలేదు, బ్రహ్మమే నేను, నాకు ఇంద్రియములు లేవు, బ్రహ్మమే నేను, నేను దేహముగాను, బ్రహ్మమే నేను, నేను ఇంద్రియగోచరుఁడను కాను, బ్రహ్మమే నేను, నేను జీవుఁడనుగాను, బ్రహ్మమే నేను, భేదమునకు స్థానభూతుఁడను నేను గాను, బ్రహ్మమే నేను, జడాత్మకుఁడను గాను, నేను బ్రహ్మము, నాకు మరణము లేదు, బ్రహ్మమే నేను, నాకు ప్రాణము లేదు, బ్రహ్మమే నేను, నేను పరాత్పరుఁడను. ౩౦-౩౮.

ఇదం బ్రహ్మ పరం బ్రహ్మ సత్యం బ్రహ్మ ప్రభుర్హి సః,
కాలో బ్రహ్మ కలా బ్రహ్మ సుఖం బ్రహ్మ స్వయంప్రభమ్. ౩౫
ఏకం బ్రహ్మ ద్వయం బ్రహ్మ మోహో బ్రహ్మశమాదికమ్,
దోషో బ్రహ్మ గుణో బ్రహ్మ దమశ్శాన్తం విభుః ప్రభుః. ౩౬
లోకో బ్రహ్మ గురుర్బ్రహ్మ శిష్యో బ్రహ్మ సదాశివః,
పూర్వం బ్రహ్మ పరం బ్రహ్మ శుద్ధం బ్రహ్మ శుభాశుభమ్. ౩౭
జీవ ఏవ సదా బ్రహ్మ సచ్చిదానంద మస్మ్యహమ్,
సర్వం బ్రహ్మమయం ప్రోక్తం సర్వం బ్రహ్మమయం జగత్.
స్వయం బ్రహ్మ న సందేహః స్వస్మాదన్యన్న కించన,
సర్వమాత్మైవ శుద్ధాత్మా సర్వం చిన్మాత్ర మద్వయమ్. ౩౮
నిత్యనిర్మలరూపాత్మా హ్యాత్మనోఽన్యన్న కించన,

తా. ఈగనంబడుచున్నదియు ఇంతకంటె పరమయినదియు బ్రహ్మము, సత్యము బ్రహ్మము, బ్రహ్మము ప్రభువు, కాలము బ్రహ్మము, కల బ్రహ్మము, సుఖము స్వయంప్రభమగు బ్రహ్మము,ఏకము బ్రహ్మము, ద్వయము బ్రహ్మము, మోహము, శమదమాదికము బ్రహ్మమే, దోషము గుణము కూడ బ్రహ్మమే, దమము శాంతము విభువు ప్రభువు బ్రహ్మమే, లోకము గురువు శిష్యుఁడు సదాశివుఁడు అంతయు బ్రహ్మము, పూర్వము పరము శుద్ధము శుభాశుభము అంతయు బ్రహ్మము, జీవుఁడు ఎల్లప్పుడు బ్రహ్మమే, నేను సచ్చిదానందరూపుఁడ నగుచున్నాఁడను, అంతయు బ్రహ్మమే, జగత్తంతయు బ్రహ్మమయమే, నేను బ్రహ్మము. ఇందు సందేహము లేదు. నాకంటె వేఱయినది కొంచెమైనను లేదు. అంతయు ఆత్మయే, అంతయు శుద్ధాత్మయే, అంతయు అద్వితీయమయినచిన్మాత్రమే, అంతయు నిత్యనిర్మలరూపమయిన ఆత్మసంబంధమయినది, ఆత్మకంటె వేఱుగ కొంచెమైనను లేదు.

## బ్రహ్మము నిష్ప్రతియోగిక స్వమాత్రము.

అవ. స్వాజ్ఞదృష్టి వికల్పితమయిన జగత్తునకు పరిచ్ఛిన్నత్వమును, తదధిష్ఠానమయిన బ్రహ్మము త్రివిధ పరిచ్ఛేదశూన్యమనియు, వాస్తవముగ బ్రహ్మముకంటె వేఱయినది నిరసించదగినదనియు, బ్రహ్మము నిష్ప్రతియోగిక స్వమాత్రమనియు నిర్ణయించుచున్నాఁడు:—

అణుమాత్రలసద్రూప మణుమాత్ర మిదం జగత్. ౨౦
అణుమాత్రం శరీరం వా హ్యణుమాత్ర మసత్యకమ్,
అణుమాత్ర మచింత్యంవా చింత్యంవా హ్యణుమాత్రకమ్.
బ్రహ్మైవ సర్వం చిన్మాత్రం బ్రహ్మమాత్రం జగత్త్రయమ్,
ఆనందం పరమానంద మన్యత్కించి న్నకించన. ౨౧
చైతన్యమాత్రమోంకారం బ్రహ్మైవ సకలం స్వయమ్,
అహమేవ జగత్సర్వ మహమేవ పరం పదమ్. ౨౨
అహమేవ గుణాతీత అహమేవ పరాత్పరః,
అహమేవ పరంబ్రహ్మ అహమేవ గురోర్గురుః. ౨౩
అహమేవాఖిలాధార అహమేవ సుఖాత్సుఖమ్,
ఆత్మనోఽన్యజ్జగన్నాస్తి ఆత్మనోఽన్యత్సుఖం నచ. ౨౪
ఆత్మనోఽన్యా గతిర్నాస్తి సర్వమాత్మమయం జగత్,
ఆత్మనోఽన్యన్నహి క్వాపి ఆత్మనోఽన్యత్తృణం నహి.
ఆత్మనోఽన్యత్తుషం నాస్తి సర్వమాత్మమయం జగత్,
బ్రహ్మమాత్రమిదం సర్వం బ్రహ్మమాత్ర మసన్నహి. ౨౫
బ్రహ్మమాత్రం శ్రుతం సర్వం స్వయం బ్రహ్మైవ కేవలమ్,

బ్రహ్మమాత్రం వృతం సర్వం బ్రహ్మమాత్రం రసం సుఖమ్.
బ్రహ్మమాత్రం చిదాకాశం సచ్చిదానంద మద్వయమ్,
బ్రహ్మణోఽన్యతరన్నాస్తి బ్రహ్మణోఽన్యజ్జగన్నచ. ౨౭
బ్రహ్మణోఽన్యదహం నాస్తి బ్రహ్మణోఽన్యత్ఫలం నహి,
బ్రహ్మణోఽన్యత్తృణం నాస్తి బ్రహ్మణోఽన్యత్పదం నహి.
బ్రహ్మణోఽన్యద్గురుర్నాస్తి బ్రహ్మణోఽన్యదసద్వపుః,
బ్రహ్మణోఽన్యన్న చాహంతా త్వత్తేదంతే నహి క్వచిత్.

తా. అణుమాత్రరూపముగ భాసించుచున్న యీజగత్తు అణుమాత్రమే, శరీరము అణుమాత్రమే, అణుమాత్రమైనది సత్యము కాఁజాలదు. అణుమాత్రమయిన జగత్తు చింతించఁదగినది కాదు. అణుమాత్రమయిన జగత్తు చింత్యము—అనఁగా సంశయాస్పదముకాని పారమార్థికముకాదు. అంతయు చిన్మాత్రమయిన బ్రహ్మమే, ముల్లోకములున్నూ బ్రహ్మమే, అంతయు ఆనందరూపము, పరమానందరూపము, అంతకంటె వేఱయినది. కొంచెమయినను (వాస్తవముగ) లేదు, ఓంకారము చైతన్యమాత్రమే, అంతయు స్వయముగ బ్రహ్మమే, జగత్తంతయు నేనే, నేను పరమపదము. ౨౦-౨౩. నేనే గుణాతీతుఁడను, నేనే పరాత్పరుఁడను, నేనే పరబ్రహ్మము, నేనే గురువునకు గురువు. ౨౪. నేనే సకలమునకు ఆధారభూతుఁడను, నేనే సుఖముకంటె సుఖస్వరూపుఁడను, ఆత్మభూతుఁడనగు నాకంటె జగత్తనునది లేదు, నాకంటె వేఱుగ సుఖమనునది లేదు. ౨౫. నాకంటె వేఱయినగతి లేదు, జగత్తంతయు ఆత్మమయమే, ఎక్కడను ఆత్మకంటె వేఱయినది లేదు. ఆత్మకంటె వేఱుగ తృణమైనను లేదు. ౨౬. ఆత్మకంటె వేఱుగ తుషమైనను (తుషమనఁగా పొట్టు) లేదు. జగత్తంతయు ఆత్మమయమే, ఇది అంతయు బ్రహ్మమే, బ్రహ్మమేగాని అసత్తుమాత్రము

కాదు. ౪౭. శ్రుతమంతయు (శ్రుతమనఁగా చదువఁబడిన అధ్యయనము) బ్రహ్మమే, నేను కేవలబ్రహ్మమే, పఠింపఁబడినదియు బ్రహ్మమే, రసము సుఖము అంతయు బ్రహ్మమే. ౪౮. సచ్చిదానందమును అద్వయమును అగు చిదాకాశము బ్రహ్మమే, బ్రహ్మముకంటె వేఱయినది లేదు. బ్రహ్మముకంటె వేఱుగ జగత్తనునది లేదు. ౪౯. బ్రహ్మముకంటె వేఱుగ నేను లేను. బ్రహ్మముకంటె వేఱుగ ఫలముగాని, తృణముగాని, గురువుగాని, దేహము గాని, అహంకారముగాని లేదు. నీవనిగాని ఇదియనిగాని బ్రహ్మముకంటె వేఱుగ ఏమియులేదు. ౫౦-౫౧.

స్వయం బ్రహ్మాత్మకం విద్ధి స్వస్మాదన్య న్నకించన,
యత్కించిద్దృశ్యతే లోకే యత్కించిద్భాష్యతే జనైః. ౫౨
యత్కించిద్భుజ్యతే క్వాపి తత్సర్వమసదేవహి,
కర్తృభేదం క్రియాభేదం గుణభేదం రసాదికమ్. ౫౩
లింగభేద మిదం సర్వమసదేవ సదా సుఖమ్,
కాలభేదం దేశభేదం వస్తుభేదం జయాజయమ్. ౫౪
యద్యద్భేదం చ తత్సర్వ మసదేవహి కేవలమ్,
అసదంతఃకరణక మసదేవేంద్రియాదికమ్. ౫౫
అసత్ప్రాణాదికం సర్వం సంఘాతమసదాత్మకమ్,
అసత్యం పంచకోశాఖ్య మసత్యం పంచదేవతాః. ౫౬
అసత్యం షడ్వికారాది అసత్య మరివర్గకమ్,
అసత్యం షడృతుశ్చైవ అసత్యం షడ్రసా స్తథా. ౫౭
సచ్చిదానందమాత్రోఽహ మనుత్పన్నమిదం జగత్,
ఆత్మైవాహం పరంస త్యం నాన్యాస్సంసారదృష్టయః. ౫౮
సత్యమానందరూపోఽహం చిద్ఘనానందవిగ్రహః,

అహమేవ పరానంద అహమేవ పరాత్పరః. ౫౯
జ్ఞానాకారమిదం సర్వం జ్ఞానానందోఽహమద్వయః,
సర్వప్రకాశరూపోఽహం సర్వాభావస్వరూపకః. ౬౦
అహమేవ సదా భామీత్యేవం రూపం కుతోఽప్యసత్,
త్వమిత్యేవం పరంబ్రహ్మ చిన్మయానందరూపవాన్. ౬౧

తా. నేను బ్రహ్మాత్మకమని ఎఱుంగుము, నాకంటె వేఱుగ కొంచెమైనను లేదు. లోకమునందు జనులచేత చూడఁబడుచున్నది, పలుకఁబడుచున్నది, వినఁబడుచున్నది అంతయు అసత్తు అని ఎఱుంగుము. లోకంబునందు వ్యవహారదశయందు గనంబడుచున్న కర్తృభేదము, గుణభేదము, క్రియాభేదము, రసాదిభేదము, లింగభేదము,సుఖము మున్నగునది అంతయు అసత్తు అని తెలిసికొనుము. లోకమునందు గనంబడుచున్న కాలభేద, వస్తుభేద, దేశభేదములు, జయాజయములు అను భేదములు ఎయ్యవి కలవో అవి యన్నియు అసత్తని ఎఱుంగుము. అంతఃకరణము, ఇంద్రియాదికములు, ప్రాణాదులు, ప్రాణేంద్రియాదిసంఘాతము (దేహము) అంతయు అసత్తు. అన్నమయాది పంచకోశములు అసత్యము, పంచదేవతలు అసత్యము, షడ్వికారములు, కామక్రోధాద్యరిషడ్వర్గము, వసంతాదిషడృతువులు, తీపు పులుపు మున్నగు షడ్రసములు ఇవి అన్నియు అసత్యములని ఎఱుంగుము. ౫౭-౬౧. నేను సచ్చిదానందమాత్రుఁడను,ఈజగత్తు అనునది పుట్టనేలేదు. ఆత్మయగునేను మాత్రమే పరమయినసత్యము, సంసారదృష్టులు సత్యము కావు. ఆనందరూపుఁడనగు నేను మాత్రమే సత్యము, నేను చిజ్ఞానానందస్వరూపుఁడను, నేనే పరానందము, నేనే పరాత్పరుఁడను, ఇది అంతయు జ్ఞానస్వరూపము, అద్వయుండనగు నేను జ్ఞానానందస్వరూపుఁడను, నేనే సర్వప్రకాశస్వరూపుఁడను, నేనే సర్వాభావస్వరూపుఁడను, నేనే సర్వదా ప్రకాశించుచున్నవాఁడను, నేనే ఇట్టి రూపుఁడనయియుండఁగా అసత్తనునది ఎక్కడిది?

నీవున్నూ పరబ్రహ్మస్వరూపుఁడవు. నీవు చిన్మయానందమే రూపముగాఁ గలవాఁడవు. ౫౮-౬౧.

చిదాకారం చిదాకాశం చిదేవ పరమం సుఖమ్,
ఆత్మైవాహమసన్నాహం కూటస్థోఽహం గురుః పరః. ౬౨
సచ్చిదానందమాత్రోఽహ మనుత్పన్నమిదం జగత్,
కాలం నాస్తి జగన్నాస్తి మాయాప్రకృతిరేవ న. ౬౩
అహమేవ హరిస్సాక్షా దహమేవ సదాశివః,
శుద్ధచైతన్యభావోఽహం శుద్ధసత్త్వానుభావనః. ౬౪
అద్వయానందమాత్రోఽహం చిద్ఘనైకరసోఽస్మ్యహమ్,
సర్వం బ్రహ్మైవ సతతం సర్వం బ్రహ్మైవ కేవలమ్. ౬౫
సర్వం బ్రహ్మైవ సతతం సర్వం బ్రహ్మైవ చేతనమ్,
సర్వాంతర్యామిరూపోఽహం సర్వసాక్షిత్వలక్షణః. ౬౬
పరమాత్మా పరంజ్యోతిః పరంధామ పరాగతిః,
సర్వవేదాంతసారోఽహం సర్వశాస్త్రసునిశ్చితః. ౬౭
యోగానందస్వరూపోఽహం ముఖ్యానందమహోదయః.
సర్వజ్ఞానప్రకాశోఽస్మి ముఖ్యవిజ్ఞానవిగ్రహః. ౬౮
తుర్యాతుర్యప్రకాశోఽస్మి తుర్యాతుర్యాదివర్జితః,
చిదక్షరోఽహం సత్యోఽహం వాసుదేవోఽజరోఽమరః.
అహం బ్రహ్మ చిదాకాశం నిత్యం బ్రహ్మ నిరంజనమ్,
శుద్ధం బుద్ధం సదాముక్త మనామక మరూపకమ్. ౭౦
సచ్చిదానందరూపోఽహ మనుత్పన్నమిదం జగత్,
సత్యాసత్యం జగన్నాస్తి సంకల్పకలనాదికమ్. ౭౧
నిత్యానందమయం బ్రహ్మ కేవలం సర్వదా స్వయమ్,

అనన్తమవ్యయం శాంత మేకరూప మనామయమ్. ౨౧

తా. చిదాకారమును, చిదాకాశమును, పరమసుఖరూపమయిన చిత్తన్మాత్ర అగు ఆత్మయే నేను. అసత్తును కాఁజాలను. నేను కూటస్థుఁడను, పరమగురువును. ౧౨. నేను సచ్చిదానందమాత్రుఁడను, జగత్తనునది పుట్టనే లేదు. కాలమనిగాని, జగత్తనిగాని, మాయాప్రకృతియనిగాని లేదు. ౧౩. నేనే సాక్షాద్విష్ణుస్వరూపుఁడను, నేనే సదాశివుఁడను, నేను శుద్ధచైతన్య భావముగలవాఁడను, శుద్ధసత్త్వానుభావముగలవాఁడను నేను. ౧౪. నేను అద్వయానందమాత్రుఁడను, నేను చిద్ఘనైకరసుఁడను అగుచున్నాఁడను. అంతయు ఎల్లప్పుడు బ్రహ్మమే, అంతయు కేవలము బ్రహ్మస్వరూపమే. ౧౫. అంతయు ఎల్లప్పుడు బ్రహ్మమే, చైతన్యరూపమగు బ్రహ్మమే అంతయు అగుచున్నది. సర్వసాక్షిస్వరూపమే లక్షణముగాఁగల నేను సర్వాంతర్యామి రూపుఁడను. ౧౬. సర్వోపనిషత్సిద్ధాంతసారభూతుఁడనగు నేను పరమాత్మయు, పరంజ్యోతియు, పరంధాముఁడును, పరాగతియు, సర్వశాస్త్రములందును నిశ్చయింపఁబడినవాఁడను అగుచున్నాఁడను. ౧౭. యోగానందస్వరూపుఁడనగు నేను ముఖ్యానందమే మహోదయముగాఁగలవాఁడను. మఱియు సర్వజ్ఞాన ములను ప్రకాశింపఁజేయువాఁడనగుచున్నాఁడను. ముఖ్యవిజ్ఞానమే స్వరూ పముగాఁగలవాఁడ నగుచున్నాఁడను. ౧౮. తుర్యాతుర్యాది వర్జితుఁడనగు నేను తుర్యాతుర్యాదికమును ప్రకాశింపఁజేయువాఁడ నగుచున్నాఁడను. చిత్స్వరూపుఁడనగు నేను అక్షరుఁడను, సత్యుఁడను, వాసుదేవుఁడను, అజరుఁ డను (ముసలితనము లేనివాఁడను), అమరుఁడను (మరణములేనివాఁడను) అగు చున్నాఁడను. ౧౯. బ్రహ్మమగు నేను చిదాకాశుఁడను, నిత్యుఁడను, నిరం జనుఁడను, శుద్ధుఁడను, బుద్ధుఁడను, సదాముక్తుఁడను, నామరూపవివర్జితుఁ డను అగుచున్నాఁడను. ౨౦. నేను సచ్చిదానందరూపుఁడను, ఈజగత్తు పుట్టనే లేదు. సత్యాసత్యమగు జగత్తుగాని, సంకల్పకలనాదికముగాని

లేదు. ౨౧. కేవలబ్రహ్మ మెట్టిదనిన చెప్పఁబడుచున్నది:—బ్రహ్మము నిత్యానందమయము, మఱియు సర్వకాలములందు కేవలము, అనంతము, అవ్యయము—నాశము లేనిది, శాంతము, ఏకరూపము, అనామయము అని ఎఱుఁగవలయును. ౨౨.

### స్వాతిరిక్తముగ ప్రపంచము అసత్తు.

అవ. పరిచ్ఛిత్తి, నాశము మున్నగునవి కలిగియుండుట చేత అనేకత్వము ప్రాప్తించుచుండఁగా అనంతము మున్నగు విశేషణములు గలది వాస్తవముగ ఉండనే ఉండదు. ఆత్మ కంటె భిన్నముగ అనంతాదివిశేషణములుగల వస్తువు ఉండ వచ్చు నని భ్రాంతికలిగినయెడల అది అసత్తని ఎఱుఁగుము అని చెప్పఁబడుచున్నది:—

మత్తోఽన్యదస్తిచేన్మిథ్యా యథా మరుమరీచికా,
వంధ్యాకుమారవచనే భీతిశ్చేదస్తి కించన. ౨౩
శశశృంగేణ నాగేంద్రో మృతశ్చేజ్జగదస్తి తత్,
మృగతృష్ణాజలం పీత్వా తృప్తశ్చేదస్త్విదం జగత్. ౨౪
నరశృంగేణ నష్టశ్చేత్కశ్చిదస్త్విదమేవహి,
గంధర్వనగరే సత్యే జగద్భవతి సర్వదా. ౨౫
గగనే నీలిమా సత్యే జగత్సత్యం భవిష్యతి,
శుక్తికారజతం సత్యం భూషణం చేజ్జగద్భవేత్. ౨౬
రజ్జుసర్పేణ దష్టశ్చేన్నరో భవతు సంసృతిః,
జాతరూపేణ బాణేన జ్వాలాగ్నౌ నాశితే జగత్. ౨౭

వింధ్యాటవ్యాం పాయసాన్నమస్తిచేజ్జగదుద్భవః,
రంభా స్తంభేన కాష్ఠేన పాకే సిద్ధే జగద్భవేత్. ౨౮
సద్యఃకుమారికారూపైః పాకే సిద్ధే జగద్భవేత్,
చిత్రస్థదీపైస్తమసో నాశశ్చేదస్త్విదం జగత్. ౨౯
మాసాత్పూర్వం మృతో మర్త్యో హ్యాగతశ్చేజ్జగద్భవేత్,
తక్రం క్షీరస్వరూపం చేత్ క్వచిన్నిత్యం జగద్భవేత్. ౩౦
గోస్తనాదుద్భవం క్షీరం పునరారోపణే జగత్,
భూరజోఽబ్ధౌ సముత్పన్నే జగద్భవతు సర్వథా. ౩౧
కూర్మరోమ్ణా గజే బద్ధే జగదస్తు తదోత్కటే,
నాలస్థతంతునా మేరుశ్చలితశ్చే జ్జగద్భవేత్. ౩౨

తా. స్వాతిరిక్తమయిన ప్రపంచము అత్యంతాసత్తు ఎట్లగును? "ఘటోఽస్తి, పటోఽస్తి" అని అనేకవిధములుగ స్ఫురించుచున్నది గదా. అని ఆశంకించుకొని 'అస్తి అస్తి' యను ప్రతీతి సన్మాత్రమగుటచేత బ్రహ్మమేయని నిరూపించి తద్భిన్నజగదభావమును అనేక దృష్టాంతప్రదర్శన పూర్వకముగ నిరసించుచున్నాఁడు:—నాకంటె వేఱయినది ఉన్నదని తలంచు నెడల అది మరుమరీచిక (ఎండమావులు)వలె మిథ్యాభూతమని ఎఱుంగ వలయును. గోత్రారి కొడుకుయొక్క మాటలయందు భయముండునెడల నాకంటె భిన్నమయినది ఉండును. ౨౬. కుందేటి కొమ్ముచేత మదించిన గజశ్రేష్ఠము చంపఁబడినయెడల నాకంటె వేఱుగ జగత్తు ఉన్నది. ఎండమావులందున్న జలమును తృషార్తుఁడగువాఁడు లోకమునందు త్రాగి తృప్తిని పొందినయెడల జగత్తనునది ఉండవచ్చును. ౨౮. మనిషియొక్క కొమ్ముచేత ఎవ్వఁడైనను చంపఁబడినయెడల జగత్తనునది ఉండవచ్చును. ఆకాశమునందున్న నగరము సత్యమయినయెడల జగత్తనునది ఉండవచ్చును. ౨౯. ఆకా

శము నల్లగా ఉన్నది అనునది సత్యమయినయెడల జగత్తనునదికూడ సత్యముగా నుండవచ్చును. శుక్తికారజతముచేత అలంకారములు చేయఁబడినయెడల జగత్తు సత్యముగా ఉండవచ్చును. ౭౬. రజ్జుసర్పముచేత మనుష్యుఁడు కరవఁబడినయెడల జగత్తనునది వాస్తవముగ నుండవచ్చును. ౮౦ గాపుబాణముచేత జ్వాలాగ్ని నశింపఁజేయఁబడినయెడల జగత్తనునది సత్యముగ నుండవచ్చును. ౭౭. వింధ్యారణ్యమునందు పాయసాన్నము పుట్టినయెడల జగత్తనునది సత్యముగ ఉండవచ్చును. అరఁటిస్తంభములచేత అన్నము వండఁబడినయెడల జగత్తనునది సత్యముగ ఉండవచ్చును. ౭౮. అప్పుడు పుట్టిన పిల్లలు అన్నశాకాది సమన్వితమయిన పాకము వండినయెడల జగత్తనునది వాస్తవముగ నుండవచ్చును. "సద్యఃకుమారికారూపైః పాకే సిద్ధే జగద్భవేత్"అను శ్లోకార్థమునకు మఱొక అర్థముగలదు. "సద్యఃకుమారిక"యనునది వైద్యశాస్త్రప్రసిద్ధమయిన ఓషధివిశేషము. వానియొక్క రూపములచేత వంటచేయుట యనఁగా వాని పుల్లలతో అన్నమువండుట యని యగును. ఆ "కుమారిక" యను ఓషధి అంతా నీటిబుగ్గగా నుండును. ఆఓషధిని అగ్నియందు వేసినయెడల మండుచున్న నిప్పుకూడ చల్లారిపోవును. అట్టి కుమారికా ఓషధియొక్క పుల్లలచేత వంటవండుట అసాధ్యము కావున అట్టిది సిద్ధించినయెడల జగత్తుయొక్క ఉనికికూడ వాస్తవముగ సిద్ధించునని చెప్పఁబడినది. చిత్తరువులందు వ్రాయఁబడిన దీపములచేత చీఁకటి నశించినయెడల జగత్తనునది సత్యముగ నుండవచ్చును. ౭౮-౭౯. మాసమునకు ముందు మరణించినవాఁడు తిరిగి అదేరూపముతో వచ్చినయెడల జగత్తనునది వాస్తవముగ నుండవచ్చును. మజ్జిగ మఱల పాలుయొక్క రూపమును పొందునెడల జగత్తనునది వాస్తవముగ నుండవచ్చును. ౮౦. ఆవుయొక్క స్తనములనుండి పితుకబడినపాలు మఱల ఆయావుయొక్క స్తనములోనికి తిరిగి సహజముగ ఎక్కించుటకు సాధ్యమయినయెడల జగత్తనునది

సత్యముగ నుండవచ్చును, సముద్రమునందు దుమ్ము లేచినయెడల జగత్తునది సత్యముగ నుండవచ్చును. మదించిన గజేంద్రమును కూర్మముయొక్క రోమముచేత కట్టివేసినయెడల జగత్తునది సత్యముగ నుండవచ్చును. తామర తూడునందుగల తంతువులచేత మేరుపర్వతము చలింపఁజేయఁబడినయెడల జగత్తునది వాస్తవముగ నుండవచ్చును. ౮౨.

తరంగమాలయా సింధుర్బద్ధశ్చేదస్త్విదం జగత్,
అగ్నేరథశ్చేజ్జ్వలనం జగద్భవతు సర్వదా. ౮౩
జ్వాలావహ్నిశ్శీతలశ్చేదస్తి రూపమిదం జగత్,
జ్వాలాగ్నిమండలే పద్మవృద్ధిశ్చే జ్జగదస్త్విదమ్. ౮౪
మహాచ్ఛైలేంద్రనీలం వా సంభవేచ్చేదిదం జగత్,
మేరురాగత్య పద్మాక్షే స్థితశ్చేదస్త్విదం జగత్. ౮౫
నిగిరిశ్చేద్భృంగసూను మేరుశ్చలవదస్త్విదమ్,
మశకేన హతే సింహే జగత్సత్యం తదాఽస్తుతే. ౮౬
అణుకోటరవిస్తీర్ణే త్రైలోక్యం చే జ్జగద్భవేత్,
తృణానలశ్చ నిత్యశ్చే త్క్షణికం యజ్జగద్భవేత్. ౮౭
స్వప్నదృష్టం చ యద్వస్తు జాగరే చే జ్జగద్భవః,
నదీవేగో నిశ్చలశ్చేత్కేనాపీదం భవేజ్జగత్. ౮౮
క్షుధితస్యాగ్నిభోజ్యశ్చేన్నిమిషం కల్పితం భవేత్,
జాత్యంధై రత్నవిషయః సుజ్ఞాతశ్చే జ్జగత్సదా. ౮౯
నపుంసకకుమారస్య స్త్రీసుఖం చే ద్భవేజ్జగత్,
నిర్మితశ్శశశృంగేణ రథశ్చే జ్జగదస్తి తత్. ౯౦
సద్యోజాతా తు యా కన్యా భోగయోగ్యా భవేజ్జగత్,
వంధ్యాగర్భాప్తితత్సౌఖ్యం జ్ఞాతా చేదస్త్విదం జగత్.

కాకోవా హంసవద్గచ్ఛేజ్జగద్భవతు నిశ్చలమ్,
మహాఖరోవా సింహేన యుధ్యతే చే జ్జగత్స్థితిః. ౯౨

తా. సముద్రమునందు అలలు నిలిచిపోయినయెడల జగత్తు వాస్తవముగ నుండవచ్చును. అగ్ని క్రిందికి మండునెడల జగత్తనునది సత్యముగ నుండవచ్చును. ౧౩. అగ్నిజ్వాలలు చల్లగా నుండునెడల జగత్తనునది సత్యముగ నుండవచ్చును. మండుచున్న నిప్పుయొక్క మధ్యభాగమునందు కమలము పుట్టిపెరిగినయెడల జగత్తు సత్యముగ నుండవచ్చును. ౧౪. గొప్ప పర్వతము ఇంద్రనీలమణి సహజముగ అయినయెడల జగత్తుకూడ వాస్తవముగ నుండవచ్చును. మేరుపర్వతము వచ్చి పద్మమునందున్నయెడల జగత్తు సత్యముగ నుండును. ౧౫. నల్లతుమ్మెద కొండలిప్ప అయినయెడల జగత్తుకూడ పరమార్థముగ నుండవచ్చును. దోమచేత సింహము సంహరింపఁబడినయెడల జగత్తుకూడ వాస్తవముగ నుండవచ్చును. ౧౬. అణుమాత్రమైన వృక్షముయొక్క తొఱ్ఱయందు ముల్లోకములు ఇమిడినయెడల జగత్తుకూడ వాస్తవముగ నుండవచ్చును. గడ్డిని ముట్టించినమంట శాశ్వతముగ నున్నయెడల జగత్తుకూడ క్షణకాలమయినను వాస్తవముగ నుండవచ్చును. ౧౭. కలయందుఁ గాంచిన వస్తువు జాగ్రద్దశయందుకూడ అదియే కనంబడినయెడల జగత్తుకూడ వాస్తవముగ నుండవచ్చును. నదియొక్క ప్రవాహవేగము ఎవనిచేతనయిన కదలకయుండునటుల చేయఁబడినయెడల జగత్తుకూడ వాస్తవముగ నుండవచ్చును. ఆఁకలికొన్నవానికి అగ్ని భోజ్యమయి వానియొక్క ఆఁకవిని పోఁగొట్టినయెడల ఒక నిముషకాలమయినను జగత్తు పరమార్థముగ నుండవచ్చును. జన్మాంధులగువారలు రత్నముయొక్క గుణదోషములను నిరూపించినయెడల జగత్తుకూడ వాస్తవముగ నుండవచ్చును. ౧౮. నపుంసకుని కుమారుఁడు స్త్రీసంభోగసౌఖ్యమును అనుభవించినయెడల జగత్తనునది వాస్తవముగ నుండవచ్చును. కుందేటికొమ్ముచేత రథము నిర్మింపఁ

బడినయెడల జగత్తనునది వాస్తవముగ నుండియుండవచ్చును. ౯౦. అప్పుడు పుట్టిన బాలిక సంభోగార్హ అయినయెడల జగత్తుకూడ వాస్తవముగ నుండుఁగాక. వంధ్యాస్త్రీ గర్భమును పొందుటవలన కలిగెడిసుఖము నెఱింగినయెడల జగత్తుకూడ పరమార్థముగ నుండవచ్చును. ౯౧. కాకి హంసమువలె నడువ నేర్చినయెడల జగత్తుకూడ నిజముగ నుండవచ్చును. గాడిద సింహముతో ఎదురునిలిచి యుద్ధముచేసినయెడల జగత్తుకూడ పరమార్థముగ నుండవచ్చును. ౯౨.

మహాఖరో గజగతిం గతశ్చేజ్జగదస్తు తత్,
సంపూర్ణచంద్రసూర్యశ్చేజ్జగదస్తు స్వయం జడమ్. ౯౩
చంద్రసూర్యాదికౌ త్యక్త్వా రాహుశ్చేద్దృశ్యతే జగత్,
భ్రష్టబీజసముత్పన్నవృద్ధిశ్చేజ్జగదస్తు సత్. ౯౪
దరిద్రో ధనికానాం చ సుఖం భుంక్తే తదా జగత్,
శునా వీర్యేణ సింహస్తు జితో యది జగత్తదా. ౯౫
జ్ఞానినో హృదయం మూఢైః జ్ఞాతం చేత్కల్పనం తథా,
శ్వానేన సాగరే పీతే నిశ్శేషేణ మనో భవేత్. ౯౬
శుద్ధాకాశో మనుష్యేషు పతితశ్చేత్తదా జగత్,
భూమౌ వా పతితం వ్యోమ వ్యోమపుష్పం సుగంధకమ్.
శుద్ధాకాశే వనే జాతే చలితేతు తదా జగత్,
కేవలే దర్పణే నాస్తి ప్రతిబింబం తదా జగత్. ౯౮
అజకుక్షౌ జగన్నాస్తి హ్యాత్మకుక్షౌ జగన్నహి,
సర్వదా భేదకలనం ద్వైతాద్వైతం న విద్యతే. ౯౯
మాయాకార్యమిదం భేదమస్తిచేద్బ్రహ్మభావనమ్,
దేహోఽహమితి దుఃఖంచేత్ బ్రహ్మాహమితి నిశ్చయః.౧౦౦

హృదయగ్రంథి రస్తిత్వే ఛేదనే బ్రహ్మచక్రకమ్,
సంశయే సమనుప్రాప్తే బ్రహ్మనిశ్చయ మాశ్రయేత్.
అనాత్మరూపచోరశ్చే దాత్మరత్నస్య రక్షణమ్,
నిత్యానందమయం బ్రహ్మ కేవలం సర్వదా స్వయమ్. ౧౦౨

తా. గాడిద మత్తగజముతో డీకొన్నయెడల జగత్తుకూడ వాస్తవముగ నుండవచ్చును. షోడశకలాపూర్ణుఁడగు చంద్రుఁడున్నా సూర్యుఁడున్నా ఆకాశమునం దొక్కపర్యాయము గనంబడికేని జగత్తుకూడ వాస్తవముగ నుండవచ్చును. ౯౩. చంద్రసూర్యసంబంధము లేక రాహువు మాత్రమే గనంబడినయెడల జగత్తుకూడ వాస్తవముగ నుండవచ్చును. కాల్చఁబడిన బీజములవల్లనుండి మొక్కలు మొలచి వృక్షముగా పెరిగి పూచి ఫలించినయెడల జగత్తుకూడ సత్యముగనుండవచ్చును. దరిద్రుఁడు ధనవంతులనుభవించు సకలసౌఖ్యములను స్వయముగ ననుభవించఁగలిగినయెడల జగత్తుకూడ వాస్తవముగ నుండవచ్చును. కుక్కలు సింహమును పారద్రోలిన యెడల జగత్తు పరమార్థముగ నుండవచ్చును. ౯౪-౯౫. జ్ఞానులయొక్క అంతరంగమును అజ్ఞాను లెఱుంగఁగల్గినయెడల జగత్తు వాస్తవముగ నుండియుండవచ్చును. కుక్క తన నాలుకతో సముద్రజలము నంతయు పీల్చివేసి సముద్రమును శోషింపఁజేసినయెడల జగత్తనునది ఉండవచ్చును. ౯౬. స్వచ్ఛమయిన ఆకాశము మనుష్యుల నెత్తిమీఁదపడినయెడల జగత్తు సత్యముగ నుండియుండవచ్చును. ఆకాశము భూమియందుపడినను, ఆకాశపుష్పము పరిమళము కలిగియున్నను, శుద్ధాకాశము వనమునందు పుట్టి చలించుచున్నను జగత్తనునదికూడ సత్యముగ నుండవచ్చును. ౯౭-౯౮. వ్యష్ట్యాదికలనావిశిష్టమయిన జగత్తంతయు నిరసింపఁదగినది కాదు. సమష్టి జగత్తు అజపక్షియందున్నా అనఁగా బ్రహ్మమునందున్నా, వ్యష్టిజగత్తు జీవునియందున్నా ఉన్నదిగదా యని అడుగుదేమో యని ఆశంకించి కాల

త్రయమునందున్నూ లేదని చెప్పుచున్నాఁడు—అజుఁడనఁగా బ్రహ్మము. అజకుక్షియనఁగా బ్రహ్మమునందు జగత్తనఁగా సమష్టిజగత్తు లేదు. ఆత్మయనఁగా జీవుఁడు, ఆత్మయందు వ్యష్టిజగమున్నూ లేదు. సర్వకాలసర్వావస్థలయందు ద్వైతము అద్వైతము అనెడి భేదవివక్ష వాస్తవముగ లేనే లేదు. ౯౯. అయినను బ్రహ్మానుసంధానమును మాత్రము నిరంతరము చేయుంచునేయుండవలయునని చెప్పఁబడుచున్నది. మాయాకార్యమయిన భేదము అజ్ఞదృష్టిచేత తోఁచినప్పుడు స్వజ్ఞదృష్టిచేత జగత్తు వాస్తవముకాదు. ఇదంతయు బ్రహ్మమే అనెడి బ్రహ్మభావమును ఆశ్రయించవలయును. దేహమే నేనను దుఃఖము అజ్ఞానస్ఫురణముచేత కలిగినప్పుడు వెంటనే నేను దేహము కాదు. నేను బ్రహ్మము, అను నిశ్చయమును ఆశ్రయించవలయును. ౧౦౦. హృదయగ్రంథి—అజ్ఞానము స్ఫురించినప్పుడు అట్టి ముడిని తెగనరుకుటకు బ్రహ్మమను చక్రమును ఆశ్రయించవలయును. సంశయము ఏర్పడినప్పుడు అంతయు బ్రహ్మమే అను నిశ్చయమును పొందవలయును. ౧౦౧. అనాత్మరూపుఁడను దొంగ ఆత్మరత్నమును దొంగిలింప జాగరూకుఁడయి యుండును కావున ఆత్మరత్నరక్షణమునందు అప్రమత్తుఁడవై యుండుము. పరమార్థముగ చూచిన నిత్యానందమయమయిన కేవల బ్రహ్మము మాత్రమే సర్వకాల సర్వావస్థలయందున్నూ ప్రకాశించుచుండును. ౧౦౨.

## 'అహం బ్రహ్మ' అని భావన చేయుట.

అవ. ఇదివఱకు చెప్పిన దృష్టాంతములవలన సిద్ధాంతితమయిన విషయము చెప్పఁబడుచున్నది:—

మూ. ఏవమాది సుదృష్టాంతైస్సాధితం బ్రహ్మమాత్రకమ్,
బ్రహ్మైవ సర్వభవనం భువనం నామ సంత్యజ. ౧౦౩
అహం బ్రహ్మేతి నిశ్చిత్య అహంభావం పరిత్యజ,

సర్వమేవలయం యాతి సుప్తహస్తస్థపుష్పవత్. ౧౦౪
నదేహో నచకర్మాణి సర్వం బ్రహ్మైవ కేవలమ్,
నభూతం నచకార్యంచ నచావస్థా చతుష్టయమ్. ౧౦౫

లక్షణాత్రయవిజ్ఞానం సర్వం బ్రహ్మైవ కేవలమ్,
సర్వవ్యాపార ముత్సృజ్యహ్యహం బ్రహ్మేతి భావయ.
అహంబ్రహ్మ న సందేహో హ్యహంబ్రహ్మ చిదాత్మకమ్,
సచ్చిదానందమాత్రోఽహమితి నిశ్చిత్య తత్త్యజ. ౧౦౬

తా. ప్రసంగవశముగ ఉపనిషత్తునందు చెప్పఁబడిన విషయమంతయు సింహావలోకనన్యాయానుసారముగ పాఠకుల కుపకారార్థము పరామర్శింపఁబడుచున్నది—ఈ తేజోబిందూపనిషత్తునందు-

శ్లో. "చిన్మాత్రమేవ చిన్మాత్రమఖండైకరసం రసమ్,
సర్వవర్జితచిన్మాత్రం బ్రహ్మమాత్రమసన్నహి."

మన్నగు శ్రుతులచేత నిర్ణయింపఁబడినట్టి సిద్ధాంతము "స్వాతిరిక్త సర్వాపహ్నవసిద్ధమయిన స్వమాత్రమే బ్రహ్మము" అనునది ఎయ్యదిగలదో అట్టి తత్త్వమును గ్రహించుట చాలకష్టమని శ్రుతి ఎఱింగినదై స్వాజ్ఞులగు (తన్ను తెలిసికొనని సాధారణులు) వారలకు స్వాతిరిక్త సర్వాపహ్నవసిద్ధ బ్రహ్మమాత్రజ్ఞానము (తనకంటె వేఱయినదానినంతయు నిరసించినపిదప సిద్ధించెడి బ్రహ్మమును తెలిసికొనుట) ఎటుల నేర్పడునో ఆవిధముగా మాటిమాటికి అవకాశమును కల్పించి తాను ఆదియందు ప్రకటించిన సిద్ధాంతమునే సాధకునకు బోధించుచున్నది. ఎట్లనఁగా ఉపనిషదాదియందు "తేజోబిందు పరంధ్యానం. ౧-౧." అని ఆరంభించి పంచదశాంగ జ్ఞానయోగసహితముగ అఖండ శుద్ధచైతన్యయాథాత్మ్యమును ప్రకటించి, అజ్ఞదృష్టితోఁ గనంబడుచున్న దృశ్యజడ జగద్గత భావస్వర్గాది ఖండత్వమును

కుమార శివసంవాదరూపముగ ప్రారంభించి కుమారస్వామిచేత అజ్ఞదృష్టి ప్రకటనము అనుకరింపఁబడినది. అందులకు పరమశివునియొక్క ఉత్తరరూపమున స్వజ్ఞదృష్టితో "అఖండైకరసం దృశ్యం. ౨-౧." అని ప్రారంభించి "అఖండైకరసం సర్వం. ౨-౨౪." అనువఱకు అంతయు అఖండైకరసమే యని ప్రకటింపఁబడినది. ఇట్లయినయెడ, ఇదం, అయం అను శబ్దములచేత వాచ్యమగు వస్తువు చిన్మాత్రము కాదను సంశయము కలుగుచుండఁగా తన్ని వారణార్థము "యత్కించిద్యన్నకించిచ్చ సర్వం చిన్మాత్రమేవహి. ౨.౨౭." అను మంత్రముచే నిష్ప్రతియోగిక చిన్మాత్ర స్వరూపము తెలుపఁబడినది. సర్వము చిన్మాత్రమయినయెడల బ్రహ్మము చిత్తు అను రెండువస్తువులు నిత్యములు అని సంశయము కలుగుటకు అవకాశము కలుగగా తన్నిరాసార్థము. "అఖండైకరసం బ్రహ్మచిన్మాత్రాన్నహి విద్యతే. ౨-౪౧." అను మంత్రముచేత బ్రహ్మచిన్మాత్రలు రెండున్నూ ఒక్కటియేగాని వేఱుకావని నిర్ణయింపఁబడినవి.

పిమ్మట "పరం బ్రహ్మస్వరూపోఽహం. ౩-౧." అని ప్రారంభించి తనకంటె విభిన్నముగ ప్రపంచమనునది లేదని ప్రకటించుచు స్వానుభవమును బోధించి 'అహం బ్రహ్మాస్మి' యను మంత్రముయొక్క మహిమను తెలిపి ఆమంత్రము ముముక్షువులకు గ్రాహ్యమని తెలిపిరి.

ఈ ఆత్మానుభవాంతర్గతమయిన ముఖ్యఫలమును ప్రకటింపఁజేయు తలంపుతో "చిదాత్మాఽహం పరాత్మాఽహం. ౪-౧." అని ప్రారంభించి "స్వస్వరూపే స్వయంస్థాస్యే సజీవన్ముక్త ఉచ్యతే. ౪-౩౨." అనువఱకు నిర్విశేషజ్ఞానమధ్యగతమగు జీవన్ముక్తినిన్ని; "బ్రహ్మభూతః ప్రశాంతాత్మా. ౪-౩౩." అని ప్రారంభించి "స్వాత్మానమేవ మోదస్వ వైదేహీముక్తిగోభవ. ౪.౭౨." అని చతుర్థాధ్యాయాంశము దనుక బ్రహ్మమాత్రజ్ఞానమునకు ముఖ్యఫలమయినట్టియు, తన్మాత్రావస్థాన లక్షణమయినట్టియు విదేహముక్తిని

ప్రకటించి పమూరకపరమశివవిషయకమయిన ఆఖ్యాయికసమాప్తము చేయఁబడినది.

తరువాత ఆత్మయాథాత్మ్యమును, అనాత్మయాథాత్మ్యమును ప్రకటించుసిమిత్తము నిదాఘఋభుసంవాదరూపమయిన ఆఖ్యాయికను పంచమాధ్యాయాదియందు ప్రసక్తముచేసి "సర్వవాచోఽవధిర్బ్రహ్మ. ౫-౧." అని ప్రారంభించి "ద్రష్టృదర్శనదృశ్యంవా ఈశస్సాత్రం కలాత్మకం. ౫-౧౪." అనువఱకు ఆత్మయాథాత్మ్యమును, "అనాత్మేతి ప్రసంగోవా. ౫-౧౫." అని ప్రారంభించి ౨౦-వ మంత్రమువఱకు అనాత్మయాథాత్మ్యమును బోధించినది. ఆత్మ, అనాత్మయని వేఱువేఱు పదములచేత బోధించుటచేత ఆరెండు ఒకటి యనిగాని, లేక రెండు వాస్తవములు అనిగాని తలంచెదరను సంశయమును, "ఏకాభావే ద్వితీయంన. ౫-౨౦."మున్నగు సాపేక్షశ్రుతిప్రమాణములచేత తొలఁగించి కొన్నికొన్నిచోట్ల స్వాతిరిక్తముగ (అనఁగా బ్రహ్మమాత్రముకంటె వేఱుగ) ఆత్మానాత్మలనుగూర్చి శబ్దభేదముచేతను, అర్థభేదములచేతను, స్వమాత్రమునను మాత్రము నిష్ప్రతియోగిక భావరూపత్వమును, స్వాతిరిక్తసామాన్యమునకు "ఇదంప్రపంచంనాస్త్యేవ. ౫-౩౧." మున్నగు దృష్టాంతములతో జగత్సత్యత్వబుద్ధిని నిరసించి బోధింపఁబడియున్నది.

తరువాత ౬-వ అధ్యాయమునందు అంతయుం చిన్మాత్రమేయను విషయము "సర్వం సచ్చిన్మయం విద్ధి. ౬-౧." అను మంత్రముతో ప్రారంభించి నిరూపింపఁబడినది. ప్రపంచముయొక్క అసత్యత్వమును ప్రకటించుటకొఱకు "వంధ్యాకుమారవచనే భీతిశ్చేదస్తికించన. ౬-౫౩." మున్నగు అనేక దృష్టాంతములచేత ప్రపంచముయొక్క మిథ్యాత్వము తెలుపఁబడినది. జిజ్ఞాసులగు వారలకు దుర్విజ్ఞేయమగు ఆత్మతత్త్వమును బోధించుటయందు మాత్రమే శ్రుతిస్పృష్టిగలదై విభక్తి, లింగ, పురుష, వచన, వ్యత్య

యములనుగాని పునరుక్తినిగాని గమనింపక విషయమును స్పష్టీకరించుటయే ఉద్దేశముగా కలిగి ఇటుల ప్రవర్తించినవి. పరమకారుణికయగు శ్రుతి తన సంతానమునకు ఏర్పడిన స్వాతిరిక్తముగ ఎద్దియయినను కలదా? లేదా? యను సంశయమును తొలగించి వారికి అట్టి సంశయము నివారించిన పిదప ఏర్పడునట్టి నిష్ప్రతియోగిక బ్రహ్మమాత్రావశేషలక్షణమగు విదేహకైవల్యసామ్రాజ్యాభిషేకము ఎప్పుడెప్పుడు కలుగఁజేతునాయని త్వరపడుచు బోధించిన విషయము కావున పునరుక్తి నున్నను విషయములను నిచట గమనింపవలదు. ఇఁక ప్రకృతము.

తా. "సంఖ్యాసమానవచనే భీతిశ్చేదస్తి త్వదంజగత్. ౯-౭౩." మున్నగు దృష్టాంతములచేత బ్రహ్మముమాత్రమే వాస్తవముగాని తద్భిన్నమయినది లేదనియు సాధింపఁబడినది. అట్టివిషయమును నీవు ఎఱుంగఁజాలనియెడల ప్రపంచమనునది అంతయు బ్రహ్మమే అని భావించి అజ్ఞానముచేత దోఁచిన ప్రపంచభావనను మాత్రము విడువుము. ౧౦౩. అంతయు 'అహం బ్రహ్మ' నేనే బ్రహ్మము అని నిశ్చయించి నిష్కట అహంభావనను వదలుము. నీవీవిధముగ శాస్త్రవిధి ననుసరించి ప్రవర్తించుచున్నయెడల నవి కల్పితమయినవి అంతయు నశించును. ౧౦౪. అప్పుడు దేహముగాని,సర్వముగాని లేవు. అంతయు బ్రహ్మమేయగును. నశించునది లేదు. చేయఁబడినదియు లేదు. అవస్థాచతుష్టయము లేదు. జహల్లక్షణ, అజహల్లక్షణ, జహదజహల్లక్షణ అను లక్షణాత్రయవిజ్ఞానముననుసరించి అంతయు కేవలబ్రహ్మమే యగుచున్నది. అదియందు సర్వవ్యాపారములనువదలి "అహంబ్రహ్మ = నేను బ్రహ్మము" అని మంత్రము జపించుచుండుము. ౧౦౫. నేను బ్రహ్మము, సంశయమేమియులేదు. చిదాత్మకమగు బ్రహ్మము నేను. నేను సచ్చిదానంద మాత్రుఁడను. ఇట్టి నిశ్చయవృత్తిగలవాఁడవయి తర్వాత ఇట్టి వృత్తి

యుండుటకూడ స్వాతిరిక్తాస్తిత్వమునకు దారిని చూపును కావున తర్వాత దానినికూడ వదలవలయును. ఇందులకు ప్రమాణవచనము.—

శ్లో. “తస్మిన్ కాలే విదేహోఽసి దేహస్మరణవర్జితః,
ఈషన్మాత్రం స్మృతించేద్య స్తదా సర్వసమన్వితః.”

## శాస్త్రసంప్రదాయవిధి.

అవ. శాస్త్రసంప్రదాయ ప్రకటనపూర్వకముగ ఉప సంహరింపఁబడుచున్నది :—

శాంకరీయం మహాశాస్త్రం నదేయం యస్యకస్యచిత్,
నాస్తికాయ కృతఘ్నాయ దుర్వృత్తాయ దురాత్మనే. ౧౦౮
గురుభక్తివిశుద్ధాంతఃకరణాయ మహాత్మనే,
సమ్యక్పరీక్ష్యదాతవ్యం మాసం షణ్మాస వత్సరమ్. ౧౦౯
సర్వోపనిషదభ్యాసం దూరత స్త్యజ్యసాదరమ్,
తేజోబిందూపనిషదమభ్యసేత్సర్వదా ముదా. ౧౧౦
సకృదభ్యాసమాత్రేణ బ్రహ్మైవభవతి స్వయమ్,
బ్రహ్మైవభవతి స్వయమిత్యుపనిషత్. ౧౧౧

ఇతి తేజోబిందూపనిషది షష్ఠోఽధ్యాయః.

---

తా. పరమశివప్రోక్తమగు ఈశాస్త్రమును అనర్హులగు వారల కుపదేశింపఁదగదు. నాస్తికుఁడు, కృతఘ్నుఁడు, దురాచారుఁడు, దుష్టుఁడు నున్నగువారల కుపదేశింపఁగూడదు. గురుభక్తికలిగిన పరిశుద్ధ చిత్తులకు, మహాత్ములకు మాసమో, ౬ మాసములో, సంవత్సరమో వారి ప్రవర్తనను పరిశీలించి ఉపదేశింపవలయును. ౧౦౮-౧౦౯. ఇతరోపనిషత్తులను అభ్య

సించుటమాని యీ తేజోబిందూపనిషత్తునే ఆదరముగ అభ్యసించవలయును. ఒక్కపర్యాయము తేజోబిందూపనిషత్తును పఠించినప్పటికిన్ని అతఁడు బ్రహ్మస్వరూపుఁడగుచున్నాఁడు. అతఁడే బ్రహ్మమగుచున్నాఁడు. 'బ్రహ్మైవ భవతి స్వయం' అని రెండుపర్యాయములు పఠించుట ఉపనిషత్సమాప్తిద్యోతకనార్థము.

తేజోబిందూపనిషత్తు సమాప్తము.

---

## ఉత్తరశాంతిపాఠము.

హరిః ఓమ్:—సహ నా వవతు, సహ నౌ భునక్తు, సహ వీర్యం కరవావహై, తేజస్వి నా వధీత మస్తు మావిద్విషావహై, ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః.

తా. శిష్యాచార్యులమగు మమ్ములనిద్దఱను బ్రహ్మము సంరక్షించుఁగాక. మమ్ములనిద్దఱను బ్రహ్మము పరిపాలించుఁ గాక. మేమిద్దఱమును విద్యాసంబంధమయిన సామర్థ్యము కలిగియుందుముగాక. మాచేత చదువఁబడినవిద్య తేజోవంతమయి యుండుఁగాక. ప్రమాదకృతాపరాధమువలన మాయిద్దఱకు ద్వేషము కలుగకుండుఁగాక. మాకుఁగల ఆధ్యాత్మిక, ఆధిభౌతిక, ఆధిదైవిక తాపములు శాంతించుఁగాక.

తేజోబిందూపనిషత్ సమాప్తా.

---

చెన్నపురి: శ్రీ 'రామ' ప్రెస్సున ముద్రితము—1935.—1000.